ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-10-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 249, పేజీలు : 10+4 వెల : 8.00

చంద్రునిపై మొక్కల పెంపకం! 2లో

అధ్యక్ష రేసు నుంచి తగ్గేదేలే: శశిథరూర్ 3లో

# అందరి మద్దతుతోనే బరిలోకి..

**ప్రజాస్వామ్యబద్ధంగానే కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలు**

**మద్దతు అడగడానికే పర్యటన**

**ఎఐసిసి అధ్యక్ష అభ్యర్థి మల్లికార్జున ఖర్గే**



**హైదరాబాద్, అక్టోబరు 8 ప్రభాత వార్త:** దేశంలో ప్రజాస్వామ్య యుతంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలను నిర్వహిస్తుందని ఏఐసిసి అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థి, ఆ పార్టీ సీనియర్ నేత మల్లిఖార్జున ఖర్గే అన్నారు. ఏఐసిసి అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న ఆయన మద్దతు కోసం శనివారం హైదరాబాద్‌కు వచ్చారు. ప్రత్యేక విమానంలో బేగంపేటకు చేరుకున్న ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నేతలు బోసు రాజు, పొన్నాల లక్ష్మయ్య, విహెచ్, మహేష్‌కుమార్‌గౌడ్, బలరాంనాయక్, హర్కర వేణుగోపాల్‌తో పాటు ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్‌లు ఉన్నారు. గాంధీభవన్‌కు చేరుకున్న ఖర్గేకు ఘనంగా కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఇందిరాభవన్‌లో నేతలతో సమావేశం అయ్యారు. అనంతరం ఏతలు రమేష్ చెన్నితల, గౌరబ్ వల్లబ్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మల్లు రవి, విహెచ్, షబ్బీర్ అలీతో కలిసి మల్లిఖార్జున ఖర్గే మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం అందరి మద్దతుతో పోటీ చేస్తున్నానని, ఏఐసిసి అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా అన్ని రాష్ట్రాలకు వెళ్తున్నానన్నారు. ఇప్పటికే అహ్మదాబాద్, ముంబై వెళ్లానన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రసిడెంట్‌గా చాలా మంది నేతలు పనిచేశారన్నారు. గాంధీ కుటుంబం కాకుండా ఇతర నాయకులు కూడా ప్రసిడెంట్ అయ్యారన్నారు. ప్రసిడెంట్‌గా సోనియాగాంధీ ఉన్నారన్నారు. ఈనెల 17న ఏఐసిసి ప్రసిడెంట్ ఎన్నికలు జరగనున్నాయన్నారు. దేశ వ్యాప్తంగా తొమ్మిదివేలకు పైచిలుకు ఓట్లు ఉన్నాయన్నారు మోడి గవర్నమెంట్ ఆర్‌ఎస్‌ఎస్ నడిపిస్తుందన్నారు. దేశ సంపదను ఆగం చేస్తున్నారన్నారు. నిరుద్యోగ సమస్య బాగా పెరిగిపోయిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. పెట్రోల్, డీజిల్ గ్యాస్‌తో పాటు పెన్సిపల్ రబ్బర్ రేటు కూడా పెరిగిందన్నారు. ఇలా అయితే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటి వరకు సోనియాగాంధీ మోడి పాలనపై పోరాటం ≫2



## 23 నుంచే రాష్ట్రంలో రాహుల్ యాత్ర

**ఒక రోజు ముందుగానే**

**తెలంగాణలో భారత్ జోడో**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్8:** మునుగోడు ఉప ఎన్నిక సమయంలో రాహుల్‌గాంధీ పాదయాత్ర తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి పరీక్ష సమయంగా మారింది. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రేసులో కొనసాగే సమయంలో కీలకమైన మునుగోడు ఉప ఎన్నికలు, దేశంలో కాంగ్రెస్ ≫7

# మునుగోడులో.. తేలేదెవరో!

**వ్యూహ, ప్రతి వ్యూహాలలో టిఆర్ఎస్, బిజెపి బిజీ**

**కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీరుపై కాంగ్రెస్‌లో గుబులు**

**ఉప ఎన్నికలో టిడిపి ఎటువైపు?**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్8:** రాష్ట్రంలో మునుగోడు ఉప ఎన్నిక పాలిటిక్స్ రసవత్తరంగా మారాయి. అన్ని రాజకీయపార్టీల నేతలు మునుగోడులో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రూపొందిస్తున్నారు. అంతర్గత ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. అన్ని పార్టీలు అభ్యర్థులను ప్రకటించి ప్రచార పోరులో బిజీగాఉన్నాయి. మూడు జాతీయ పార్టీలు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకుప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. ప్రధానంగా టిఆర్ ఎస్, బిజెపి వ్యూహ ప్రతి వ్యూహాలలో బిజీగా ఉన్నాయి. బిజెపి కేంద్ర అధిష్ఠానం మునుగోడు ఉప ఎన్నికలో గెలుపును సీరియస్‌గా తీసుకుంది. ఇప్పుడు గెలిస్తేనే వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీని విస్తరింపచేసుకోవచ్చని భావిస్తోంది. ఈ ఎన్నికల్లో క్షేత్ర స్థాయి ప్రచారానికి విస్తృతమైన ఏర్పాట్లు చేసుకుంది. ఢిల్లీ నుంచి బిజెపి పెద్దలు,కేంద్ర మంత్రులు ఇక్కడే వచ్చి అడ్డా వేయనున్నారు. ఎన్నికలు ఫెయిర్‌గ జరగాలనే పేరుతో కేంద్ర బలగాలను మోహరింప చేసేందుకు ఢిల్లీ పెద్దలు సన్నాహాలు చేస్తున్నారు. దీనికి టిఆర్ఎస్ తక్కువేమీ లేదన్నట్లుగా నిర్భయంగా బరిలోకి దిగింది. చేసిన పనులనుచెబుతూనే ప్రజల్లో విస్తృత ప్రచారం చేసుకుంటోంది. బిఆర్ఎస్ విస్తరణ అంశాన్ని పక్కన పెట్టి మునుగోడుపైనే సిఎం కెసిఆర్ దృష్టి పెట్టనున్నారు. టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్ పేరు మార్పునకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇంకా సమయం తీసుకోనున్నందున ఈలోగా మునుగోడు ఎన్నికలో గెలుపు అంశాన్ని ప్రధానంగా చూడనున్నారు. నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత కెసిఆర్ ఎన్నికల ప్రచారానికి వెళ్లనున్నారు. ఇప్పటికే ఈ నియోజకవర్గంలో ఇన్‌చార్జీలను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. మునుగోడులో గెలుపు తీరుపై మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి ఎప్పటికప్పుడు ప్లాన్ చేస్తున్నారు.



కాగా, మునుగోడు కాంగ్రెస్‌లో ముసలం మొదలైనట్టుగా తెలుస్తోంది. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై మునుగోడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి బిజెపికి కోవర్టుగా పనిచేస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఈ మేరకు వెంకట్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఆయన తీరుపై కాంగ్రెస్‌లో గుబులు ప్రారంభమైంది. ఆయన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపుకోసం అంతర్గతంగా సహకరించే పనిలో ఉన్నారని కాంగ్రెస్ నేతలు అనుమానిస్తున్నారు. ఇక బిజెపి తరఫున కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మునుగోడు ఉప ఎన్నిక బరిలో నిలిచిన విషయం ≫7

## వాయుసేనకు కొత్త యూనిఫాం



2లో

## డిసెంబర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్

**మంత్రి కెటిఆర్**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్8:** దండు మల్కాపురంలోని ఎంఎస్ఎంఈ–గ్రీన్ ఇంటస్ట్రీయల్ పార్కులో అతి విశాలమైన,అన్ని వసతులు ఉన్న నైపుణ్య శిక్షణా కేంద్రం(స్కిల్ డెవలప్‌మెంట్) డిసెంబర్ 2022 సరికల్లా అందుబాటులోకి వస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. ఈ విషయాన్ని తెలపడానికి సంతోషిస్తున్నానని పేర్కొన్నారు. ఇండస్ట్రీయల్ పార్కులు నెలకొల్పి,వాటిల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ చేసే స్థానిక ≫7



శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న తరుణ చుగ్. చిత్రంలో బండి, లక్ష్మణ్ తదితరులు

# విజయం బిజెపిదే

**తాంత్రికుడి సలహా మేరకే బిఆర్ఎస్ ఏర్పాటు**

**కెసిఆర్ కుటుంబం అవినీతి, అక్రమాలు, స్కాంలు చేస్తుంటేని ఇడి, సిబిఐ ఊరుకోవాలా?**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఫైర్**

**రాష్ట్ర ప్రభారీగా నియమితులైన సునీల్ బన్సాల్‌ను సన్మానించిన బండి, తరుణ్‌చుగ్**

**హైదరాబాద్, అక్టోబరు 8 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ సిఎం కెసిఆర్‌పై మరోసారి సంచలనవ్యాఖ్యలు చేశారు. సిఎం కెసిఆర్ క్షుద్రపూజలు చేస్తున్నారని, తాంత్రికుడి సలహా మేరకే టిఆర్ఎస్ పేరుతోను బిఆర్ఎస్‌గా మార్చారంటూ ఆరోపణలు గుప్పించారు. తాంత్రికుడి సూచనలతోనే సచివాలయానికి వెళ్లడంలేదని, నిత్యం నల్లపిల్లితోక్షుద్రపూజలు చేస్తున్నారన్నారని, తనకు తెలిసిన ఓ స్వామిజీ ఈ విషయం చెప్పారన్నారు. గత చరిత్రను విశ్లేషించిన తరువాతే వాస్తవాలన్ని రాష్ట్ర ≫2

## నేటి నుంచి గ్రూప్-1 హాల్ టికెట్లు

**16న ప్రిలిమినరీ కోసం**

**1041 పరీక్షా కేంద్రాలు**

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత నిర్వహిస్తున్న గ్రూప్–1 పరీక్షకు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16న జరగనున్న ప్రిలిమినరీ పరీక్షకు నేటి(ఆదివారం) నుంచి అభ్యర్థులకు హాల్ టికెట్స్‌ను జారీ చేయనున్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్స్‌ను ఆదివారం నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి కమిషన్ ఏర్పాట్లు చేసింది. గ్రూప్–1 పరీక్షకు టీఎస్‌పీఎస్‌సీ జంబ్లింగ్ విధానాన్ని అవలంభించనుంది. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు పక్క పక్కన కూర్చునే విద్యార్థులకు ఇచ్చే ప్రశ్నాపత్రం వేర్వేరుగా ఉండనుంది. ఒక వ్యక్తికి ఇచ్చిన ప్రశ్నాపత్రం.. మరొక వ్యక్తికి ఇచ్చిన ప్రశ్నాపత్రంలో ప్రశ్నలు ఒకటేలాగా ఉండవు. ఇలా గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించి జంబ్లింగ్ విధానాన్ని అవలంభిస్తున్నారు. గతంలో ప్రశ్నాపత్రాల జంబ్లింగ్ కోసం ఇంగ్లీష్ అక్షరాలతో ప్రశ్నాపత్రాలను ఇవ్వగా.. ఇప్పుడు అలా కాకుండా నంబర్లతో ప్రశ్నాపత్రాలను జంబ్లింగ్ చేయనున్నారు. ఇలా జంబ్లింగ్ చేయడం వల్ల అక్రమాలు జరిగే అవకాశం ఉండదని కమిషన్ భావిస్తోంది. ప్రిలిమినరీ పరీక్షను ఓఎంఆర్ షీట్ విధానంలో నిర్వహిస్తుంది. ప్రిలిమినరీ పరీక్షను వచ్చే ఆదివారం (అక్టోబర్ 16)న నిర్వహించనున్నారు. పరీక్షను ఉదయం 10 గంటల నుంచి ≫2

## రెండో రోజున 12 గంటలు పైగా జెసి విచారణ


**వాహనాల అక్రమ రిజిస్ట్రేషన్ల కేసు**



**హైదరాబాద్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** టిడిపి మాజీ ఎంఎల్ఎ తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి వరుసగా రెండవ రోజు హైదరాబాద్‌లోని ఈడీ కార్యా లయానికి విచారణకు హాజరయ్యారు. నాగాలాండ్‌లో రిజిస్ట్రేషన్ అయిన బిఎస్ 3 వాహనాలను బిఎస్ 4గా మార్చి విక్రయించారనే ఆరోపణపై ఈడీ జెసి సోదరులపై పిఎంఎల్ఎ సెక్షన్ కింద కేసు నమోదు చేయడం తెలిసిందే. ఈ క్రమంలోనే జెసి ట్రావెల్స్‌పైనా దీని అధిపతి జెసి ప్రభాకర్ రెడ్డి, ఆయన తనయుడు అస్మిత్ రెడ్డి, వీరి బంధువు గోపాల్ రెడ్డిలపై ఈడీ కేసు నమోదు చేసింది. 2020 ఫిబ్రవరిలో తమిళనాడు, ఉత్తరఖండ్ రాష్ట్రాల నుంచి అశోక్ లైలాండ్ కంపెనీకి చెందిన స్క్రాప్‌లో అ మ్మకానికి వచ్చిన దాదాపు 150 బిఎస్ 3 రకం మోడల్ లారీలను ప్రభాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డిలు కలిసి కొనుగోలు చేశారు. అనంతరం ఈ వాహనాలను బిఎస్ 4 రకం మాడల్‌గా మార్చి నాగాలాండ్‌లో తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసినట్లుగా జెసి ట్రావెల్స్‌పై పలు కేసులు నమోదయ్యాయి. ఈ వాహనాలను ఆ తరువాత కొన్నింటిని నాగాలాండ్‌లో వుంచి మిగతా వాటిని ఉమ్మడి ఎపిలో అమ్మినట్లు ఈడీ అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే జెసి ట్రావెల్స్‌పైనా ఈడీ నమోదు చేసిన కేసు కు సంబంధించి రెండేళ్లుగా విచారణ సాగుతోంది. ఈ కేసులో జెసి ప్రభాకర్ రెడ్డి, ఆయన తనయుడు అస్మిత్ రెడ్డి కొంతకాలం క్రితం అరెస్టయి కడప జైల్లో వున్నారు. కాగా దీనివల్ల జెసి ప్రభాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డిలు మనీలాండ రింగ్ కింద కోట్లాది రూపాయలు లబ్ది పొందినట్లు ఈడీ వాదిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా బిఎస్ 3 రకం వాహనాలను బిఎస్ ≫7

## మునుగోడు బిజెపి అభ్యర్థిగా రాజగోపాల్‌రెడ్డి

**ప్రకటించిన బిజెపి**



**హైదరాబాద్, అక్టోబరు 8 ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే ప్రధాన పార్టీ టిఆర్ఎస్, కాంగ్రెస్ తమ అభ్యర్థులను ప్రకటించగా, తాజాగా బిజెపి తన అభ్యర్థిని అధికారికంగా ప్రకటించింది. శనివారం ఈ మేరకు మునుగోడు అభ్యర్థిని అధికారికంగా ప్రకటించింది. బిజెపి అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ప్రకటించారు. కాగా సోమవారం రాజగోపాల్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రులతో పాటు తరుణ్‌చుగ్, బండి సంజయ్‌తో పాటు పలువురు నేతలు పాల్గొననున్నారు.

## తాంత్రికుడు చెప్పాడని కేబినెట్‌లో మహిళలకు చోటులేదు!

**టిఆర్ఎస్ దేశానికి ఏం చేస్తుంది?**

**కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ నిశిత విమర్శ**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్8:** టిఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సెంటిమెంట్‌తో ఆవిర్భవించిన టిఆర్ ఎస్... రూ.3లక్షల కోట్లకు పైగా అప్పు చేసి తెలంగాణకు ప్రజలపై భారం మోపిందని విమర్శించారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని ఆరోపించారు. నీళ్ల, నిధులు,నియామకాలు అనే 3 నినాదాలతో టిఆర్ఎస్ ముందుకెళ్లింది. కుల రహిత సమాజం నిర్మించడమే టిఆర్ఎస్ లక్ష్యమని పేర్కొన్నారని, కానీ 2014 నుంచి 2018 వరకు మహిళలకు మంత్రివర్గంలో చోటు కల్పించలేదని దుయ్యబట్టారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక తొలుత మహిళలకు మంత్రివర్గంలో చోటు ≫7

## నిర్మలమ్మా! ఇద్దరం ఉన్నాం

**మంత్రి సబిత కౌంటర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్8:** మహిళలకు రాష్ట్ర కేబినెట్‌లో చోటిస్తే చెడు జరుగుతుందని తాంత్రికులు చెప్పడంతో తెలంగాణ సిఎం కెసిఆర్ మహిళలను కాబినెట్‌లోకి తీసుకోలేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొనడం తెలిసిందే, దీనిపై తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. అమ్మా, నిర్మలా సీతారామన్ గారూ..తెలంగాణ రాష్ట్ర కేబినెట్‌లో ఇద్దరు మహిళా మంత్రులు ఉన్నాం అంటూ కౌంటర్ ఇచ్చారు. నేను,నా కొలీగ్ సత్యవతి రాథోడ్ మంత్రులుగా పనిచేస్తున్నాం.గత మూడేళ్లుగా సిఎం కెసిఆర్ ఘనతర నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు మేం మంత్రులుగా సేవలందిస్తున్నాం ఇద్దరు మహిళా మంత్రులు ≫7

## శివసేన గుర్తు ఫ్రీజ్: ఇసి



3లో

# చంద్రునిపై మొక్కల పెంపకం!

## ఆస్ట్రేలియా వర్సిటీ పరిశోధనలు




**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** భూమివెలుపల ఉన్న జీవరాశులకోసం ఏళ్లతరబడి శాస్త్రవేత్తలు ప్రయోగాలు, పరిశోధనలుచేస్తున్నారు. మార్స్‌పై అన్వేషణ నిరంతరం కొనసాగుతోంది. చంద్రుడిపై కొత్తగా ఏదైనా చేపట్టే అవకాశాలుకూడా శాస్త్రవేత్తలుపరిశోధిస్తున్నారు. ఇందులోభాగంగా 2025 సంవత్సరం నాటికి చంఉద్రడిపై మొక్కలుపెంచుతామని ఆస్ట్రేలియాకు చెందినపరిశోధకులు చెపుతున్నారు. ఇందుకోసం ప్రత్యేప్రణాళిక కూడా ప్రకటించారు. లూనారియా వన్ అనే అస్ట్రేలియన్ స్టార్టప్ చంఉద్రునిపై మొక్కలను పెంచే ప్రణాళికలను ప్రకటించింది. చంద్రుని ఉపరితలంపై మొక్కలజీవితం వృద్ధిచెందుతుందా లేదా అనిపరిశోధించడానికి తన ప్రాజెక్టునుప్రారంభించింది. ఆస్ట్రేలియన్ నేషనల్ యూనివర్సిటీలోని అసోసియేట్‌ప్రొఫెసర్, కంపెనీ సైన్స్ సలహాదారు కైట్లిన్ బేయర్ట్ మాట్లాడుతూ మొక్కల అంకురోత్పత్తి పరిజ్ఞానం ఉపయోగించుకునే అవకాశమే ఈ మిషన్ అన్నారు. ప్రాజెక్టుకోసం మొక్కలు ఎంత త్వరగా మొలకెత్తుతాయి. చెడువాతావరణపరిస్థితుల్లో ఎంతమేర తట్టుకుంటాయన్న అంశం ఆధారంగా ఎంపికచేస్తామన్నారు. పరిశోధన స్థిరమైన ఆహార ఉత్పత్తికి కొత్తపద్ధతులను తెరుస్తోందని, ఆహారభద్రతనుప్రోత్సహిస్తుందని ఈ బృందం భావిస్తోంది. చంద్రునిపై మొక్కలను పెంచేందుకు ఒక వ్యవస్థను నిర్మిస్తే భూమిపై అత్యంత సవాలుగా ఉన్న కొన్ని వాతావరణాల్లో ఆహారాన్ని పెంచే వ్యవస్థను నిర్మించుకోవచ్చని బేయర్ట్ పేర్కొన్నారు. ఈ మిషన్‌కోసం డీహైడ్రేట్‌చేయబడిన నిద్రాణమైన విత్తనాలు, మొక్కలు ప్రత్యేకంగా రూపొందించిన గది ద్వారా పంపించబడతాయని, దీన్ని పంపించేందుకు బెరేషీట్2, అంతరిక్ష నౌక సహాయం తీసుకుంటారు. ఇజ్రాయిలీ మూన్‌మిషన్‌అని చంద్రునిపై దిగిన తర్వాత అవి మొలకెత్తుతాయని, నీటి ద్వారా మరోసారి క్రియాశీలకం అవుతాయని అన్నారుజ. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తలకు అందుబాటులో ఉంచిన డేటాతో వాటిపెరుగుల ఆరోగ్యం 72 గంటలపాటు పర్యవేక్షిస్తారు. ఆస్ట్రేలియా వర్సిటీప్రకారం బృందంలో ఆస్ట్రేలియా, ఇజ్రాయిల్, దక్షిణాఫ్రికా, అమెరికాలకు చెందిన శాస్త్రవేత్తలు ఉన్నారని బేయర్ట్ తెలిపారు.

# వాయుసేనకు ఇక కొత్త యూనిఫాం

### ఆవిష్కరించిన ఐఎఎఫ్ చీఫ్ వీఆర్‌చౌదరి

**చండీగఢ్:** భారత వాయుసేన సిబ్బంది ఇకనుంచి నూతన కంబాట్ యూనిఫాంలో కనిపించనున్నారు. ఈ యూనిఫాంను ఐఎఫ్ 90వ వార్షికోత్సవాల సందర్భంగా శనివారం ఆవిష్కరించారు. అంతేగాక కొత్త రకం బూట్లు, కంబాట్ టి షర్ట్స్, వెబ్ బెల్టులు, కొత్తరకం టోపీలు, తలపాగాలను ఐఎఎఫ్ సిబ్బంది కోసం డిజైన్ చేశారు. కొత్త రకం యూనిఫాంను డిజిటల్లీ కెమఫ్లేజ్‌డ్ యూనిఫాంగా చెబుతున్నారు. ఈ యూనిఫాం ఫస్ట్‌లుక్‌ను ఎయిర్‌చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి ఆవిష్కరించారు. క్షేత్రస్థాయి సిబ్బంది కోసం వీటిని రూపొందించారు. అన్నిరకాల వాతావరణాలకు తట్టుకునేలా వీటిని రూపొందించినట్లు వింగ్ కమాండర్ అశిష్ మోఘే తెలిపారు.
ఈ కొత్త యూనిఫాంను మన దేశంలోనే తయారు చేశారు. ప్రధాని ప్రకటించిన ఆత్మనిర్భర్ భారత్ ఎజెండాలో భాగంగా వీటిని అభివృద్ధి చేశారు. వీటి డిజైన్ల కోసం ఓ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. పాత ఆర్గానిక్ ప్యాటర్న్ నుంచి నూతన డిజిటల్ కెమఫ్లేజ్‌డ్ యూనిఫాంకు మారాలని ఐఎఎఫ్ నిర్ణయించింది. ఇది పాత నమూనాలోని టక్ ఇన్ యూనిఫాం కాదని, లోపల రౌండ్ నెక్ టి షర్ట్ ఉంటుందని తెలిపారు. ఎడారుల్లో పని చేసేవారు ఎండవేడికి తట్టుకునేందుకు వీలుగా టి షర్ట్‌లు ధరించే అవకాశాన్ని సిబ్బందికి కల్పించనున్నారు.



శనివారం హైదరాబాద్‌లో పట్టుచీరను ఆవిష్కరించిన మంత్రులు కెటిఆర్, హారీశ్‌రావు

## 27 సుగంధ ద్రవ్యాలతో పరిమళించే పట్టుచీర

### ఆవిష్కరించిన మంత్రులు కెటిఆర్, హారీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్8:** మరమగ్గంపై పరిమళాలు వెదజల్లే పట్టుచీరను తయారు చేసి సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సాయినగర్‌కు చెందిన నేత కార్మికుడు నల్ల విజయ్ మరోసారి ప్రతిభ చాటుకున్నారు. ఇప్పటి వరకు అగ్గిపెట్టెలో పట్టే చీర నుంచి మొదలుకొని దబ్బనంలో దూరే చీరలు తయారు చేసిన ఆయన, ఈసారి 27 రకాల సుగంధ ద్రవ్యాలు కలిపి పరిమళాలు వెదజల్లే పట్టు చీరను మరమగ్గంపై నేసి... అందరి దృష్టిని ఆకర్శించాడు. చేనేత కళాకారుడు నల్ల విజయ్ వినూత్న ఆలోచనతో తయారు చేసిన 27 సుగంధ ద్రవ్యాలతో పరిమిళించే పట్టు చీరను మంత్రులు కెటిఆర్,హారీశ్‌రావు ఆవిష్కరించారు. విజయ్ విజ్ఞప్తి మేరకు ఈ మేరకు సిరి చందన పట్టుగా మంత్రులు నామకరణం చేశారు. ఈ సందర్భంగా యువ చేనేత కళాకారుడు విజయ్‌ను మంత్రులిద్దరూ అభినందించారు. గతంలో మూడు కొంగుల చీర, ఉంగరంలో,దబ్బనంలో దూరే చీరలను, కుట్టులేని లాల్చి, పైజామా, జాతీయ జెండాలను తయారు చేసి ప్రశంసలు అందుకున్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:08/10/22

DAY - SINGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 584442
2nd Prize Rs.7000/- 89909
3rd Prize Rs.3500/-
20660 21043 26213 27776 41702
51763 62872 84080 84385 96786
4th Prize Rs.200/-
1710 2502 2878 4264 6578 6872 7846
9486 9631 9900
5th Prize Rs.100/-
0599 0804 1423 1704 2222 2623 4932
5322 6337 7109
6th Prize Rs.50/-
0015 1907 3808 5463 7189 8160 9300
0243 2101 3986 5540 7217 8399 9320
0429 2121 4010 5591 7283 8438 9330
0595 2234 4026 5689 7451 8530 9578
0671 2306 4034 5811 7455 8562 9749
0674 2485 4076 5875 7464 8620 9755
0699 2607 4296 6075 7469 8647 9815
0839 2641 4474 6211 7506 8653 9892
0857 2661 4521 6257 7686 8782 9938
0961 2666 4719 6270 7743 8937 9964
0967 3607 4781 6496 7744 8953
1200 3671 4893 6544 7857 9011
1289 3737 4923 6561 8081 9045
1453 3804 4952 6798 8112 9216
1842 3805 5205 6914 8123 9291

DAY - KUIL SERIES Dr No:155
1st Prize Rs.100000/- 649185
2nd Prize Rs.7000/- 68917
3rd Prize Rs.3500/-
11234 40551 40982 48829 62285
69010 72420 82596 89252 97221
4th Prize Rs.200/-
0148 0408 0816 3194 4119 4978 5064
5425 6187 9731
5th Prize Rs.100/-
0751 1357 1364 1983 2603 4222 4697
7546 7602 9018
6th Prize Rs.50/-
0044 1828 2988 4013 5201 7001 8872
0111 1866 3013 4093 5246 7418 9039
0114 1887 3147 4219 5481 7462 9196
0403 1889 3168 4264 5503 7469 9375
0579 2027 3252 4445 5523 7504 9449
0630 2088 3267 4464 5540 7632 9540
0754 2208 3390 4481 5739 7653 9589
0931 2234 3659 4515 5995 7853 9769
1062 2271 3677 4535 6574 7923 9922
1094 2354 3721 4818 6581 8001 9947
1197 2385 3745 4840 6595 8113
1259 2389 3859 4885 6634 8325
1276 2450 3910 4928 6695 8627
1772 2542 3923 4974 6714 8763
1786 2922 3990 5180 6769 8851

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:08/10/22

DAY - ROSA SERIES Dr No:155
1st Prize Rs.100000/- 418329
2nd Prize Rs.7000/- 17088
3rd Prize Rs.3500/-
13298 14878 27886 31910 47848
50635 50738 52203 70247 91309
4th Prize Rs.200/-
0787 0958 1533 2149 2881 3926 4320
5064 8405 9264
5th Prize Rs.100/-
1338 1757 2262 2685 3166 3487 5098
6075 6678 7561
6th Prize Rs.50/-
0020 1223 2747 4224 5705 7252 8487
0041 1527 2767 4362 5707 7334 8590
0058 1570 2872 4390 6051 7345 8835
0062 1650 2919 4501 6209 7610 8971
0244 1664 3230 4751 6353 7617 9169
0285 1738 3293 4843 6378 7644 9187
0410 1743 3445 4984 6379 7758 9265
0458 1746 3557 5080 6409 7796 9550
0482 1765 3566 5118 6479 7801 9780
0674 1785 3644 5232 6629 7903 9811
0689 1820 3697 5484 6847 7917
0741 2169 3895 5512 6964 7927
0890 2294 3903 5545 7147 7948
0927 2413 3914 5550 7162 8134
1078 2566 4042 5599 7213 8241

DAY - DEER SERIES Dr No:155
1st Prize Rs.100000/- 592871
2nd Prize Rs.7000/- 14911
3rd Prize Rs.3500/-
10127 14441 20990 25878 30230
68794 68832 71320 82676 87988
4th Prize Rs.200/-
0560 3208 3497 4535 5615 7733 7865
8150 8480 9884
5th Prize Rs.100/-
0700 0902 3118 3329 3605 4791 6543
7668 7721 9640
6th Prize Rs.50/-
0044 1825 3051 4754 5767 7511 9121
0192 1829 3193 4774 5795 7778 9187
0306 1965 3269 4890 5882 8155 9258
0559 1978 3468 4959 5954 8156 9260
0601 1982 3487 5007 5982 8164 9426
0625 2019 3523 5060 6114 8335 9490
0727 2021 3646 5080 6218 8381 9509
1046 2082 3755 5092 6418 8485 9520
1115 2375 3786 5107 6483 8510 9605
1116 2394 3827 5207 6516 8678 9978
1117 2395 3864 5300 6583 8691
1189 2778 3925 5398 6728 8736
1263 2990 4390 5403 6872 8888
1520 3014 4486 5662 7254 8921
1585 3050 4511 5725 7364 8975

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:08/10/22

DAY - THANGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 381863
2nd Prize Rs.7000/- 42681
3rd Prize Rs.3500/-
00095 05170 07125 58432 59872
60376 60547 68535 69930 74878
4th Prize Rs.200/-
0838 1722 2203 4228 5858 6079 6331
7790 7952 8371
5th Prize Rs.100/-
0400 0440 0581 1220 3452 4602 4610
4705 6914 9044
6th Prize Rs.50/-
0457 2036 3126 4958 6790 7625 8912
0471 2134 3156 4973 6802 7646 9067
0555 2215 3547 5052 6923 7720 9073
0760 2265 3558 5086 6948 7788 9089
0782 2441 3732 5174 6997 7874 9192
0806 2470 3909 5514 7007 8095 9376
0813 2599 4003 5524 7014 8146 9414
1296 2640 4144 6255 7073 8208 9613
1315 2751 4184 6410 7079 8263 9874
1405 2792 4372 6474 7144 8317 9877
1537 2809 4389 6488 7290 8379
1693 2952 4545 6528 7304 8455
1702 2973 4572 6531 7326 8712
1924 3017 4672 6582 7381 8760
1982 3039 4952 6631 7461 8873

DAY - VAIRAM SERIES Dr No:14
1st Prize Rs.50000/- 146947
2nd Prize Rs.7000/- 89353
3rd Prize Rs.3500/-
07976 09107 25438 32229 45198
47969 74467 74744 83342 91738
4th Prize Rs.200/-
0224 0821 1148 2074 2115 2322 2893
5367 7068 8676
5th Prize Rs.100/-
0279 1139 2318 3293 4890 5446 5647
7173 8313 9682
6th Prize Rs.50/-
0258 1347 2490 3492 5475 7080 8935
0346 1349 2563 3555 5690 7126 8975
0397 1375 2692 3624 5759 7282 9163
0400 1433 2796 3866 5816 7337 9194
0456 1445 2812 3933 6098 7629 9447
0541 1625 2844 4302 6167 7931 9503
0546 1948 2866 4314 6230 8052 9598
0718 1972 2934 4399 6289 8063 9648
0814 2089 3039 4783 6327 8111 9841
0915 2143 3092 4801 6350 8147 9996
0979 2212 3168 4886 6638 8263
0989 2266 3241 4999 6733 8554
1098 2418 3304 5221 6806 8606
1164 2429 3385 5233 6913 8696
1290 2480 3478 5267 6993 8788

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:08/10/22

DAY - NALLANERAM SERIES Dr No:155
1st Prize Rs.50000/- 689453
2nd Prize Rs.7000/- 02606
3rd Prize Rs.3500/-
15775 47827 51079 68137 72907
76443 76958 86686 87416 88719
4th Prize Rs.200/-
0502 2215 3103 3339 4172 4817 5272
6840 7017 9838
5th Prize Rs.100/-
0711 2125 2319 2765 4488 5262 7044
7448 8067 9588
6th Prize Rs.50/-
0046 1693 3195 4695 5901 6996 9016
0108 1718 3274 4771 6025 7024 9057
0227 1748 3318 4909 6167 7092 9466
0365 1885 3324 4932 6168 7203 9499
0609 1893 3455 5282 6170 7283 9520
0732 1930 3833 5367 6204 7473 9720
0778 2174 3860 5441 6227 7559 9751
0785 2179 3876 5455 6259 7564 9844
0799 2293 3915 5466 6421 7582 9940
1143 2357 3925 5669 6579 7695 9988
1223 2640 4262 5686 6602 7719
1335 2665 4309 5693 6655 8113
1409 2918 4341 5695 6844 8450
1518 2926 4345 5710 6848 8491
1556 3006 4663 5742 6887 8959

DAY - MANI SERIES Dr No:14
1st Prize Rs.50000/- 396377
2nd Prize Rs.7000/- 25080
3rd Prize Rs.3500/-
14996 18858 28508 45318 63964
65829 79179 81512 82470 99400
4th Prize Rs.200/-
0146 0350 0991 2697 5529 7094 8051
8119 8767 9985
5th Prize Rs.100/-
0818 3923 5522 6157 6904 7818 8431
8651 9501 9769
6th Prize Rs.50/-
0132 1074 2318 4260 5618 7015 8776
0172 1101 2362 4291 5745 7065 8792
0289 1427 2758 4312 6233 7252 8926
0300 1469 2823 4467 6290 7255 9060
0333 1644 3029 4486 6324 7287 9203
0358 1666 3100 4541 6338 7454 9366
0407 1873 3121 4590 6347 7488 9438
0416 1938 3140 4612 6363 7931 9474
0460 1973 3161 4764 6498 8066 9655
0564 1995 3318 4961 6641 8084 9940
0579 2033 3402 5047 6782 8200
0584 2102 3496 5059 6789 8396
0731 2173 3683 5414 6895 8414
0842 2201 3711 5433 6988 8631
0857 2291 3789 5617 6999 8722

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:08/10/22

DAY - KUMARAN SERIES Dr No:155
1st Prize Rs.50000/- 576899
2nd Prize Rs.7000/- 83300
3rd Prize Rs.3500/-
09852 15314 27717 28533 57259
59242 70584 74669 85883 93233
4th Prize Rs.200/-
3982 4313 4542 5203 5296 5872 6342
7497 8462 8818
5th Prize Rs.100/-
2729 4503 5437 5699 5773 7520 8417
8487 9065 9944
6th Prize Rs.50/-
0151 1475 3116 4724 6239 7407 8994
0163 1581 3125 4901 6464 7469 9046
0219 1598 3136 4906 6630 7571 9176
0232 1643 3204 5020 6711 7591 9295
0359 1663 3310 5104 6908 7693 9343
0377 1679 3313 5154 6915 7908 9365
0421 2009 3386 5212 6952 7928 9578
0473 2276 3480 5446 7107 8050 9760
0498 2285 3631 5652 7132 8069 9795
0563 2315 3922 5827 7134 8223 9877
0630 2324 3939 5889 7166 8297
0657 2371 3990 5892 7216 8622
1156 2498 4215 6061 7249 8786
1411 2685 4390 6128 7373 8802
1425 2865 4426 6183 7389 8946

DAY - VISHNU SERIES Dr No:155
1st Prize Rs.50000/- 435277
2nd Prize Rs.7000/- 56445
3rd Prize Rs.3500/-
14187 18819 22780 48157 50461
68047 70129 73515 87014 91904
4th Prize Rs.200/-
0183 2361 3593 3726 3821 3988 5067
6514 9638 9816
5th Prize Rs.100/-
0413 0559 1046 1226 2161 3411 3674
5784 6659 7432
6th Prize Rs.50/-
0082 1913 3353 4720 6225 7379 9183
0094 2014 3551 4784 6295 7621 9243
0296 2142 3686 4836 6328 7663 9391
0475 2231 3711 4907 6330 7668 9464
0490 2244 3723 5053 6432 7720 9665
0524 2377 3805 5156 6451 7813 9674
0892 2427 3855 5234 6543 8115 9695
0929 2439 3967 5364 6604 8175 9789
1170 2494 3993 5472 6806 8384 9862
1195 2535 4189 5521 6888 8420 9932
1206 2798 4488 5532 6900 8681
1425 2852 4592 5646 6907 8791
1687 2909 4650 5689 6989 8977
1821 3170 4711 5978 7037 9004
1858 3291 4717 6104 7363 9058

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:08/10/22

SWARNALAXMI SERIES Dr No:155
1st Prize Rs.50000/- 153919
2nd Prize Rs.7000/- 64945
3rd Prize Rs.3500/-
18515 29318 31347 42134 42841
53134 64536 75539 86738 97534
4th Prize Rs.200/-
2843 3243 3783 4567 5924 6325 6736
7110 7446 9260
5th Prize Rs.100/-
2440 2748 3463 4024 4853 4861 6352
8220 8337 9210
6th Prize Rs.50/-
0055 1517 3276 4388 6037 7568 8802
0163 1528 3315 4406 6217 7569 9021
0229 1668 3516 4729 6230 7581 9084
0353 1855 3524 4757 6311 7720 9305
0369 2195 3541 5052 6356 7761 9478
0401 2241 3580 5124 6640 7797 9682
0433 2322 3757 5246 6743 7886 9857
0437 2367 3865 5254 6811 7995 9878
0607 2789 3890 5293 6833 8007 9934
0765 2976 3922 5314 6853 8249 9936
0904 2995 3991 5330 7028 8393
0924 3038 4104 5389 7222 8605
1029 3060 4187 5433 7308 8681
1101 3246 4230 5599 7359 8692
1400 3270 4269 5950 7443 8765

DAY - LION SERIES Dr No:14
1st Prize Rs.50000/- 952968
2nd Prize Rs.7000/- 41975
3rd Prize Rs.3500/-
17553 28945 39237 39797 41550
52323 63623 74570 85634 96722
4th Prize Rs.200/-
0169 3428 4771 5272 7666 7717 8081
8251 8590 9547
5th Prize Rs.100/-
2456 2810 3710 4561 5552 6828 7070
8014 8518 8588
6th Prize Rs.50/-
0094 1146 2385 3859 6039 7740 9071
0110 1177 2495 3975 6210 7855 9133
0131 1264 2660 4193 6540 8084 9147
0147 1302 2718 4651 6561 8299 9152
0183 1320 2736 4687 6608 8343 9222
0323 1399 2799 4699 6755 8553 9299
0333 1604 3031 5204 6820 8685 9522
0347 1635 3233 5280 6996 8712 9567
0584 1639 3248 5457 7053 8713 9782
0657 1678 3408 5506 7060 8846 9794
0659 1680 3499 5849 7162 8854
0663 1813 3539 5859 7435 8897
0753 1875 3641 5900 7445 8941
0889 1934 3753 6004 7479 8984
1060 2026 3793 6032 7611 9001



శనివారం ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన అఖిల భారత వైశ్ మహా సమ్మేళనం రెండో రోజు కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న సమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ

# ఒక జిల్లా.. ఒక ఉత్పత్తి విధానం మేలు

### అఖిలభారత వైశ్ మహా సమ్మేళన్‌లో జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ

**ప్రయాగ్‌రాజ్ :** ఒక జిల్లా..ఒక ఉత్పత్తి అనే ప్రభుత్వ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైశ్ వర్గాలకు అఖిలభారత వైశ్ మహా సమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ పిలుపునిచ్చారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో 75 జిల్లాలు ఉన్నాయని, ప్రతి జిల్లా ఏదో ఒకదానికి ప్రసిద్ధి అని సంఘీ గుర్తు చేశారు. ప్రభుత్వ విధానాన్ని అనుసరించడం వల్ల వ్యాపారంలో మరింత అభివృద్ధికి అవకాశముంటుందన్నారు. యుపిలో రెండు రోజులపాటు జరిగిన అఖిలభారత వైశ్ సమ్మేళన్‌లో గిరీష్‌సంఘీ పాల్గొని ప్రసంగించారు. యుపి మంత్రులు నంద్‌గోపాల్ నంది మాలక్ష్మీ, కపిల్‌దేవ్ అగర్వాల్, రవీంద్ర జైస్వాల్, వైశ్ మహా సమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్‌సంఘీ,యుపి అధ్యక్షుడు సుధీర్ ఎస్.హల్వాసియా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐల జనాభా మన దేశ జనాభాలో ఒక్క శాతమే అయినా, వారి జిడిపి దేశ జిడిపికి సమానంగా ఉన్నదని గిరీష్‌సంఘీ పేర్కొన్నారు. పదేళ్లు నిస్వార్థంగా పని చేస్తే అమెరికాను మనం అధిగమించగలమని, చైనాను ఓడించడం మనకు ఎడమచేతి వాటమని సంఘీ అన్నారు. వైశ్ మహా సమ్మేళన్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోపాల్ ఎం మోర్ మాట్లాడుతూ.. రాబోయే పదేళ్లు వైశ్ వర్గానికి చెందుతాయన్నారు. ఈ పదేళ్లలో చిన్న,పెద్ద పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని ఓ సీనియర్ మంత్రి తనతో చెప్పారని ఆయన తెలిపారు.
లక్నోలోని పార్కుకు, రోడ్డుకు వైశ్ సమాజ్‌కు చెందిన దివంగత దౌజీగుప్తా పేరు పెట్టాలని యుపి ప్రభుత్వాన్ని కోరామని, అది ఇంకా జరగలేదని గుర్తు చేశారు. కార్యక్రమం కోఆర్డినేటర్ విదుష్ అగ్రహారి, స్వాగత వక్త సంజయ్‌గుప్తా కుల జనాభా ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేయగా, సభికులు చప్పట్లతో మద్దతు తెలిపారు.

# విజయం బిజెపిదే

≫ ప్రజలందరికి తెలియాలనే ఉద్దేశ్యంతోనే ఈవిషయం చెబుతున్నారన్నారు. శనివారం ఇటీవల బిజెపి పార్లమెంటరీ బోర్డు మెంబరుగా నూతనంగా నియమితులైన డా.కె. లక్ష్మణ్, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రభారీగా నిమితులైన సునీల్ బన్సాల్, రాష్ట్ర సహ ప్రబారీగా నియమితులైన అరవింద్ మీనన్‌ను రాష్ట్ర పధాధికారుల సమావేశంలో శాలువా కప్పిసన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్‌చుగ్ సైతం ఉన్నారు.
మునుగోడు అభ్యర్థిని ప్రకటించిన నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహంపై సమీక్షించారు. రాష్ట్ర కార్యాలయంలో ఆఫీస్ బేరర్స్ సమావేశం బండి సంజయ్ అధ్యక్షతన జరిగింది. మునుగోడు ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన అంశాలపై చర్చించారు. ఆదివారం మెదక్ జిల్లా నర్సాపూర్‌లో బహిరంగ నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు లక్ష్మణ్, తమిళనాడు సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, శాసనమండలి మాజీ్‌చైర్మన్ స్వామిగౌడ్ తదితరులతో కలిసి బండి సంజయ్ సమక్షంలో లింగాలహరిగౌడ్ ఆధ్వర్యంలో మలక్‌పేట నియోజకవర్గానికి చెందిన నేతలు పార్టీలు చేరారు. ఈ సందర్భంగా వారికి శాలువకప్పి స్వాగతం పలికారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన జాతీయ అధ్యక్షులు నడ్డాకు తెలంగాణ ప్రజల పక్షాన దన్యవాదాలు తెలుపుతున్నట్లు బండి సంజయ్ తెలిపారు. ఎమ్మెల్యే పదవి కాలం ఉన్నప్పటికీ మునుగోడు అభివృద్ధి కోసం కెసిఆర్ కుటుంబం అవినీతి నియంత, అరాచక పాలనకు వ్యతిరేకంగా పదవికి రాజీనామా చేసి బిజెపి అభ్యర్థిగా రాజగోపాల్‌రెడ్డి పోటీ చేస్తున్నారన్నారు. మునుగోడు ప్రజల ఆశీర్వాదంతో ఎట్టి పరిస్థితుల్లో బిజెపి అభ్యర్థి భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు.
సిఎం కెసిఆర్‌కు ప్రజల మీద, దేవుడి మీద నమ్మకం లేదన్నారు. తాంత్రికుడిని నమ్ముకుని దయ్యాల పూజలు, క్షుద్ర పూజలు చేస్తున్నారన్నారు. కెసిఆర్‌ను తీరును మొదటి నుంచి గమనించాలన్నారు. సచివాలయానికి వెళ్లకపోవడం, సచివాలయాన్ని కూల్చివేయడం, ఫాంహౌజ్‌లో సుకుటుంబం సమేతంగా తాంత్రిక పూజలు చేశారన్నారు. మేము దేవుడిని, ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్నోళ్లం మేము అన్నారు. అందరం బాగుండాలని కోరే వాళ్లం అన్నారు. కెసిఆర్ మాత్రం తాము బాగుండాలి, ఇంకొకరు నాశనం కోరుకోవాలని కోరుకుంటున్నాడన్నారు. క్షుద్ర పూజలు చేసినంత మాత్రాన మంచి జరుగుతుందా అంటూ ప్రశ్నించారు. మాటలు నమ్మి పూజలు చేసి డబ్బులు పంచినంత మాత్రన గెలుస్తామనుకోవడం మూర్ఖత్వం అన్నారు. కెసిఆర్ ఫాంహౌజ్, ప్రగతి భవన్ దాటి బయటకు వెళ్లకపోవడానికి ప్రధాన కారణం అన్నారు. ఈడి దాడులపై బండి సంజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం భూములను కబ్జా చేసి అవినీతి, అక్రమాలు చేసి కోట్లు సంపాదిస్తూ, అవినీతి, హత్యలు, మానబంగాలు చేస్తుంటే ఈడి, సిబిఐ చూస్తూ ఊరుకుంటుందా? అంటూ ప్రశ్నించారు. లిక్కర్ స్కాంలో చీకోటి పత్తాల స్కాంలో, డ్రగ్స్ కేసులో తన కుటుంబానికి సంబంధం లేదని కెసిఆర్ ఎందుకు చెప్పలేకపోతున్నారు. 2014లో సిఎం, మంత్రులు,, టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సమర్పించిన అఫిడవిట్లలో ఉన్న ఆస్తులు ఎన్ని, ఇప్పుడు సంపాదించిన ఆస్తులు ఎన్నో దమ్ముంటే భయటపెట్టాలని డిమాండ్ చేశారు.
దేశం కోసం జీవితాన్ని అంకింతం చేసిన మోహన్ భగవత్‌పై మంత్రి కెటిఆర్ చిల్లర వ్యాఖ్యలు చేశారని ఎంపి లక్ష్మణ్ అన్నారు. మంత్రి తన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిఎం కెసిఆర్ మజ్లీస్‌ను పెంచిపోషిస్తున్నారన్నారు. కెసిఆర్ అండతోనే మజ్లీస్ నాయకులు దాడులకు తెగబడుతున్నారన్నారు. దమ్ముంటే పాతబస్తీలో పన్నులు వసూలు చేయాలన్నారు. ఎంఐఎం పార్టీని ఎదుర్కొనే దమ్ము ఉన్న పార్టీ బిజెపి అన్నారు. మజ్లీస్ ఆగడాలను ఏమాత్రం సహించేది లేదంటూ హెచ్చరించారు.



శ్రీకాళహస్తిలో శివ దర్శనానికి శనివారం పోటెత్తిన భక్తజనం

# అందరి మద్దతుతోనే బరిలోకి..

≫ చేశారన్నారు. నేను అదే పంథాలో పోరాటం చేస్తానని, మా డెలిగేట్స్‌తో వివరించానన్నారు. నాకు మద్దతు ఇవ్వాలని కోరానన్నారు. కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు చాలా పార్టీలు ఉన్నాయన్నారు. అందులో కొన్ని ప్రాంతీయ పార్టీలు జాతీయ పార్టీలుగా కొనసాగుతున్నాయన్నారు. టిఎంసి ఏఐటిఎంసిగా మారిందన్నారు. ఏడిఎంకె, ఏఐడిఎంకెగా మారిందని ఒక్క సీటు గెలవలేదన్నారు. టిఆర్ఎస్ బిఆర్ఎస్‌గా మారినా అదే పరిస్థితి అన్నారు. బిజెపి ప్రసిడెంట్‌లు ఎలా ఎన్నికవుతున్నారరో అందరికి తెలుసునన్నారు. ఇప్పటి వరకు నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, ఎలా అయ్యారో అందరికి తెలుసుననన్నారు. వారు ఏమైనా ఎన్నికల్లో పోటీ చేసి అధ్యక్షులు అయ్యారా అంటూ ప్రశ్నించారు.

## వారం - వర్జ్యం

9-10-2022 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం, కార్తి హస్త
పూర్ణిమ రా.12-49; ఉత్తరాభాద్ర సా.4-48
వర్జ్యం తె.04-42 ల
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** అనుకోని అతిథుల రాక ఆనందం కలిగిస్తుంది. రుణాలు తీరుస్తారు.

**వృషభం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. నూతన గృహ యోగం.

**మిథునం:** అదనపు ఖర్చులుంటాయి. శుభ సమాచారం తెలుసుకుంటారు.

**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా.

**సింహం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. స్త్రీలకు శుభ యోగం.

**కన్య:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**తుల:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.


**ధనుస్సు:** వ్యాపారులకు పోటీ ఏర్పడుతుంది. అకారణంగా మనోవేదనకు లోనవుతారు.

**మకరం:** స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కుంభం:** ప్రారంభించిన పనులు పూర్తి. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**మీనం:** వృధా కాలక్షేపం చేస్తారు. సంతానాభివృద్ధి గురించి చేసే చర్చలు ఫలిస్తాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 62.62 కోట్లు
మరణాలు-65.59 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 2785
మరణాలు - 12

### రాష్ట్రంలో కొత్తగా 83 కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్8:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 83 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,38,459పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటల్లో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 8809 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,77,36,968 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,33,858 మంది కోలుకోగా (99.45శాతం) శనివారం 84 మంది కోలుకున్నారు.మొత్తం యాక్టీవ్‌కేసుల సంఖ్య 490కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 45 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## నేటి నుంచి గ్రూప్-1 హాల్ టికెట్లు

≫ మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహిస్తారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 1041 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తొలి గ్రూప్-1 నోటిఫికేషన్ లో వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 503 పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. వీటి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 3,80,202 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గ్రూప్-1 ప్రిలిమినరీలో అర్హత సాధించిన వారికి వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో మెయిన్స్ పరీక్షను నిర్వహించాలని టీఎస్‌పీఎస్‌సీ భావిస్తోంది.



## యాదాద్రికి పెరిగిన భక్తజనం

### అడుగడుగునా అవస్థలు

**యాదగిరిగుట్ట, అక్టోబరు 8, ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి శనివారం భక్తజనం అధికంగా ఉండడంతో సరైన వసతులు లేక అవస్థలు పడ్డారు. కొండకింద, కొండపైన ఘాట్ రోడ్డులో వాహనాల రద్దీతో వాహనచోదకులు అవస్థలు పడ్డారు. దసరా పండుగ సందర్భంగా వరుస మూడురోజులు భక్తజనం అధికంగా ఉన్నారు. శనివారం ఉదయం నుండి రాత్రి వరకు భక్తుల రద్దీ కొనసాగింది. కొండపైకి వెళ్లేందుకు ప్రైవేట్ వాహనాలు, ఆర్టీసీ బస్సుల్లో వెళ్ళే భక్తులకు ఇరుకైన ట్రాఫిక్ జామ్ తో అవస్థలు ఎదుర్కొన్నారు. కొండపైకి 1500 కార్లను అనుమతిచ్చారు. ఉచిత ఆర్టీసీబస్సు నడుపడం అవసరమైన మేరకు లేకపోవడంతో బస్సులలో స్థాయికి మించి భక్తులు ప్రయాణం చేశారు. దీంతో భక్తులు వృద్ధ వయస్కుల ఇబ్బందులు చెప్పనలవిగా ఉన్నాయి. స్వామివారి దర్శనం కోసం వివిఐపి క్యూ లైన్, ధర్మ దర్శనం క్యూలైన్ బారులు తీరాయి. ప్రసాదాల కౌంటర్ల వద్ద ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్వామివారి దర్శనం కోసం నాలుగు గంటలకు పైగా సమయం పట్టింది. దీంతో భక్తులు అడుగడుగునా ఇబ్బంది పడ్డారు. వసతులు లేకపోవడంతో కష్టాలు ఎదుర్కొన్నారు. శనివారం వివిధ కైంకర్యాల ద్వారా 40 లక్షల 29 వేల 719 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. శనివారం రోజు 22,776 మంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నట్లు చెప్పారు. మరో రెండు రోజులపాటు కూడా భక్తుల రద్దీ నెలకొంటుందని ఆలయ అధికారులు తెలిపారు.

# కుప్పకూలనున్న మావోయిస్టులు

- క్షీణించిన నాయకత్వ సామర్థ్యం
- గణపతిసహా అనారోగ్యంతో సీనియర్ మావోయిస్టులు
- ఉషారాణి లొంగుబాటు సందర్భంగా

డిజిపి మహేందర్‌రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. గత నెల 21వ తేదీన పార్టీలో కీలకంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ బస్తర్ జిల్లాకు చెందిన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు మడవి ఎడ్మా లొంగిపోయిన ఘటన మరువకముందే అదే కమిటీకి చెందిన మరో మహిళా నాయకురాలు ఆలూరి ఉషారాణి అలియాస్ విజయక్క అలియాస్ పోచక్క అలియాస్ భాను దీది (53) శనివారం డిజిపి మహేందర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా డిజిపి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ నాయకత్వ లోపంతో కుప్పకూలనుందని వెల్లడించారు. ఇదే సందర్భంగా మావోయిస్టు పార్టీపై డిజిపి తీవ్రమైన వ్యాఖ్యలు చేస్తూ ఆ పార్టీలో ఎప్పుడైనా, ఏమైనా జరగవచ్చని. పాతతరం నాయకుల్లో ముప్పాల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి సహా అనేకమంది తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, కొందరు జ్ఞాపక శక్తిని సైతం కోల్పోయారని ఆయన తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న మావోయిస్టులు నేరుగా లొంగిపోవడం మంచిదని, వారికి వైద్యసేవలు అందించడంతోపాటు పునరావాసం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మావోయిస్టు పార్టీ చాలాకాలంగా సైద్ధాంతికంగా బలహీనంగా మారిందని, ముఖ్యంగా 2014 తరువాత రాష్ట్రంలో నక్సలైట్ల ఏరివేత చేబట్టిన తరువాత ఆ పార్టీలో చేరేవారి సంఖ్య భారీగా తగ్గిపోతోందని, గిరిజన ప్రాంతాలలో కొద్దో గొప్పో వున్నా అక్కడ చేరుతున్న వారు కూడా ఎక్కువ కాలం ఉండడం లేదని, ఇదే సమయంలో వున్న వారికి కూడా దిశానిర్దేశం చేసేవారు కరువయ్యారని ఆయన తెలిపారు. మావోయిస్టు పార్టీగా అవతరించిన క్రమంలో వున్న రెండు పార్టీల మధ్య అప్పట్లో వున్న గ్రూపు తగాదాలు నేటికీ వున్నాయని, ఇలా జరగడానికి సైద్ధాంతికంగా ఆ పార్టీ బలహీనంగా ఉండడమే కారణమని ఆయన వెల్లడించారు. ఈ క్రమంలో మావోయిస్టు పార్టీ మనుగడ సాగించలేదని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఆలూరి ఉషారాణి లొంగిపోవాలని నిర్ణయించారని, ఆమెను జనజీవన స్రవంతిలోకి స్వాగతిస్తున్నామని, ఆమె పునరావాసానికి సహకరిస్తామని, మొదటగా 50వేల రూపాయలు ఆమెకు అందిస్తున్నామని డిజిపి తెలిపారు. మావోయిస్టు పార్టీలో చాలా సమస్యలున్నట్లు ఉషారాణి చెప్పారని, అనారోగ్య సమస్యలతోపాటు పార్టీలో ఉన్న అనేక ఇబ్బందుల వల్ల ఆమె వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు డిజిపి తెలిపారు. ఎపిలోని తెనాలికి చెందిన ఉషారాణి 1987లో ఆర్‌ఎస్‌యులో చేరిందని, 1990లో వెంకటేశ్వర్‌గుప్తా అనే మరో మావోయిస్టుతో వివాహం జరిగిందని డిజిపి తెలిపారు. కాగా ఉషారాణి తన 35 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో మావోయిస్టు పార్టీలో ఎపి, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో అనేక హోదాల్లో పనిచేసిందని మహేందర్‌రెడ్డి తెలిపారు. ఉషారాణి తండ్రి భుజంగరావు ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా ఉంటూ మావోయిస్టు పార్టీలో అనేక హోదాల్లో పనిచేశారని, కొంతకాలం తరువాత ఉద్యోగానికి రాజీనామా చేసి పార్టీలో పూర్తి స్థాయి నాయకుడుగా చేరాడని డిజిపి తెలిపారు. ఆమె కుటుంబంలో మరికొందరు కూడా మావోయిస్టు పార్టీలో పనిచేశారని. ఇందులో కొందరు ఎదురుకాల్పుల్లో మరణించారని డిజిపి తెలిపారు.

ఉషారాణి భర్త వెంకటేశ్వర్‌గుప్తా 1998లో యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్‌పై జరిగిన దాడి తరువాత చోటుచేసుకున్న ఎదురుకాల్పుల్లో మరణించారని డిజిపి తెలిపారు. కాగా అనేకమార్లు పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఉషారాణి గాయపడిందని, ఒకసారి బుల్లెట్ గాయం కూడా అయ్యిందని ఆయన తెలిపారు. భద్రతా బలగాలపై మావోయిస్టులు జరిపిన దాడుల్లో ఐదుసార్లు ఉషారాణి నేరుగా పాల్గొందని. మూడుచోట్ల జరిగిన ఎదురు కాల్పుల్లో వుందని, ప్రభుత్వ భవనాల ధ్వంసం కేసులు మూడు ఈమెపై వున్నాయని, ఇతరులపై దాడుల కేసులు నాలుగు ఈమెపై ఉన్నాయని ఆయన అన్నారు.

**మావోయిస్టురహిత రాష్ట్రంగా తెలంగాణ**

తెలంగాణను మావోయిస్టురహిత రాష్ట్రంగా మార్చడం తమ లక్ష్యమని, ఈ విషయంలో ఇప్పటికే చాలావరకు విజయం సాధించామని, భవిష్యత్తులో మరింత పురోగతి సాధిస్తామని డిజిపి మహేందర్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. మావోయిస్టులు ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలవాలని, ఇలా వచ్చిన వారికి పునరావాసంతోపాటు మంచి భవిష్యత్తును కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణలో నక్సలైట్లు లేరని ఆయన పునరుద్ఘాటించారు. ఛత్తీస్‌గఢ్ నుంచి కొందరు అడపాదడపా రాష్ట్రంలోకి వస్తున్నారని, వీరిని పూర్తిగా నివారించేందుకు సరిహద్దులో సిఆర్‌పిఎఫ్ బలగాలతో కలిసి మరిన్ని చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అయితే తాము వారి ఆటలను సాగనివ్వబోమని డిజిపి తెలిపారు. ఈ సమావేశంలో శాంతిభద్రతల అదనపు డిజి జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్‌కుమార్, ఎస్ఐబి ఒఎస్‌డి డాక్టర్ ప్రభాకర్‌రావు, ఎస్‌పి భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు కల్పించాలి

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తాం

### బిటిఎ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) విమర్శించింది. వచ్చే ఏడాది జరగనున్న మహబూబ్‌నగర్-హైదరాబాద్- రంగారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీటీఏ తరపున అభ్యర్థిని పోటీ చేయించాలని శనివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో నిర్ణయించినట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కల్వదర్శి చైతన్య తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి గంగరాజు, గౌరవ అధ్యక్షులు బాలపీరు, వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నం చెన్నయ్య, రాష్ట్ర కార్యదర్శి సిద్ధార్థ్, విజయ్‌తోపాటు జిల్లాల అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు. మహబూబ్‌నగర్-హైదరాబాద్- రంగారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీటీఏ తరపున పోటీ చేసే అభ్యర్థిని త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో కేజీ టు పీజీ వరకు బహుజన విద్యార్థులున్నారని వారికి సరైన విద్యా సదుపాయాల కల్పనలో ప్రస్తుత ఎమ్మెల్సీలు ఘోరంగా విఫలమయ్యారని చైతన్య విమర్శించారు. పాఠశాల విద్య క్యాలెండర్ ప్రకారం పనిచేయడం లేదన్నారు. ప్రభుత్వ మెప్పుకోసం పాకులాడే ఎమ్మెల్సీలున్నంత వరకు ఈ దుస్థితిలో మార్పు రాదన్నారు. మా పిల్లలు- మా బడులు- మా ఎమ్మెల్సీ అనే నినాదంతో ముందుకు సాగుతామన్నారు. అగ్రకుల ఎమ్మెల్సీలకు అమ్ముడుపోయే ప్రసక్తేలేదన్నారు. మా పర్యవేక్షణలో మా బడులు, మా పిల్లలు బాగుండాలనే ధృడచిత్తంతో వ్యవహారిస్తామన్నారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని చైతన్య స్పష్టం చేశారు.

## బిఆర్‌ఎస్‌ను స్వాగతిస్తాం.. బిజెపిని నిలువరిస్తాం

**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 8:** దేశంలో మోడీ, అమిత్‌షాల ఉన్మాదంతో కూడిన బిజెపి ఫాసిస్టు రాజకీయ విధానాలను ఎదుర్కోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ తన ప్రాంతీయ పార్టీని జాతీయ పార్టీ భారత్ రాష్ట్ర సమితిగా తీర్మానించడమే జాతీయ రాజకీయాల్లో కీలక మలుపు, ఈ పరిణామాన్ని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ స్వాగతిస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. నేతాజి సుభాష్ చంద్రబోస్ చూపిన రాజీలేని పోరాట మార్గాన్ని అనుసరించి ఎక్కడికక్కడ బిజెపిని నిలువరించడానికి తన శాయశక్తుల కృషి చేస్తారని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆశిస్తున్నదని పేర్కొన్నారు. దక్షిణ భారతంలోని అన్ని ప్రాంతీయ పార్టీలు కూడా ఏకమై బిజెపికి వ్యతిరేకంగా భారత్ రాష్ట్ర సమితిని బలపర్చాల్సిన అవసరం ఉందన్నారు.

చిరకాలంగా కేంద్రంలో కొనసాగుతున్న ఉత్తరాది ఆధిపత్యానికి విరుగుడుగా, గుజరాతీ గుత్తాధిపత్యాన్ని బద్దలు కొట్టడానికి కేవలం ఆదానీ, అంబానీలకు గులామ్‌గిరి చేస్తూ దేశాన్ని, జాతీయ సంపదలను కార్పొరేటర్లకు దోచిపెడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ప్రజా క్షేత్రంలో ఎండగట్టి బలమైన ప్రతిపక్ష ఏర్పాటుకు దక్షిణాది నుంచి మన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. కెసిఆర్ నాయకత్వంలోని భారత్ రాష్ట్ర సమితి జాతీయ రాజకీయాల్లో రావడం గొప్ప విషయమన్నారు. కెసిఆర్ నాయకత్వంలోని భారత్ రాష్ట్ర సమితి జాతీయ రాజకీయాల్లో సమర్థవంతమైన పాత్ర పోషించగలదని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ భావిస్తున్నట్లు పేర్కొన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా దేశ రాజకీయాల్లో నరేంద్రమోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అన్ని రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని ధ్వజమెత్తారు. తమకు నచ్చని ప్రభుత్వాలను కూలదోస్తూ బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతూ సిబిఐ, ఈడీలను దుర్వినియోగం చేస్తుందని మండిపడ్డారు. ఉన్మాద చర్యలతో దేశంలో అశాంతి, అసహనం, ఆందోళన, ఉద్రిక్తతలను రెచ్చగొడుతూ అప్రతిహతంగా తమ రాజకీయ కార్యకలాపాలను సాగిస్తున్న ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కోవడానికి సిద్ధపడి సిఎం కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించడం అనేది అత్యంత సాహసోపేతమైన నిర్ణయంగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ భావిస్తున్నట్లు సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

## మునుగోడు బిఎస్‌పి అభ్యర్థి శంకరాచారి

### ప్రకటించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** మునుగోడు శాసనసభ ఉపఎన్నికల్లో భాగంగా ఇప్పటికే ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. మునుగోడు ఉప ఎన్నికల్లో తాము కూడా పోటీ చేస్తామని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా బీఎస్‌పీ తరపున శంకరాచారిని మునుగోడు ఉపఎన్నిక బరిలోకి దింపింది. మునుగోడులో ఆందోజు శంకరాచారిని తమ పార్టీ తరపున పోటీకి నిలబెడుతున్నట్టు బీఎస్‌పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పార్టీ తరపున శనివారం శంకరాచారికి బీ ఫాంను అందజేశారు. ఉన్నత విలువలున్న యువనాయకుడు శంకరాచారిని గెలిపించాలని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మునుగోడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కలుద్దాం- నిలుద్దాం- గెలుద్దాం నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నవంబర్ 3న మునుగోడు ఉపఎన్నిక పోలింగ్ నిర్వహించనుండగా.. 6న లెక్కింపు చేపడతారు.

## అధ్యక్ష రేసు నుంచి తగ్గేదేలే!

### ఎంపి శశిథరూర్



**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల బరిలో సీనియర్ నేత మల్లికార్జున ఖర్గేకు పోటీగా ఎంపి శశి థరూర్ బరిలో నిలిచిన సంగతి తెలిసిందే. థరూర్ దేశవ్యాప్త పర్యటనల్లో కాంగ్రెస్ నేతలను కలుస్తున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో తనకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నారు. మల్లి కార్జున ఖర్గే ఎన్నిక ఏకగ్రీవం కావాలని శశిథరూర్ పోటీనుంచి తప్పుకోవాలన్న డిమాండ్ పార్టీలోని కొంతమంది నేతల నుంచి వినిపిస్తోంది. థరూర్ నామినేషన్ ఉపసంహరించుకోవాలని కోరుతున్నారు. తాను నామినేషన్ వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదని శశిథరూర్ ఈ సందర్భంగా తేల్చి చెప్పారు. సవాళ్ల నుంచి తానెప్పుడూ వెనక్కి తగ్గనని, అధ్యక్ష ఎన్నికల్లో పోటీలో ఉండి తీరుతానంటూ స్పష్టంచేసారు. పోటీలో చివరివరకూ పోరాడతానంటూ వ్యాఖ్యానించారు. ఇది పార్టీలోని ఇద్దరు సహచరుల మధ్య జరుగుతున్న స్నేహపూర్వక పోటీ మాత్రమేనని ఆయన అన్నారు. తన జీవితంలో ఇప్పటి వరకూ సవాళ్ల నుంచి వెనక్కి తగ్గలేదని, ఇపుడు కూడా తగ్గే ప్రసక్తేలేదంటూ చెప్పారు. ఇది పోరాటం మాత్రమేనని ఇందులో చివరి వరకూ పోరాడతానని, అధ్యక్షపదవికి నేను పోటీలో ఉన్నానని, తగ్గనని, తగ్గాల్సిన అవసరం లేదని తన అధికారిక ట్విట్టర్‌లో ఒక విడియో పోస్టు చేసారు. నామినేషన్ల ఉపసంహారణకు చివరిరోజు శశిథరూర్ వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశం అయింది. ఈనెల 17న కాంగ్రెస్ అధ్యక్షపదవికి పోలింగ్ జరగనుంది. అదేరోజు ఫలితాలుప్రకటించనున్నారు. మల్లికార్జున ఖర్గేకు ఎక్కువమంది నేతలు మద్దతిస్తున్నారు. సోనియా అండదండలు కూడా ఆయనకే ఉన్నాయన్న చర్చ నడుస్తోంది.

## ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొన్నాకే ఎఎఫ్‌ఎస్‌పిఎ రద్దు

### ఎబివిపి నేతగా అసోంలో దెబ్బలు తిన్నా : హోంమంత్రి అమిత్‌షా



**గువాహటి, అక్టోబరు 8 :** ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొన్న తర్వాతే సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని (ఎఎఫ్‌ఎస్‌పిఎ) రద్దు చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు. శనివారం గువాహటిలో బిజెపి నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. 2019 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎఎఫ్‌ఎస్‌పిఎను రద్దు చేస్తామని ఆ పార్టీ నేత రాహుల్‌గాంధీ ప్రకటించారని అమిత్‌షా గుర్తు చేశారు. ఆ సమయంలో ఇదే అంశంపై తనని ప్రశ్నించినపుడు..ఈశాన్య రాష్ట్రాల్లో ప్రశాంతత నెలకొన్న తర్వాతే రద్దు చేస్తామని అప్పుడే చెప్పామని అమిత్‌షా అన్నారు. మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి పేరుతో 95 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో గువాహటిలో బిజెపి కార్యాలయాన్ని నిర్మించారు. దానిని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రి సర్బానందసోనోవాల్, ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మతో కలిసి అమిత్‌షా ప్రారంభించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అస్సాంలో దాదాపు 9వేలమంది ఆయుధాలను వదిలి జనజీవన స్రవంతిలో కలిశారని అమిత్‌షా గుర్తు చేశారు. 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఈశాన్య రాష్ట్రాలకు చేసిందేమీలేదని విమర్శించారు. అమిత్‌షా తాను విద్యార్థి సంఘం ఎబివిపి నేతగా ఉన్నపుడు అస్సాంలో తనకు ఎదురైన చేదు అనుభవం గురించి గుర్తు చేశారు. తాను ఎబివిపి నేతగా అస్సాంకు వచ్చినపుడు అప్పటి ముఖ్యమంత్రి హితేశ్వర్ సైకియా తమను తీవ్రంగా కొట్టించారని అమిత్‌షా తెలిపారు.

## బిజెపి బాబులూ.. 'బండి'ని అలా వదిలేయకండి

### సంజయ్ వ్యాఖ్యలపై మంత్రి కెటిఆర్ వ్యంగ్యాస్త్రాలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 8:** మునుగోడు ఉపఎన్నిక వేళ టిఆర్‌ఎస్, బిజెపి మధ్య మాటల యుద్ధం తారా స్థాయికి చేరింది. వ్యక్తిగత, రాజకీయ విమర్శలతో తగ్గేదేలే... అంటున్నారు. కెసిఆర్ ఫామ్‌హౌజ్‌లో క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కెటిఆర్ తనదైన శైలిలో స్పందించారు. సంజయ్‌ను (ఈ లవంగం గారిని) ఇలాగే వదిలెయ్యకండి బిజెపి బాబులు అంటూ ట్విట్టర్ వేదికగా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మతిలేని మాటలతో సమాజానికి ప్రమాదకరంగా తయారయ్యాడని పేర్కొన్నారు. పిచ్చి ముదిరి తొందరలో కరవడం కూడా మొదలు పెడతారేమో.. ఎర్రగడ్డలో ఆయన కోసం బెడ్ తయారుగా ఉందని ఎద్దేవా చేశారు. తొందరగా తీసుకెళ్లి వైద్యం చేయించుకోండి అని బిజెపి నేతలకు కెటిఆర్ సూచించారు.

**బోర్డులు గుజరాత్‌కు.. బోడిగుండులు తెలంగాణకా?**

కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఎప్పటికప్పుడు ట్విట్టర్ వేదికగా స్పందించే తెలంగాణ మంత్రి కెటిఆర్ మరోసారి కేంద్రం నిర్ణయంపై తనదైన శైలిలో స్పందించారు. గుజరాత్‌లో కొబ్బరి అభివృద్ధి బోర్డు ఏర్పాటుపై ట్వీట్ చేశారు. బోర్డులు, గుజరాత్‌కు... బోడి గుండులు తెలంగాణకా? అని వ్యంగ్యంగా విమర్శించారు. మోడీ గుండెల్లో గుజరాత్, తెలంగాణ గుండెల్లో గునపాలా? ఎన్నాళ్లీ దగా? ఇంకెన్నాళ్లీ మోసం? అంటూ ప్రశ్నలు సంధించారు.

## సిపిఎంఎల్ ప్రతిఘటన

## కేంద్ర కమిటీ కార్యదర్శిగా షేక్ షావలి

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు, లెనినిస్టు) ప్రతిఘటన కేంద్రకమిటీ కార్యదర్శిగా షేక్ షావలిని ఏకగ్రీవంగా నియమించుకున్నట్టు పార్టీ అధికార ప్రతినిధి కె ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 7న పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి కె జేమ్స్ గుండెపోటుతో మరణించారని.. ఆయన మృతికి తీవ్ర సంతాపం ప్రకటించారు. జేమ్స్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అక్టోబర్ 7, 8 తేదిల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన సభ్యులు సమావేశం జరుపుకోవడం జరిగిందని ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యుత్ పంపిణీ విభాగంలో ఆస్తుల విక్రయానికి మార్గదర్శకాలు

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** విద్యుత్ పంపిణీ విభాగంలో (ట్రాన్స్‌కో) ఉన్న ఆస్తుల విక్రయానికి సంబంధించి మార్గదర్శకాలు విడుదలయ్యాయి. ఈ మేరకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ తాజాగా ఈ మార్గదర్శకాలను విడుదల చేసి రాష్ట్రాలకు పంపించింది. విద్యుత్ పంపిణీ సంస్థలకు ఆధ్వర్యంలో ఉన్న ట్రాన్స్‌మిషన్ లైన్లు, సబ్ స్టేషన్లు, ట్రానన్స్‌ఫార్మర్లు వంటి ఆస్తులు, మౌలిక సదుపాయలను ఆపరేషన్ మేనేజ్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ తదితర రూపాల్లో ప్రైవేట్‌కు కట్టబెట్టేందుకు ఈ మార్గదర్శకాలు దోహదపడతాయని పేర్కొంది.

ఆయా రాష్ట్రాల్లో 66 కేవీ కంటే ఎక్కువ సామర్థ్యం కలిగిన దాదాపు 7.13 లక్షల కిలోమీటర్ల ట్రాన్స్‌మిషన్ నెట్ వర్క్ ఉందని, వీటిని ప్రైవేటుకు ఇచ్చే ఆలోచన చేయాలని సూచించింది. అంతేకాకుండా ఆస్తులను ప్రైవేటు పరం చేయడం వల్ల విద్యుత్ పంపిణీ సంస్థలకు సంబంధించిన వ్యవస్థలను మరింత మెరుగ్గా తీర్చిదిద్ద వచ్చని స్పష్టం చేసింది. ఆస్తులను విక్రయించడం ద్వారా వచ్చే సొమ్ముతో విద్యుత్ పంపిణీ సంస్థలు మెరుగైన మౌలిక సదుపాయలను వృద్ధి చేసుకునే వీలుంటుందని తెలిపింది. వీటితోపాటు, కొత్త సదుపాయాలను రూపొందించుకోవడానికి ఆస్తులను ప్రైవేటుకు కట్టబెట్టడం ఉత్తమమైన మార్గంగా మార్గదర్శకాల్లో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

అంతేకాకుండా ఇందువల్ల ఉద్యోగాలతో పాటుగా, వివిధ రూపాల్లో పరోక్షంగా కూడా ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని వివరించింది. అలాగే వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందుతాయని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ రంగంలోనిపవర్ గ్రిడ్ కార్పొరేషన్‌కు చెందిన పంపిణీ విభాగంలో కొన్ని ఆస్తులను ప్రైవేటుకు ఇవ్వడం ద్వారా గత ఏడాది ఒక్క మే నెలలోనే 7,700 కోట్ల రూపాయలను సమకూర్చుకున్నట్లు మార్గదర్శకాల్లో ఉదహరించింది.

## శివసేన గుర్తును నిలిపివేసిన ఎన్నికల సంఘం !

### ఉపఎన్నికలో థాకరే వర్గానికి షాక్

**ముంబయి, అక్టోబరు 8 :** శివసేన పార్టీ గుర్తు తమదంటే తమదేనని వైరివర్గాలు పట్టుబడుతుండటంతో పార్టీ 'విల్లు బాణం' గుర్తును స్తంభింపచేసినట్లు ఉత్తర్వులు జారీచేసింది. తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ పార్టీగుర్తు ఎవ్వరికీ చెందకుండా స్తంభింపచేసింది. ఏక్‌నాథ్‌షిండే శివసేన వర్గాన్ని విభజించి అధికారం చేపట్టిన తర్వాత థాకరే ఆధ్వర్యంలోని శివసేన, షిండే ఆధ్వర్యంలోని శివసేన ఎవరికివారే తమదే అసలైన శివసేన అని పార్టీ గుర్తు విల్లు బాణం తమకే చెందుతుందని పట్టుబడుతున్నాయి. చివరకు ఎన్నికలసంఘం వరకూవెళ్లింది. ఒకదశలో కోర్టుకుసైతం వెళ్లే ప్రయత్నాలు జరిగాయి. ఎన్నికల సంఘం ఉత్తర్వులతో రెండుగ్రూపులు ఇపుడు కొత్త పేర్లను ఎంచుకోవాల్సి ఉంటుంది. వీరికి విభిన్న గుర్తులు కూడా కేటాయిస్తారు.ఎన్నికల సంఘం వద్ద అందుబాటులో ఉన్న ఉచిత గుర్తుల నుంచి రెండువర్గాలు తమకు నచ్చినవాటిని ఎంపికచేసుకోవాల్సి ఉంటుంది. తాజాగా వెలువడిన ఉత్తర్వులు థాకరే వర్గానికి షాక్ ఇచ్చినట్లయింది. ఈ వర్గం ఇపుడు కొత్త గుర్తును, పార్టీపేరును కూడా ఎంచుకోవాల్సి ఉంటుంది. ముంబయిలోని అంధేరి తూర్పునియోజకవర్గ ఉప ఎన్నికల్లో కూడా కొత్త పేరు, గుర్తుపైనే పోటీచేయాల్సి ఉంటుంది. ఏక్‌నాథ్ షిండే గ్రూప్ అంధేరి తూర్పు ఉప ఎన్నికలో పోటీచేయడంలేదు. జూన్‌నెలలో శివసేనలో ఏర్పడిన గ్రూపులతో రెండువర్గాలుగా చీలిపోయాయి. షిండేవర్గం పైచేయి సాధించి బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. శివాజీ పార్కులో ఉద్ధవ్ థాకరే వర్గం నిర్వహించిన ర్యాలీలో షిండేను ద్రోహిగా పేర్కొన్నారు. అధికార దాహంతో పార్టీని తనవైపునకు తిప్పుకోవాలని బిజెపితో కలిసి కుట్రలు చేసాడని ఆరోపించారు. ఇరువర్గాల్లో ఎవ్వరికీ విల్లు బాణం గుర్తును కేటాయించ కుండా ఎన్నికల సంఘం తాత్కాలిక స్తంభన ఉత్తర్వులు జారీచేసింది.

## మిలాదున్ నబీ.. సిటీలో ట్రాఫిక్ ఆంక్షలు



నగర పోలీసు అధికారులతో జరిగిన విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కొత్వాల్ ఆనంద్. చిత్రంలో శాంతిభద్రతల ఇన్‌ఛార్జి, ఉపకొత్వాల్ విక్రంసింగ్ మాన్. సాయుధ బలగం హెడ్ క్వార్టర్స్ జాయింట్ సిపి కార్తికేయ

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా జంట నగరాలలో ఆదివారం నాడు ఆయా ప్రాంతాలలో జరగనున్న ర్యాలీలను పుర స్కరించుకుని ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. ఈ ఆంక్షలు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు వుంటాయి. పాతబస్తీతో పాటు పశ్చిమ, ఉత్తర, తూర్పు మండలాలలోని పలు ప్రాంతాలలో ముస్లిం సోదరులు ర్యాలీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుండగా ఈ సందర్భంగా ర్యాలీలు సాగే ప్రాంతాలలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు. మిలాద్ వున్నబి పురస్కరించుకుని సిటీ కొత్వాల్ ఆనంద్ శనివారం నాడు పాతబస్తీలోని పురాని హావేలిలో గల తన కార్యాలయంలో ముస్లిం మత పెద్దలతో సమావేశమయ్యారు. మిలాద్ వున్నబి సందర్భంగా పోలీసులు చేబట్టిన బందోబస్తు, ట్రాఫిక్ ఆంక్షల వివరాలను ఆయన వారికి వివరించారు. ఇదే సమయంలో ఈ వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. కాగా కొత్వాల్ వినతిని మత పెద్దలు స్వాగతిస్తూ ఈ వేడుకలు సాఫీగా సాగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన మరో కార్యక్రమంలో కొత్వాల్ ఆనంద్ సిటీ పోలీసు విభాగంలో ని అధికారులతో ఆదివారం నాటి మిలాద్ వున్నబిని పురస్కరించుకుని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మిలాద్ వున్నబి సందర్భంగా ర్యాలీలు జరిగే ప్రాంతాలలో అప్రమత్తంగా వుండాలని, ట్రాఫిక్ ఆంక్షలు సాగేచోట్ల వాహనదారులు ఇబ్బందులు పడకుండా చూడాలని ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్‌లో శాంతి భద్రతల ఇంఛార్జి ఉప కొత్వాల్ విక్రం సింగ్ మాన్, సాయుధ బలగం హెడ్ క్వార్టర్స్ జాయింట్ సిపి కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో విజృంభిస్తున్న లంపీ వైరస్

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** తెలంగాణలో లంపీ స్కిన్ వైరస్ విజృంభిస్తోంది. గత కొద్ది రోజులుగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పశువులపై ఈ వైరస్ వ్యాపిస్తుండటంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. తాజాగా నిర్మల్ జిల్లా భైంసా మండలంలో కొన్నిపశువుల మందల్లో లంపీ స్కిన్ వైరస్ లక్షణాలు వెలుగు చూశాయి. నిర్మల్ జిల్లాలో ఇప్పటి వరకూ దాదాపు 8 వేల పశువుల్లో వైరస్ లక్షణాలు కనిపించటంతో వాటికి గోట్‌ఫ్యాక్స్ వ్యాక్సిన్ ఇస్తున్నారు. గాద్వాల్ జిల్లాలో పలు పశువులకు లంపీ వైరస్ వ్యాపించింది. దీంతో ఇక్కడ సుమారు 40 వేల పశువులకు వ్యాన్సిన్లు వేశారు. సూర్యాపేట్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో లంపీ స్కిన్ లక్షణాలతో బాధపడుతున్నట్లు రైతులు పలువురు చెబుతున్నారు. ఈ విధంగా వివిధ జిల్లాలకు లంపీ స్కిన్ వైరస్ వ్యాపిస్తున్న నేపథ్యంలో మహారాష్ట్ర నుండి పశువులు సరిహద్దున ఉన్న తెలంగాణలోని నిర్మల్ జిల్లాకు దిగుమతి కాకుండా ఉండేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా బెల్తారోడా, అప్పారావుపేట్, కుభీర్, తానూర్ తదితర సరిహద్దులకు ఆయా రాష్ట్రాల నుండి పశువులు రాకుండా ఉండేందుకు ప్రత్యేకంగా చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. ఈ చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీ నిమిత్తం పశుసంవర్ధక శాఖ, పోలీసు శాఖ సిబ్బందిని ఉంచారు. అలాగే తెలంగాణ నుండి ఇతర మహారాష్ట్ర తదితర రాష్ట్రాల వైపునకు పశువులు వెళ్లనీయడం లేదు. ఈ విధంగా ఇరువైపులా పశువుల రవాణాను పూర్తిగా నిలిపివేశారు. అంతేకాకుండా పలు ప్రాంతాల్లో జరిగే పశువుల సంతలను సైతం బంద్ చేయించారు. నిర్మల్, ఖానా పూర్, భైంసా తదితర ప్రాంతాల్లో బీఫ్ మార్కెట్లపై కూడా ఆంక్షలు విధించారు. పశువుల సంతలను నిర్వహించవద్దని పంచాయతీలకు సూచించారు.

ఎనిమిది ఏళ్ల కిందట తెలంగాణాలో పవర్ సమస్య ఎలాఉందో ఒకసారి గుర్తు చేసుకోండని, ఇప్పుడు 24 గంటల విద్యుత్ వస్తుందని తెలిపారు. ఇవన్నీ దేశానికి రోల్‌మోడల్ లాంటి వని, రైతుబంధు స్ఫూర్తితో క్రిషి బంధుపశ్చిమ బెంగాల్, పిఎం కిసాన్ లాంటి పథకాలు రైతు బంధు స్ఫూర్తితో వివిధ రాష్ట్రాల్లో వచ్చాయని కెటిఆర్ అన్నారు. మోస్ట్ ఇన్ కాంపిటెంట్,ఇన్ ఎఫిషియంట్ ప్రధాన మంత్రిమోదీ అని,ఆయన ప్రధాన మంత్రి కాదు ప్రచార్‌మంత్రి అనివెద్దేవా చేశారు. ప్రెస్ మీట్ పెట్టడని,జనికీ బాత్ విన దని, మనకీ బాత్ మాత్రమే చెప్తాడని, బిల్డప్ తప్ప పనేం లేదన్నారు.దేశంలో వికాస్ ఎక్కడ తప్పిపోయిందని,అచ్చేదిన్ ఎయోగానే పతా నహీ అని, ఒక్క మనిషికే అచ్చేదిన్,దునియాలోనే ధనవంతుడు మోడీ అని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను లిబరేషన్ డే అయితే,ఆగస్టు 15 ఎందుకు లిబరేషన్ డే కాదు,విమోచనం ఎందుకు కాదని ప్రశ్నించారు. బ్రిటీష్ వాళ్లు చేసిన ఆరాచకాలను ఎర్రకోటమీద నుంచి మోడీ ఎందుకు ప్రశ్నించారని అడిగారు.బిజెపి సొంతంగా అధికారంలోకి రాటానికి 40ఏళ్ల పట్టిందని, కేంద్రంలో అధికారంలోకి రావడానికి మాకు ఇంత సమయం పట్టకపోవచ్చునని అధికారంలో పరమావధి కాదని,ప్రజలకు ఏం కావాలో అదే మా అజెండా అని కెటిఆర్ చెప్పారు. కెసిఆర్ తెలంగాణకు ప్రత్యామ్నాయ పడమని, మా పార్టీలో కంటెంట్,కటౌట్ ఉందని, మాకు విజయం దక్కుతుందని చెప్పారు. రాహుల్ గాంధీ భారత్ జోడో కాకుండా కాంగ్రెస్ జోడోయాత్ర చేయాలని చెప్పారు. తెలంగాణాలో ఉన్న పరిస్థితి,పథకాలు యాత్రలో రాహుల్‌కు తెలుస్తాయన్నారు. దేశంలో రాజకీయ శూన్యతఉందని, ప్రతిపక్షం లోఉన్న కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందన్నా రు. కాంగ్రెస్ అస్తిత్వ పోరాటాలు చేస్తోందని, వచ్చే ఎన్నికల వరకు కాంగ్రెస్ ఉంటుందన్న నమ్మకం లేదని, పార్టీ అగ్రనేత రాహుల్ గత ఎన్నికల్లో ఎంపీ స్థానంలో ఓడిపోయారని, ఆ పార్టీ గురించి మాట్లాడటమే వృధా అని పేర్కొన్నారు.

# ఇక దేశ రాజకీయాల్లోకి కెసిఆర్

**డా॥ వై. నాగేశ్వర్‌రావు**

తెలంగాణ రాష్ట్ర సమితి కనుమరుగైంది. దాని స్థానంలో భారత్ రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) వచ్చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జాతీయ రాజకీయాల్లో అడుగు పెట్టేందుకు టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్‌గా మార్చారు. కొత్తగా జాతీయ పార్టీ పెట్టకుండా కేవలం పేరు మార్పుతో ఎన్నికల గుర్తు కారు గుర్తును, గులాబీ రంగు జెండాను కోల్పోకుండా జాగ్రత్తలు పడ్డారు.. దేశ మంతా తెలంగాణ అభివృద్ధి మోడల్‌ను అమలు చేసేందుకు కేంద్రంలో పగ్గాలు చేపట్టాలనే లక్ష్యంతో ముందుకు కదిలారు. మొత్తంగా. తెలంగాణ ఉద్యమ కేతనం టిఆర్ఎస్ భారత్ రాష్ట్ర సమితిగా ఆవిర్భావమైంది. సబ్బండ వర్ణాల సంక్షేమమే అజెండాగా దేశంలో గుణాత్మక మార్పు దిశగా... దసరా పర్వదినాన తొలి అడుగు వేసింది. దేశ సేవకే బిఆర్ఎస్ అంకితం చేస్తామని బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. టిఆర్ఎస్ పేరు ను బిఆర్ఎస్‌గా మారుస్తూ చేసిన తీర్మానం కాపీపై దసరా పండుగ రోజు మధ్యాహ్నం 1.19 నిమిషాలకు సంతకం చేశారు. అంతకు ముందు ఆ తీర్మానం కాపీని సభ్యులందరికీ చదివి వినిపించారు. తీర్మానాన్ని టిఆర్ఎస్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ కీలక పరిణామంతో భారత రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం ప్రారంభమైందని చెప్పవచ్చు. ఒక ప్రాంతీయ పార్టీ నేరుగా జాతీయ పార్టీగా మార్పు చెందింది, తెలంగాణను ఏ విధంగా నేనే అభివృద్ధి చేసుకొన్నామో... అదే విధంగా దేశాన్ని బాగు చేసుకునేందుకు టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పరిణామం చెందింది. ఇక నుంచి బిఆర్ఎస్ పేరుతో జాతీయ స్థాయిలో కార్యక్రమాలు చేపట్టేందుకు కెసిఆర్ సన్నద్ధమయ్యారు. దేశ రాజకీయ రంగాన్ని ప్రభావితం చేసేందుకే జాతీయ పార్టీగా ముందడుగు వేస్తున్నామని, దేశ ప్రజల సమస్యల పరిష్కా రమే అజెండాగా జాతీయ జెండా పెట్టుకొన్నామని చెప్పారు. ములాయం సింగ్ యాదవ్ ఆరోగ్యం బాగా లేనందున అఖి లేశ్ యాదవ్ కెసిఆర్ వద్దకు రాలేకపోయారు. పార్టీ పేరు మార్పు కోసం టిఆర్ఎస్ అంతర్గత సమావేశం మాత్రమే నిర్వహించింది. ఈ సమావేశానికి కర్ణాటక మాజీ ముఖ్య మంత్రి కుమారస్వామి, ఆయన కుమారుడు, పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రత్యేక విమానంలో వచ్చారు.ఆయన సమావేశంలో బిఆర్ఎస్‌కు పూర్తి మద్దతు ఇచ్చారు. కర్ణాటకలో బిఆర్ఎస్‌తో కలిసి పోటీ చేస్తామని చెప్పారు. బిఆర్ఎస్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇంకా గుర్తించనందున, గుర్తింపు రాగానే బిఆర్ఎస్ పార్టీ లాంచింగ్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. జాతీయ పార్టీ ఏర్పాటు గురించి అనేక




చర్చలు చేశామని సిఎం కెసిఆర్ తెలిపారు. పేదరికం అనేది ఒక కులానికో, మతానికో పరిమితం కాలేదని,అగ్రవర్ణాల్లోనూ పేదలున్నారని చెప్పారు. వీరంతా పేదరికం కారణంగా అవకాశాలు కోల్పోతున్నారని చెప్పారు. స్థూలమైన విషయాల్లో మౌలిక మార్పు రాకుండా సామాజిక పరిస్థితుల్లో మార్పు సాధ్యం కాదన్నారు.'ఏ దేశమైనా...సమానమైన తాము నిత్యం అనుసరిస్తున్న సాధారణ పనివిధానం నుంచి బయట పడి వినూత్నంగా పనిచేస్తాయో.... సమాజాన్ని వినూత్నమైన పంథాలో నడిపిస్తాయో అటువంటి దేశాలు, సమూహాలు గుణాత్మకమైన మార్పును చూస్తాయని, మార్పు కోరుకోని సమాజాలు ఉండవని,అలాంటి సమాజాలు మారలేవని, ప్రజలను చైతన్య పరిచే సమాజాలే గొప్ప ఫలితాలను సాధిస్తాయని చెప్పారు.తెలంగాణ ముఖ్యమంత్రిగా తానే ఉంటానని, సిఎంగా ఉంటూనే దేశ మంతా పర్యటిస్తానని కెసిఆర్ స్పష్టత ఇచ్చారు. తెలంగాణ తన కార్యక్షేత్రమని, రాష్ట్రాన్ని వదిలపెట్టబోమని, దీని విషయంలోఎవరికి ఎలాంటి అనుమానాలు అవసరం లేదని అన్నారు. తెలంగాణ కోసం ఎట్లా అయితే కష్టపడి పనిచేసినమో...దేశం కోసం కూడా అట్లానే కష్టపడి పనిచేద్దామని పార్టీ శ్రేణులకు సిఎం కెసిఆర్ పిలుపునిచ్చారు.జాతీయ పార్టీ పెట్టాలని ఆషామాషీగా నిర్ణ యం తీసుకోలేదని, బలమైన పునాదుల మీద నుంచే ఈ నిర్ణయం తీసుకొన్నామని చెప్పారు. భారత దేశం రాష్ట్రాల సమాఖ్య. రాష్ట్రాలు,దేశం రెండు కలిసి అభివృద్ధి చెందితేనే సమగ్రాభివృద్ధి సాధ్యం. దేశ స్వాతంత్ర్యం కోసం ఆనాడు చేసిన త్యాగాలు చాలా వరకు ఫలితం లేకుండా పోయాయి. ప్రధానంగా రెండు వివక్షలు దేశాన్ని పట్టి పీడిస్తున్నాయి. ఒకటి లింగ వివక్ష అయితే. రెండోది కుల వివక్ష, లింగ వివక్ష వల్ల దేశంలో సగం జనాభాగా ఉన్న మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు కావడం లేదు. దీని వల్ల నష్టం జరుగుతున్నది. దేశజనాభాలో 20శాతం ఉన్న దళితులు కుల వివక్షను ఎదుర్కొంటుండటంతో వారు దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కాలేకపోతున్నారు.ఇటు మహిళా శక్తి, అటు దళిత శక్తి నిర్వీర్యం కావడం వల్ల అభివృద్ధి జరగటం లేదన్నారు. జాతీయ రాజకీయాల్లోకి వచ్చినందున మన మొట్ట మొదటి కార్యక్రమం రైతులకు సంబంధించిందేనని తెలిపారు. బిఆర్ఎస్‌కు అను బంధంగా త్వరలోనే రైతు విభాగాన్ని ఏర్పాటు చేసుకుంటామని వెల్లడించారు. మహారాష్ట్ర నుంచే కార్యక్రమం మొదలు పెడుతున్నామని, రైతు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు. ఈ సమావేశంలో కూర్చున్నవాళ్లంతా తెలంగాణ సాధించిన యోధులని, వీళ్లంతా ఇదే స్ఫూర్తితో దేశ సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమాన్ని ఏ విధంగా విజయ తీరాలకు తీసుకెళ్లామో... దేశాన్ని కూడా విజయాల వైపు నడిపించుకొందామని, తెలంగాణను ఏ విధంగా అభివృద్ధి చేసుకొన్నమో,దేశాన్ని కూడా అభివృద్ధి చేసుకొందామన్నారు. దేశంలో బిజెపికి,బిఆర్ఎస్‌కు మధ్యే పోటీ ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాగా, 2024 పార్లమెంట్ ఎన్నికలే బిఆర్ఎస్ లక్ష్యమని టిఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు.మహారాష్ట్ర,కర్ణాటకలో తమకు సానుకూల అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కర్ణాటకలో కుమార స్వామితో కలిసి పోటీ చేస్తామని ప్రకటించారు. మోదీ అండ్ కో వ్యూహాలన్నీ మాకు తెలుసునని, వ్యూహాలను ఎదుర్కొని వారి బాగోతాలు బయటపెడుతామన్నారు. మోదీ,వేట కుక్కల్లాగా ఈడీ,ఐటీ,సిబిఐని విపక్షాలపై దాడులకు ఉపయోగించుకుంటారని,తాము ఈడీ,సిబిఐ దాడులకు భయపడేది లేదని, మా మీద కూడా దాడులు జరుగుతాయని తెలుసునని చెప్పారు.బిఆర్ఎస్ ఏర్పడ్డాక ఏడాదిన్నరలో 28 రాష్ట్రాల్లో పోటీ చేస్తామని చెప్పట్లేదని, మాకు సమయం పడుతుందని చెబుతూ రెండు సీట్లు ఉన్న బిజెపి ఆలస్యంగానే కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. 2022 వరకు అందరికీ ఇండ్లు ఇస్తామని మోడీ చెప్పారని, కానీ ఆ హామీ నెరవేరలేదని, మోడీ మాత్రం రూ.435 కోట్లతో ఇళ్లు కట్టుకుంటున్నారని కెటిఆర్ ఆరోపించారు. జన్‌కీ బాత్ వినరని, మన్ కీ బాత్ మాత్రమే చెబుతారని ఎద్దేవా చేశారు. సాగు దండుగ కాదు, పండుగ అని నిరూపించిన వ్యక్తి కెసిఆర్ అని స్పష్టం చేశారు. 24 గంటలు ఉచితంగా విద్యుత్ ఇవ్వొచ్చని నిరూపించారని తెలిపారు. ఫ్లోరైడ్ సమస్యను మిషన్ భగీరథతో పరిష్కరించామని చెప్పారు. గోల్‌మాల్ గుజరాత్ మోడల్ చూసి ఎనిమిదేండ్లలో ఏం చేశారని ప్రశ్నించారు. గోల్‌మాల్ గుజరాత్ మోడల్‌ను ఎండగట్టడమే తమ వ్యూహం అని వివరించారు. బిజెపి ప్రభుత్వం ప్రతి రంగంలో విఫలమైందని, భారత్ రాష్ట్ర సమితి ద్వారా అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తామని స్పష్టం చేశారు. రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గిన రాష్ట్రం తెలంగాణ, ఈ మాట భారత ప్రభుత్వం పార్లమెంట్‌లో చెప్పిందని,. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో వెల్లడించిందని తెలిపారు. రైతులకు ఇంత అద్భుతమైన పథకాలు రైతుబంధు, రైతు బీమా, రైతు వేదికలు, రైతు సమితీలు ఎక్కడా లేవని తెలిపారు. ఈ పథకాలతో మన రైతులు పంజాబ్, హార్యానా రైతులతో తెలంగాణ రైతులు పోటీ పడుతున్నారని తెలిపారు. హరిత విప్లవంతో పంజాబ్, హార్యానా రైతులు దేశానికి అండగా ఉన్నారని,అలాంటి వారితో మన రైతులు పోటీ పడుతున్నారని తెలిపారు. ●

# 'రాజ' వ్యూహం!

బీహార్

**ఎ.వి.వి ప్రసాద్**

పికె కూడా పాదయాత్ర ప్రారంభించారు. 'ప్రశాంత్ కిశోర్ అనే నేను' అని చెప్పుకుంటున్న పికెకు రాజకీయ వ్యూహకర్తగా పేరుంది. కొందరు ఆయన్ని కింగ్ మేకర్‌గా కూడా భావిస్తూంటారు. ఆయన వ్యూహం రూపొందిస్తే ఎన్నికల్లో ఇక తిరుగు ఉండదనీ, సక్సెస్ ఖాయమనీ భావిస్తూంటారు.ఆయన వయసు 45సంవత్సరాలే గానీ, 60,70లు దాటిన నేతలకు కూడా మార్గదర్శనం చేస్తూంటారు. అటువంటి పికెకి హఠాత్తుగా తానూ పాదయాత్రలు చేయాలనే ఆలోచన రావడం, గత ఆదివారం (2 అక్టోబరు) గాంధీజయంతి రోజున శ్రీకారం చుట్టడం జరిగాయి. రాజకీయ వ్యూహాలు రచించడంలో ఆయన నైపుణ్యం మాటెలాఉన్నా, ప్రత్యక్ష రాజకీయాలలోకి దిగి ప్రజల ఓట్లు అడిగిన అనుభవం ఆయనకు ఇంకాలేదు. ఇప్పుడు చేస్తున్న పాదయాత్ర కూడా ప్రత్యక్ష రాజకీయాలలోకి రావడానికి కాదనీ, ప్రజల ఓట్ల కోసం తాను రోడ్లపై నడవడం లేదనీ అంటున్నారాయన. గత ఆదివారం పశ్చిమ చంపారణ్ ప్రాంతంలోని (బీహార్) భితిహర్వాగాంధీ ఆశ్రమం నుంచి పాదయాత్ర ప్రారంభించిన ఆయన 3,500 కిమీ నడక తన లక్ష్యంగా ఎంచుకున్నారు. ఈ సుదీర్ఘ యాత్ర ద్వారా ఆయన సాధించే లక్ష్యం ఏమిటి?ఓట్లు అడగడానికి కానప్పుడు ప్రజల మధ్యకు వెళ్లవలసిన అవసరం ఏమిటి? అనే సందేహం కలుగుతుంది.దానికి ఆయన చెప్పే సమాధానాలు వేరే ఉన్నాయి. కానీ ఆయన స్వరాష్ట్రమైన బీహార్‌లో మాత్రం వేరే గుసగుసలే వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న నితీష్‌కుమార్ ఒక స్థిరమైన విధానంతో లేకపోవడంతో ఆ అవకాశాన్ని తాను ఏదో విధంగా ఉపయోగించుకోవాలని పికె భావిస్తున్నారనీ, అందుకే ప్రజాస్పందన తెలుసుకోవడానికి పాదయాత్ర ప్రారంభించారనీ అంటున్నారు. అయితే నితీష్‌ను ఎదుర్కోగలసత్తా పికెకు ఉన్నదా? ఆయనకు స్వయంగా ఉన్న బలంఎంత? మద్దతిచ్చే వారి బలం ఎంత అన్నది ఈ సందర్భంగా ఆలోచించవలసిఉంది. పికెకు అటు ఉత్తరాది నేతలతోనేగాక, ఇటు దక్షిణాది లోని సిఎంలు జగన్, కెసిఆర్,మాజీ సిఎం కుమారస్వామి, యెడ్యూరప్పలతో మంచిస్నేహ సంబంధాలే ఉన్నాయి. వారందరికి కూడా ఆయన ఎంతో కొంత 'వ్యూహకర్త'గా వ్యవహరించిన సందర్భాలున్నాయి. అనేక బ్యాలట్ పోరుల్లో ఆరితేరిన నితీష్‌కుమార్‌కు వ్యూహకర్తగా వ్యవహరించడమేగాక జెడి (యు)కు ఉపాధ్యక్షుడుగా కూడా కొంతకాలం ఉన్నారు. నితీష్‌కు చాలా సన్నిహితుడైన ఆర్‌జెడి చీఫ్ లాలూ యాదవ్‌తో కూడా తర్వాత పికె సాన్నిహిత్యం పెరగడంతో తొలుత బీహార్ కింగ్ మేకర్‌గా పేరు తెచ్చుకున్నారు.



ప్రశాంత్ కిశోర్

2021లో తమిళనాడు ఎన్నికలకు ముందు డిఎంకె అధినేత స్టాలిన్ పికెకు వ్యూహరచనకోసం దాదాపు 400 కోట్ల రూపాయల ఫీజు చెల్లించినట్లుగా అప్పట్లో వినిపించింది.అంత భారీమొత్తం నిజమైనా, కాకపోయినా కనీసం అందులో సగమో, దానిలో సగమో ఇచ్చినా కూడా పికెకు అది భారీ మొత్తమే అవుతుంది. మరికొందరు సిఎంల నుంచి కూడా ఆయన ఇలాగే ఫీజులు వసూలు చేసినట్లు కూడా చెబుతూంటారు. బిజెపి, జెడి(యు), కాంగ్రెస్, ఆప్, వైఎస్సార్సీ,డిఎంకె, టిఎంసి ఇలా చాలా పెద్ద పార్టీలే ఆయన ఖాతాలో కనిపిస్తాయి. 2011లో మోడీకి ఎన్నికల వ్యూహాలు రూపొందించడంతో ప్రచారంలోకి వచ్చిన పికెను తర్వాత కాంగ్రెస్ కూడా చాలా ఉప యోగించుకొంది. తన రాజకీయ ఎదుగుదలకు ఈ పార్టీలన్నింటిని పికె కూడా బాగానే ఉపయోగించు కొన్నట్లుగా కనిపిస్తుంది. ప్రతిపార్టీ నుంచిఎంతో కొంత లబ్ధిపొందిన పికె కాంగ్రెస్ బలహీనతలను కనిపెట్టి ఆ పార్టీ ఉప నాయకత్వాన్నే చేజిక్కించుకోనేందుకు వల వేశారంటే ఆయన 'వ్యూహరచన' ఏ స్థాయిలో ఉంటుందో అర్థంచేసుకోవచ్చు. పికె ఎత్తుగడలను సకాలం లో గమనించిన కాంగ్రెస్ అధిష్టానం ఆయన్ని దూరం పెట్టింది గాని, లేకుంటే ఈపాటికి ఆయన ఆపార్టీ అధ్యక్షుడో,ఉపాధ్యక్షుడో అయి ఉండేవారనిపిస్తుంది. బిజెపికి రాష్ట్రస్థాయిలో కొంత ఉపయోగపడినా, జాతీయ స్థాయిలో పికెను దరిచేరనివ్వకపోవడంతో మిగిలిన ప్రాంతీయ పార్టీలకు చేరువ కావడానికి ప్రయత్నించి డిఎంకె నుంచి బాగా లబ్ధి పొందారు. తొలుత మమతా బెనర్జీ కూడా పికె వ్యూహాలకు ఆకర్షితురాలైనా, తర్వాత ఆయన వ్యూహాలకంటె తనకున్న ప్రజాదరణే ఎక్కువని భావించి ఆయన్ని పక్కకు తొలగించారుగాని లేకుంటే బెంగాల్‌లో కూడా కొన్ని పరగణాలను ఆయన తన ఖాతాలో వేసుకుని ఉండేవారు. అయితే ఉత్తరాదిలో తన ప్రభావం మసకబారుతున్నదని గ్రహించిన పికె దక్షిణాదిలో అడుగుమోపి వామనుడిలా విస్తరించడంతో చాలా పార్టీలు పికె మోజులో దొర్లిపోయాయి.కెసిఆర్ కూడా పికె వ్యూహాలకు చాలా ప్రాధాన్యం ఇచ్చారనీ, జగన్ ఇప్పటికి పికె సలహాలు తీసుకొంటూ ఉంటారనీ వినిపిస్తూంటుంది.ఇలాపార్టీల ఆదరణ బాగా సంపాదించిన పికె ఇప్పుడు ప్రజాదరణ కూడా సాధించడానికి పాదయాత్ర మొదలు పెట్టినట్లుగా కనిపిస్తుంది. ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా 'సరైన అభ్యర్థులు' ఉండాలనీ, వారిని ఎంపిక చేయడానికే తాను ఈయాత్ర జరుపుతున్నాననీఆయన చెబుతున్నారు. పార్టీలలో ఉన్న నాయకులుగాక ప్రజలలోఉన్న మంచివ్యక్తులను ఆయన ఎంపిక చేస్తారుట! అటువంటి వారి కోసమే తాను రోడ్డెక్కినట్లు ఆయన చెబుతున్నారు. అయితే పాదయాత్ర పూర్తయ్యేలోగా అటువంటి 'మంచి వ్యక్తులు' ఆయనకు ఎంతమంది దొరుకుతారో, అలాంటి వారిని ఎన్నికలకు పంపించి వారిచేత ఎటువంటి గెలుపుసాధిస్తారో,అసలు ఆయన వ్యూహమేమిటో ఇంకా తెలియవలసిఉంది. ఒక సమాంతర రాజకీయ వ్యవస్థ ఏదో నిర్మించడానికి ఆయన తహతహలాడుతున్నట్లు కనిపిస్తుంది గానీ, అది ఎంతవరకు సత్ఫలితాలిస్తుందో చూడాలి. ●

# రాజీతో బయటపడిన చైనా జెఫ్‌బెజోస్!

చైనా

**గన్ని మోహన్**

చైనాలో మీటూ ఉద్యమం పతాక స్థాయికి చేరినట్లే చేరి ఆపై నీరుగారుతోంది. ఎక్కువగా కోర్టుబయట పరిష్కారాలకే ఆసక్తి పెరుగుతోంది. ఎక్కువగా ప్రజాప్రతినిధుల పరంగాను, పారిశ్రామిక,వాణిజ్యవేత్తలపరంగానే ఈ కేసులు నమోదవుతున్నాయి. కోర్టు వరకూ వెళుతున్నాయి. అదే చైనాలో అయితే కఠినాతికఠినమైన శిక్షలు ఖచ్చితంగా అమలవుతాయి. అయినా కానీ ఇటీవల ఒక క్రీడాకారిణి కేసులో ఈ కఠిన చర్యలు కూడా నీరుగారిపోయాయి. కారణం ప్రభుత్వంలో అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిపైఈ ఆరోపణలు రావడమే. ఇపుడు చైనా జాతీయులకు సంబంధించి అమెరికా కోర్టులో నమోదయిన ఒక కేసు విచిత్రంగా కోర్టు బయటపరిష్కారానికి వచ్చింది. అంటే ఆ బాధిత యువతిపై ఒత్తిడి పెరగడమా? లేక వివిధ ప్రలోభాలకు లోనుచేసి నిందితుల తరపు ప్రతినిధులు ఆమెను రాజీకి మొగ్గుచూపించేలా ప్రభావితం చేయడమా అన్నదే ఇపుడు ప్రశ్నార్థకంగా మారింది. చివరి వరకూ పోరాడతానని స్పష్టంచేసిన ఒక 25 ఏళ్ల విద్యార్థిని చివరకు రాజీకి వచ్చిందంటే ఆమెపై ఖచ్చితంగా ఒత్తిడి పెరిగిందనే చెప్పుకోవాలి. ఆసక్తికరంగా మారిన ఈ అంశం ఇపుడు చైనాలోని సోషల్‌మీడియా వెబ్‌సైట్లలో పతాకస్థాయి కథనాలు, పోస్టులతో వెల్లువెత్తుతోంది. ఈవారంలో వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనపై చైనా రాజకీయ పక్షాల్లోకూడా భారీ ఎత్తున చర్చజరుగుతోంది. నిందితుడు 49 ఏళ్ల కోటీశ్వరుడు. ఆయనను చైనాలో చెనా జెఫ్‌బెజోస్ అని కూడా పిలుస్తారు. ఆయనే రిచర్డ్‌లియు. బాధితురాలిపేరులో కూడా మొదటి పదం లియూతోనే మొదలయింది. ఆమెను లైంగికంగా వేధించినట్లు రిచర్డ్‌పై అభియోగాలు నమోదయ్యాయి. ఉద్యోగిగా చేస్తున్న ఆమెను పార్టీకి ఆహ్వానించి బలవంతంగా మద్యం అతిగా సేవించేటట్లు ఒత్తిడిచేసి ఆపై అత్యాచారం చేసారని రిచర్డ్‌పై అభియోగాలున్నాయి. అంతేకాకుండా ఆమెను తనవెంటే అపార్టుమెంట్‌కు తీసుకెళ్లి మళ్లీ లైంగిక హింసకు పాల్పడినట్లు చైనా బెజోస్‌పై చేసిన ఆరోపణలను మిన్నెసోటాకోర్టు విచారణకు స్వీకరించడంతో మొత్తం వెలుగులోకి వచ్చింది.టెక్ ఉత్పత్తులు విక్రయించే చిన్నస్టాల్‌నుంచి ఆన్‌లైన్ రిటైల్‌స్థాయికి వెళ్లిన ఆయన ప్రముఖ వాణిజ్యవేత్తల్లో ఒకడిగా నిలిచారు. 2015లో ఆయన ఇంటర్నెట్‌లో ప్రముఖ వ్యక్తి జాంగ్‌జటియన్‌ను పెళ్లిచేసుకున్నాడు. చైనా మీడియా మాత్రం వారిద్దరూపరస్పరం ప్రేమగా ఉన్నట్లు వార్తల్లో చూపిస్తుంటారు. అయితే ఈకేసులో రిచర్డ్‌ను తప్పించేందుకు ఆయన కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే వ్యక్తిగా చూపించేందుకు



రిచర్డ్‌లియు

ఎక్కువ తాపత్రయం కనిపించిందని బాధిత యువతి మద్దతుదారులు ధ్వజమెత్తారు. వాస్తవానికి ఈకేసు చైనా బయట దేశంలో విచారణకు వచ్చింది. మిన్నెసోటా కోర్టులో బాధితురాలు పోరాటానికి నిర్ణయించుకుంది.ఇందుకు సంబంధించిన రికార్డులుకూడా ప్రజలకు అందుబాటులోకి రావడంతో మీడియా, ప్రజలు కూడా అనూహ్యరీతిలో ఈకేసు వివరాలుతెలుసుకునే ఛాన్స్ వచ్చింది. ఈకేసులో ఇరువర్గాలు కోర్టుబయట ఒప్పందానికి రావడం వెనుక బాధితురాలికి అమెరికా కోర్టులో న్యాయం జరిగే అవకాశాలు ఎక్కువ ఉండటమేనని తేలింది. ఆమె తనకు 50 వేల డాలర్లు అంటే రూ.40 లక్షలు చెల్లించాలని, ఇదికేవలం తన మానసిక ఒత్తిడికి పరిహారం మాత్రమేనని చేసిన ఆరోపణల్లో బలంఉందని కోర్టుసైతం విచారణకు స్వీకరించింది. దీనితో రిచర్డ్‌లియూకు కాలం మూడిందన్న వార్తలు చైనా, అమెరికాల్లో వెల్లువెత్తాయి. ఆమె కేసు నమోదు చేసిన కొన్నిరోజులకే పోలీస్ బాడాక్యామ్, నిఘా కెమేరాలనుంచి కొన్ని విడియోలు ఆన్‌లైన్‌లో హల్‌చల్ చేసాయి. రిచర్డ్‌తోకలిసి ఆ యువతి డిన్నర్‌కు వెళ్లడం,రెస్టారెంట్ బయట మాట్లాడుకోవడం, ఆమె అపార్టుమెంట్‌దగ్గర ఉన్నట్లు కనిపించింది. అయితే ఆమె మద్దతుదారులు మాత్రం విచారణను ప్రభావితం చేసేందుకే వీటిని లీక్‌చేసారని ఆరోపించారు. ఒకదశలో బాధితురాలికి గోల్డ్ డిగ్గర్ అని కూడా నిందారోపణలు ఎదురయ్యాయి. చైనాలో ఫెమినిస్టు ఉద్యమకారిణి లియాంగ్‌షోవెన్ మాట్లాడుతూ రాజీకి వచ్చిన సమాచారం తనకు సందేశం పంపించారని, చివరివరకూ పోరాడాలని భావించినా ఆమెకు చాలా కష్టాలు ఎదురయినట్లు భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. అయితే ఈకేసులో రాజీ జరిగినా చైనాలో న్యాయవ్యవస్థ పనిచేసే తీరుకు పూర్తివిరుద్ధంగా ఉంది. అత్యున్నతస్థాయి కేసులు కోర్టులోపల మాత్రమే జరుగుతాయి. ఆన్‌లైన్‌పోస్టులు, వ్యాఖ్యలు కూడా భారీగా సెన్సార్‌చేస్తారు. అదే ప్రస్తుతం ఈ కేసులో బాధితురాలికి చైనాలోకంటే అమెరికాలో గెలిచే అవకాశాలే ఎక్కువ ఉండటం వల్లనే రిచర్డ్‌లియూ రాజీమార్గంలో వచ్చి తన సమస్యను పరిష్కరించుకున్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు.ఈకేసువల్ల చైనాలో మీటూ ఉద్యమానికి సైతం విఘాతం కలిగినట్లయిందని కొందరు సోషల్‌మీడియాలో తమ అభిప్రాయాలతో హోరెత్తించారు. లైంగిక హింసకు గురైన బాధితులకు ఈకేసు విచారకరమయిన సంకేతం పంపించిందని కొందరు వ్యాఖ్యానించారు. మీటూ ఉద్యమం తర్వాత ఉద్యమకారులు వేధింపులకు గురవడం లేదా ఆచూకీ లేకుండా పోవడం కూడా జరిగాయి. ఈకేసుపై చైనాలో వచ్చిన సోషల్‌మీడియా పోస్టులు, విచాట్ ఖాతాలను చాలావరకూ బ్యాన్‌చేసారు. చైనా ప్రతిష్ట తగ్గకుండా అక్కడి పాలకులు చేసిన ప్రయత్నాలు ఒకటి. మొత్తంగా చూస్తే చైనాలోనే కాకుండా ప్రపంచదేశాల్లో ఎక్కడయినా లైంగిక వేధింపుల కేసులు కోర్టు బయటపరిష్కారానికి రాకుంటే బాధితులకు సత్వరన్యాయం అందటం అటుంచి ప్రాణహాని కూడా ఉంటుందనడానికి ఇలాంటి రాజీపరిష్కారాలే ప్రత్యక్ష నిదర్శనం అని చెప్పకతప్పదు. ●

# పెరిగిన ధరలను నియంత్రించే మార్గమేది?



రుద్రరాజు

ప్రపంచాన్ని గడగడలాడించిన కొవిడ్ మహమ్మారి గండం నుంచి తప్పించుకునేందుకు ప్రపంచంలోని వివిధ దేశాల ప్రభుత్వాలు పెద్దఎత్తున ప్యాకేజీలు ప్రకటించిన సంగతి మనందరికీ విదితమే. ఫలితంగా ఈ విపత్తు నుండి బయటపడి ఊపిరితీసుకుంటున్న సమయాన రష్యా,ఉక్రెయిన్ యుద్ధంతో పరిస్థితి మొదటికొచ్చింది. ఈ రెండింటి కారణంగా సరఫరా గొలుసులో అవాంతరాలు సంభవించి, ఆహార ధాన్యాలు, చమురు ధరలు విజృంభించాయి. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో ద్రవ్యోల్బణం విజృంభించింది. దీనివలన ప్రజల ఆదాయాలు గణనీయంగా పడిపోవడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా వృద్ధి మందగించిందని విభిన్న నివేదికలు చెబుతున్నాయి. 2022 మొదటి భాగంలో చాలా దేశాల్లో ద్రవ్యోల్బణం అత్యంత గరిష్టస్థాయికి చేరుకుంది. 1980 నుంచి ఇంత ద్రవ్యోల్బణం భారీగా పెరగడం ఇప్పుడేనని ఎకనామిక్ అవుట్‌లుక్ నివేదిక పేర్కొనడాన్ని బట్టి ధరల పెరుగుదల తీవ్రత మనకు తెలిసింది. ఈ నేపథ్యంలో దీనిని కట్టడి చేయడం కోసం అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు వడ్డీరేట్లు పెంచడం మొదలు పెట్టాయి. పరిస్థితి చక్కబడుతుంది అనే సమయంలో మాంద్యం అనే ముప్పు మళ్లీ తెరపైకి వచ్చింది. 2023 నాటికి ఈ మాంద్యం తీవ్రత పెరిగి ప్రపంచ దేశాలను చుట్టుముట్టనుందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు.ఈ మాంద్యం సామాన్యమైనదికాదని, అత్యంత ప్రమాదకరంగా, దీర్ఘకాలం పాటు ఉండబోతున్నదని ప్రముఖ ఆర్థికవేత్త, రోబిని పేర్కొన్నారు.అమెరికాలో ఈ ఏడాది చివరికల్లా ప్రారంభమయ్యే ఈ ఆర్థిక ఉత్పాతం వచ్చే 2023 సంవత్సరాంతం వరకు ప్రపంచ దేశాలను తీవ్రంగా కుదిపేస్తుందని రోబిని హెచ్చరించారు. ప్రస్తుత ఆర్థిక సంక్షోభ సమయంలో రోబిని చేసిన ఈ హెచ్చరిక ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆందోళన మొదలయింది. ఇంతకుముందు ఆర్థిక మాంద్యాల కంటే శరవేగంగా పడిపోతున్న ప్రస్తుత ప్రపంచ వృద్ధిరేటు మున్ముందు కూడా ఇలాగే కొనసాగితే ప్రపంచంలో అత్యధిక దేశాలు మాంద్యంలో కూరుకుపోవడంతోపాటు వినియోగదారుల విశ్వాసాన్ని కోల్పోవడం ఖాయం అనే హెచ్చరికలు కూడా వస్తున్నాయి. అయితే భారత్ మాత్రంగత మాంద్య ప్రభావాన్ని అధిగమించినట్లే ఇప్పుడు కూడా మాంద్య ప్రభావానికి దీటుగా నిలబడగలుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆర్థికవేత్తలు, ప్రపంచబ్యాంకు ఈ మాంద్యం ముప్పు ప్రపంచం అంతటా విస్తరిస్తోంది అని చెబుతూ ఉంటే భారత్‌కు మాత్రం ఢోకా లేదని మాంద్యం మనల్ని ఏమీ చేయలేదనే గత అనుభవాల రీత్యా చూస్తే ఇదిస్పష్టం అవుతుందని వాదించే వాళ్లు లేకపోలేదు.దాని ప్రకారంచూస్తే 2008లో కూడా భారత్ మాంద్యం ప్రభావానికి భారత్ గురైంది. అయితే అది తీవ్రమైన ప్రభావం చూపలేదనే చెప్పవచ్చు. దాని ప్రతికూలతలను అనతి కాలంలోనే సరిదిద్దుకోవడానికి ఆనాటి పరిస్థితులు అనుకూలించాయి. మాంద్యం ప్రభావం అన్ని దేశాలపై పడుతూ ఉండగా భారత్‌పై దాని ప్రభావం తక్కువ ఉంటుందని విశ్లేషకులు చెప్పడానికి గల కారణాలు పరిశీలిస్తే భారత్ అనేది చైనా శ్రీలంకల వలే ఎక్కువగా ఎగుమతుల మార్కెట్‌పై ఆధారపడిన దేశం కాదు. దేశీయ మార్కెట్‌పైనే ఎక్కువ ఆధారపడి ఉంది. ఈసమయంలో మాంద్యం కారణంగా క్షీణించినా దాని వలన మన వ్యవస్థపై పెద్దహాని కలుగకపోవచ్చు అనేది నిపుణుల అభిప్రాయం. అంతేకాదు ఈ మాంద్యం అనేది పరోక్షంగా భారత్‌కు సహకరించవచ్చు అనే అభిప్రాయాలు కూడా లేకపోలేదు.ఎందుకంటే మన దేశం ఎక్కువగా చమురు దిగుమతులపై ఆధారపడి ఉంది. మాంద్యం నేపథ్యంలో రానున్న కాలంలో ముడి చమురు ధర మరింత తగ్గిపోయే అవకాశంఉంది.అప్పుడు మనకు ముడి చమురు బాగా చౌకగా లభించే అవకాశాలు ఉంటాయి. ఇది మనకు అనుకూల ప్రభావం కావచ్చు. దీని వలన విలువైన విదేశీ మారకద్రవ్యం మనకు ఆదాఅవుతుంది.అనేది మరి కొందరివాదన. 2008లో భారత్ మాంద్యాన్ని ఎదుర్కోగలగడానికి దేశంలో గ్రామీణ ఆర్థికవ్యవస్థ మెరుగుగా ఉండటం, ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రాధాన్యత ఎక్కువగాఉండటం వలన ధీటుగా మాంద్యాన్ని ఎదుర్కోగలిగాం. అయితే నేడు మాంద్యం ఎదుర్కోవడానికి ప్రభుత్వం చూపించే కారణాలు పరిశీలిస్తే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ



లో అతిపెద్ద శక్తిగా భారత్ అవతరించబోతోందని ఆర్థికవేత్తలు చాలా కాలంగా అంచనా వేస్తున్నారు. అంతేకాదు 2025 నాటికి భారత ఆర్థిక వ్యవస్థను ఐదుట్రిలియన్ డాలర్లకువెళ్తుందని ప్రధాని కూడా ప్రకటించారు. ఈ దశలో ప్రస్తుతం తరుముకు వస్తున్న మాంద్యం వలన ప్రపంచ వృద్ధి గణనీయంగా తగ్గినా దాని ప్రభావం మనపై తీవ్రంగా ఉండదు అని ప్రభుత్వవాదన. ఈ అంశాలు దృష్టిలో ఉంచుకునే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చాలా దేశాలతో పోలిస్తే మన ఆర్థిక బేష్గుగా ఉందని, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో మనది కూడా ఒకటని మాంద్యం ప్రభావం మనపై ఉండదని భయపడవలసిన అవసరం లేదని చెప్పుకొస్తున్నారు. బ్లూంబెర్గ్ సర్వే కూడా భారత్ మాంద్యంలోకి వెళ్లేందుకు అవకాశాలు శూన్యమని పేర్కొన్నారు. అంతేకాదు ప్రపంచ ఆర్థికపర్యవేక్షణ సంస్థమెకెన్సీ సీఈవో భారత ఆర్థికవృద్ధిపై చేసిన వ్యాఖ్యలు కూడా భారత్ ఆర్థికప్రగతిపై మరోసారి ఆశల వెలుగులు నింపాయి. కేంద్రప్రభుత్వం చెబుతున్న గణాంకాల ప్రకారం మనదేశంలో జీఎస్టీ వసూళ్ల ద్వారా రికార్డు వృద్ధి కనిపిస్తోంది. నిరుద్యోగతి రేటు కొంతవరకూ తగ్గింది. ఈ సమయంలో ప్రతి దేశం ప్రపంచ మాంద్యం గురించి ఆందోళన చెందుతోంది. కానీ భారత్ మాత్రం అంత ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అంటున్నారు మరి కొందరు ఆర్థిక నిపుణులు. భారతదేశం డిజిటల్ చెల్లింపు వ్యవస్థ జీఎస్టీ, ఎమ్ఎస్ఎమ్ఇలకు అదనపు ప్రయోజనాలు అందించడంతోపాటు మార్కెట్‌లో నగదు ప్రవాహాన్ని ముందుగానే కొనసాగించేందుకు అనేక చర్యలు తీసుకున్నందున ప్రపంచ మాంద్యం ఈ దేశాన్ని తాకదని, ప్రపంచ ఆర్థిక సంక్షోభంలో ఉన్న ఈ సమయంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థపై బాబ్ చేసిన వ్యాఖ్యలు బలాన్ని చేకూర్చాయి. ఇవన్నీ ఇలా ఉంటే 2008లో మనదేశాన్ని కాపాడిన ప్రభుత్వరంగంలో ఉన్న బ్యాంకింగ్ రంగం బలహీన పడింది. కాదు కాదు బలహీన పరిచారు. బ్యాంకులు విలీనం, ప్రైవేటీకరణ పేరిట ప్రభుత్వ బ్యాంకింగ్ వ్యవస్థ పగ్గాలు ప్రైవేట్‌వ్యక్తుల చేతుల్లోకి వెళ్లినప్పుడు గతంలో వలే మాంద్యాన్ని ఎదుర్కొనే సామర్థ్యం నేటి బ్యాంకింగ్ వ్యవస్థకుఉందా అనేది నేటి ప్రధాన ప్రశ్న. ప్రభుత్వ అప్పులు గణనీయంగా పెరిగిపోయాయి. దీనితోపాటు మాంద్యం మనల్ని ఏమీ చేయలేదు అని ఆర్థికమంత్రి చెబుతున్న గణాంకాలన్నీసంఘటిత రంగానివే.సంఘటితరంగం వృద్ధి సాధిస్తున్న మాట వాస్తవమే. కానీ అసంఘటిత రంగంపరిస్థితి నానాటికీ క్షీణిస్తోంది. ఈ ప్రభావం త్వరలో సంఘటిత రంగంపైనా కనిపిస్తుంది. అప్పుడు మాంద్యం తీవ్రతను ఎదుర్కోవడం చిన్నవిషయం మాత్రం కాదు. మరొక దిశగా చూస్తే ఆనాడు ఉన్నంత బలంగా గ్రామీణ భారం నేడు లేదు అనేది వాస్తవం. గ్రామీణ, పట్టణ నిరుద్యోగం పెరిగిపోతుంది. జీఎస్టీ పరిధిలోనికి కొత్త పన్నులు తీసుకువచ్చి జీఎస్టీ ఆదాయం గణనీయంగా పెరిగింది అంటే ప్రజల కొనుగోలు శక్తి క్షీణించలేదు అని చెప్పిప్రభుత్వం ఘనంగా చెప్పుకోవడం ఎంత వరకు హేతుబద్ధం అనేది ఆలోచించుకోవాలి.మాంద్యం వేళ ప్రజలపై విధించే పన్నుల భారం తగ్గినప్పుడే కొనుగోలు శక్తి క్షీణించకుండా ఉంటుంది. అప్పుడు మాంద్యం ప్రభావం బలహీనపడుతుంది.అంటే ఈసమయంలో ప్రభుత్వ వ్యయం పెరగాలి. తక్షణ కర్తవ్యం వినియోగం తగ్గించడం కాకుండా ఉత్పత్తి పెంచే చర్యలు చేపడితేనే మాంద్యాన్ని అరికట్టగలం.సరఫరా గొలుసులో ఏర్పడిన అవాంతరాల కారణంగా ఏర్పడిన ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి సరఫరాలు పెంచాలి తప్ప వడ్డీరేట్లు పెంచడం పరిష్కారం కాదని గుర్తెరగాలి. ఇప్పటికే ప్రపంచ ఆర్థికవ్యవస్థ ప్రస్తుతం ఆందోళనకరంగా ఉంది. ముఖ్యంగా ప్రపంచంలోనే మూడు బలమైన ఆర్థిక వ్యవస్థలైన అమెరికా,చైనా, యూరోప్‌ల వృద్ధి నెమ్మదించడం ఆరంభమైందని ప్రపంచ బ్యాంకుపేర్కొంది.ఈక్లిష్ట పరిస్థితి నుంచి మనం బయటపడాలి అంటే ప్రభుత్వం విధిగా ద్రవ్య విధానపరమైన చర్యలుచేపట్టి డిమాండ్, వినియోగాన్ని పెంపొందించవలసిన అవసరం ఎంతైనాఉంది.ఈ సమయంలో ఏ రంగానికి ఖర్చు చేస్తున్నాం, ఎంత ఖర్చు చేస్తున్నాం అనే దానికన్నా ఖర్చు చేయడమేప్రధాన లక్ష్యంగా ప్రభుత్వాలు వ్యవహరించాలి. ప్రభుత్వ ప్రైవేట్‌రంగాలలో వినియోగాన్ని పెంచడంప్రధానం.అంటే వ్యయం పెంచడమే ప్రస్తుతం ఉన్న ఏకైక పరిష్కారం.ప్రభుత్వం చేసే ఈ వ్యయంలో కొంత భాగాన్ని పేదలకు నగదు రూపేణా బదిలీ చేయడం.మరికొంత భాగాన్నిమౌలిక సదుపాయాల అభివృద్ధిలో ప్రభుత్వ మూలధన వ్యయాలకు వినియోగించాలి.ఇంకొంత భాగాన్ని వస్తుసేవలపన్ను నష్టపరిహారాన్ని చెల్లించేందుకు బ్యాంకులకు మూలధనాన్ని సమకూర్చేందుకు వినియోగించాలి. దీనివలన తమకుసమకూరిన నిధులతో మరింత మందికి రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకులకు వెసులుబాటు లభిస్తుంది. ●

# ఒక్కరోజులో కరోనా కేసులు 2785, మృతులు 12

## దేశంలో మొత్తం బాధితులు 4,46,09,257

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2785 కేసులు నమోదయ్యాయి. 12 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,09,257కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,51,228 మంది కోలుకోగా 29,251మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,778కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.75 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,23,819కి చేరగా,79,73,154మంది వరకు కోలుకున్నారు. 1,48,355మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,11,797కి చేరింది.అందులో 67,34,120మంది కోలుకున్నారు.71,234మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,65,537కి చేరింది.అందులో 40,22,590మంది కోలుకున్నారు. 40,286మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,86,218కి చేరింది. అందులో 35,43,194మంది కోలుకున్నారు.38,047మంది మరణించారు.

# రూ.1500 కోట్ల విలువైన హెరాయిన్ పట్టివేత

## కేరళ తీరంలో 200 కిలోలు, గుజరాత్ తీరంలో 50 కిలోలు, ఆఫ్ఘన్ నుంచి పాకిస్థాన్ మీదుగా తరలించే యత్నం, పలువురు నిందితుల అరెస్ట్



**కొచ్చి:** భారత తీరప్రాంతంలోని రెండు చోట్ల భారీ మొత్తంలో మాదక ద్రవ్యాలను అధికారులు స్వాధీనం చేసు కున్నారు. తీర ప్రాంతాల్లో పలు విభాగాలకు చెందిన అధికారుల సంయుక్తంగా నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో రెండు ముఠాలను అరెస్ట్ చేసి వారి నుంచి పెద్ద మొత్తంలో హెరాయిన్‌ను స్వా ధీనం చేసుకున్నారు. అక్రమంగా భారత్‌తోపాటు శ్రీలంకకు వాటిని తరలిస్తుండగా తీరప్రాంత రక్షణ దళాలు అడ్డుకొని జప్తు చేశాయి. కేరళ, గుజరాత్ తీరాల్లో మొత్తమ్మీద 250 కిలోల హెరాయిన్‌ను జప్తు చేశాయి. దీని మొత్తం విలువ రూ.1500 కోట్లమేర ఉంటుందని అంచనా.

అఫ్ఘనిస్థాన్ నుంచి పాకిస్థాన్ మీదుగా 200 కిలోల హెరాయిన్‌ను భారత్, శ్రీలంకకు తరలించాలని డ్రగ్స్ ముఠా యత్నించింది. గురువారం భారత నావికాదళం, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌సిబి) నిర్వహించిన ఆపరేషన్‌లో భాగంగా ఇరాన్ నౌక నుంచి డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.1200 కోట్లు ఉంటుంది. ఈ సంఘటనలో ఆరుగురు ఇరాన్ జాతీయులను అరెస్ట్ చేశారు. హెరాయిన్‌ను మొదట పాక్ నుంచి బోట్‌లో తీసుకొచ్చి, ఆ తర్వాత దానిని ఇరాన్‌కు చెందిన నౌకలోకి మార్చినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఆ తర్వాత దానిని శ్రీలంక నౌకలోకి మార్చేందుకు యత్నిస్తుండగా భారత సముద్ర జలాల్లో మన నావికాదళం గుర్తించి పట్టుకుంది. ఈ ఘటనలో శ్రీలంక నౌక తప్పించుకుపోయింది. కేరళలోని కొచ్చి తీరంలో ఈ సంఘటన జరిగింది.

గుజరాత్ ఉగ్రవాద నిరోధక బృందం, తీర రక్షణ దళాలు సంయుక్తంగా నిర్వహించిన మరో ఆపరేషన్‌లో అరేబియా సముద్ర తీరంలో పాక్ బోట్ నుంచి రూ.360 కోట్ల విలువైన 50 కిలోల హెరాయిన్‌ను అధికారులు జప్తు చేశారు. ఈ ఘటనలో ఆరుగురిని అరెస్ట్ చేసి దర్యాప్తు కోసం జఖావు పోర్టుకు తరలించారు. ఈ ఆపరేషన్ శుక్రవారం అర్ధరాత్రి నిర్వహించారు.

# విద్యార్థుల్లో టాపర్లకు హెలికాప్టర్ విహారం


## అవకాశం కల్పించిన ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం



**రాయ్‌పూర్ :** ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెలికాప్టర్‌లో ప్రయాణింపజే స్తామంటూ ఇచ్చిన హామీని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నిలబెట్టుకుంది. 10,12 తరగతుల్లో టాపర్లుగా నిలిచిన వారిని గగన విహారం చేయించింది. దీంతో, విద్యార్థుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. తొలిసారి గాల్లో ప్రయాణించడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని విద్యార్థులు తెలిపారు. 10,12 తరగతుల్లో రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిల్లో ర్యాంకులు సాధించినవారిని హెలికాప్టర్‌లో తిప్పుతామని మే నెలలో సిఎం భూపేశ్ బఘేల్ హామీ ఇచ్చారు. విద్యార్థుల్ని చదువుల్లో ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరణ ఇచ్చారు. గగన విహారం చేయాలని ఎవరైనా అనుకోవడం సహజం. విద్యార్థులు మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు వెళ్లేందుకు ఇలాంటి రైడ్స్ ఉపయో గపడ్తాయని భావిస్తున్నట్లు బఘేల్ గతంలో అన్నారు. తాజాగా మరోసారి బఘేల్ ట్విట్టర్ ద్వారా స్పందించారు. పిల్లలు చూడండి ఎంత ఆనందంగా ఉన్నారో..10,12 తరగతుల పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినవారిని హెలికాప్టర్‌లో తిప్పుతామని ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నాం. 125మంది విద్యా ర్థులు ఈ హెలికాప్టర్ రైడ్‌ను ఆస్వాదిస్తారు అంటూ బఘేల్ ట్వీట్ చేశారు.

# వెపన్ సిస్టమ్ బ్రాంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం: వెల్లడించిన చీఫ్ మార్షల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** ఛండీఘర్ సుఖ్న కాంప్లెక్స్‌లో ఎయిర్ ఫోర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఎయిర్‌ఫోర్స్ స్థాపించి 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం ఎయిర్ ఫోర్స్ ఈ వేడుకలను అట్టహాసంగా నిర్వహించింది. ఈ వేడుకలను ఎయిర్ ఫోర్స్ చీఫ్ మార్షల్ వివేక్ రామ్ చౌదరీ కూడా హాజరయ్యారు. అయితే ఎయిర్‌ఫోర్స్ చరిత్రలో ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో కాకుండా వేరే ప్రదేశంలో ఈ వేడుకలు జరుగుతున్నాయి. ఈ వేడుకల సందర్భంగా ప్రసంగించిన చీఫ్ మార్షల్ ఎయిర్ ఫోర్స్ అధికారులకు గుడ్ న్యూస్ చెప్పారు. మన పూర్వీకుల కృషి, పట్టుదలతో గర్వించదగిన వారసత్వాన్ని ఎయిర్‌ఫోర్స్ పొందింది. ఈ వేడుకల కోర్స్‌ను ప్రారంభించిన అనుభవజ్ఞుల సహకారాన్ని గుర్తించాలి. ఇప్పుడు ఎయిర్‌ఫోర్స్ శతాబ్ది దశాబ్దంలోకి అడుగు పెట్టాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ చరిత్రాత్మక వేడుకల సందర్భంగా నేను మరో విషయం వెల్లడించాలని భావిస్తున్నాను. ఐఎఫ్ అధికారుల కోసం వెపన్ సిస్టమ్ బ్రాంచ్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది అని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈ బ్రాంచ్ ఏర్పాటు ద్వారా ఫ్లయింగ్ ట్రైనింగ్ వ్యయం తగ్గుతుందని, తద్వారా ఎయిర్ ఫోర్స్‌కు రూ.3,400 కోట్ల లాభం చేకూరుతుందని తెలిపారు. దాంతో పాటుగా డిసెంబర్ నెలలో దాదాపు 3వేల మంది అగ్నివీరులు ప్రాథమిక శిక్షణ కోసం రానున్నారని, వచ్చే యేడాది నుంచి ఎయిర్ ఫోర్స్‌లోకి మహిళా అగ్నివీర్స్ కూడా చేరనున్నారని అన్నారు.



# సల్మాన్‌ను చంపడానికి ప్లాన్ చేస్తోన్న ఇరువురు అరెస్ట్

**ముంబై, అక్టోబరు 8:** బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ హిట్ లిస్ట్‌లో ఉన్నాడు. సల్మాన్‌ను చంపడమే తమ లక్షమని కొంతమంది గ్యాంగ్‌స్టర్లు ప్రకటిస్తున్నారు. ఇప్పటికే ఇటువంటి వార్తలు వినిపించగా, తాజాగా సల్మాన్ ఖాన్ చంపడానికి కొంత మంది తీవ్రవాదులు రెడీ అయ్యారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్త అందరినీ కలవరపెడుతోంది. వాస్తవానికి మే 9న మొహాలీలోని పంజాబ్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌పై ఆర్‌పిజి దాడికి సంబంధించి ఢిల్లీ పోలీసులు కొంతమంది తీవ్రవాద నిందితులను అరెస్టు చేశారు. సల్మాన్ ఖాన్‌ను చంపే పనిని ఈ ఉగ్రవాదులకు అప్పగించినట్లు పోలీసులు చెబుతున్నారు. నివేదికల ప్రకారం, అర్ష్‌దీప్ అనే పేరుమోసిన షూటర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో పాటు ఓ మైనర్‌ని కూడా అరెస్టు చేశారు. సిద్ధూ మూసేవాలా హత్య కేసుకు బాధ్యత వహించిన గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్, సల్మాన్ ఖాన్‌ను అంతమొందించడానికి ఒక మైనర్‌కు టాస్క్ ఇచ్చాడని, తర్వాత ఈ పనిని ఆ మైనర్ నుంచి అమృత్‌సర్‌లో రాణా కండోల్వాలియాకు కాంట్రాక్ట్ ఇచ్చాడని పోలీసులు చెబుతున్నారు. మే 9న మొహాలీలోనిపంజాబ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌పై ఆర్‌పిజి దాడికి సంబంధించి మైనర్ సహా ఇద్దరు ఉగ్రవాద నిందితులను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన నిందితులు తమ విచారణలో నటుడు సల్మాన్‌ఖాన్‌ను చంపడానికి ప్లాన్ చేస్తున్నామని చెప్పారని పోలీసులు తెలిపారు. ఆర్‌పిజి దాడిలో పాల్గొన్న మైనర్ ఈ సంఘటన సూత్రధారుల్లో ఒకడని, అతను ఉత్తరప్రదేశ్‌లోని ఫైజాబాద్ నివాసి అని తెలుస్తోంది.

# రష్యాతో క్రిమియాను కలిపే కెర్చ్ వంతెనపై భారీ పేలుడు

- ఉక్రెయిన్ సైన్యంపై అనుమానాలు
- రష్యా సైన్యానికి కీలకమైన సరఫరా చైన్‌కు విఘాతం
- రష్యా తీవ్ర ప్రతీకార చర్యకు దిగే అవకాశం?



**మాస్కో:** రష్యాతో క్రిమియాను కలిపే కెర్చ్ రోడ్డు, రైలు వంతెనపై శనివారం ఉదయం భారీ పేలుడు జరిగింది. వంతెనపై ట్రక్కు బాంబు పేలడంతో అటుగా వెళ్తోన్న చమురు ట్యాంకర్ల రైలుకు మంటలు అంటుకొని భారీ అగ్ని ప్రమాదం సంభవించిందని రష్యా తెలిపింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందినట్లు రష్యా ప్రకటించింది. ప్రమాదం కారణంగా వంతెనపై భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. మంటల తీవ్రతకు వంతెనపై కొంతభాగం కూలి సముద్రంలో పడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ ఘటనకు గల కారణాలను రష్యా అధికారులు ఇంకా వెల్లడించలేదు. అయితే, ఇది ఉక్రెయిన్ జరిపిన ప్రతీకార దాడిగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ తన 70వ పుట్టినరోజును జరుపుకున్న మరుసటి రోజే ఈ ఘటన జరగడం గమనార్హం. తాజా ఘటనతో రష్యా, ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధం ఏ రూపంలోకి మారుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇప్పుడు బాంబు పేలుడు జరిగిన ప్రాంతం రష్యాకు ఎంతో కీలకమైనది. ఈ మార్గం ద్వారానే తమ సైన్యాన్ని, ఆయుధాలను ఉక్రెయిన్‌పై యుద్ధానికి రష్యా పంపుతోంది. ఈ ప్రాంతం క్రిమియాలో ఉంది. క్రిమియాను 2014లోనే రష్యా స్వాధీనం చేసుకుంది. అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన నల్ల సముద్రంపై ఆధిపత్యానికి రష్యా ఎప్పటి నుంచో ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే క్రిమియాను రష్యా ఆక్రమించుకుంది. ఆ తర్వాత తమ దేశంతో క్రిమియాకు లింక్ ఏర్పర్చడం కోసం 2018లో 3 బిలియన్ డాలర్లతో కెర్చ్ జలసంధిపై రోడ్డు, రైలు వంతెనను రష్యా నిర్మించింది. అప్పట్లో పుతిన్ స్వయంగా దీనిపై ట్రక్కు నడిపించారు. అజోవ్ సముద్రాన్నీ, నల్ల సముద్రాన్నీ కెర్చ్ జలసంధి కలుపుతుంది.

కెర్చ్ వంతెనపై పేలుడు జరిపింది ఉక్రెయినే అని క్రిమియా అధికారి ఒకరు ఆరోపించారు. తమ లక్ష్యాల్లో ఈ వంతెన ఉన్నదని ఇటీవల ఉక్రెయిన్ మిలిటరీ కమాండర్ ఒకరు చెప్పారు కూడా. రష్యా తమ దళాలను తరలించకుండా చేయాలంటే దానిపై దాడి జరపాల్సిందేనని ఆ కమాండర్ అన్నారు. ఈ వంతెనను ధ్వంసం చేయాలని ఉక్రెయిన్ ఎప్పటినుంచో ప్రయత్నిస్తోంది. రష్యా ఊహించనిరీతిలో ఉక్రెయిన్ ఈ ఆకస్మిక చర్యకు పాల్పడినట్లు నిపుణులు భావిస్తున్నారు. అయితే, ఇలాంటి చర్యకు ఉక్రెయిన్ దిగితే ప్రతిచర్య తీవ్రంగా ఉంటుందని రష్యా గతంలోనే హెచ్చరించింది. తాజా ఘటనతో రష్యా ఏస్థాయిలో ఉక్రెయిన్‌పై విరుచుకుపడుతుందోనని అంతర్జాతీయ పరిశీలకులు గమనిస్తున్నారు. మరోవైపు ఈ పేలుడు తమ పనే అన్నట్లుగా ఉక్రెయిన్ పరోక్ష వ్యాఖ్యలు చేస్తోంది. క్రిమియాను ఆక్రమించి, మాస్కో అక్రమంగా నిర్మించిన వంతెన ఇప్పుడు మంటల్లో కాలిపోయిందని ఉక్రెయిన్ వ్యాఖ్యానించింది. ఇది కేవలం ఆరంభం మాత్రమే అంటూ రష్యాను ఉక్రెయిన్ హెచ్చరించింది.

# నాపై తప్పుడు ప్రచారానికి బిజెపి వేలకోట్ల వ్యయం

## భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీ



**తుముకూరు,(కర్ణాటక),అక్టోబరు 8:** తనపై తప్పుడు ప్రచారంకోసం బిజెపి వేలాదికోట్లు ఖర్చుచేస్తోందని, తనపై ప్రజల్లో విశ్వాసం తగ్గించాలన్న ఏకైక లక్ష్యంతో బిజెపి వేలాదికోట్లు ఖర్చుచేస్తోందని పేర్కొన్నారు. తురువేకేరే పట్టణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను నిరంతరం కొన్ని సిద్ధాంతాలపైనే కొనసాగానని, అవి బహుశా బిజెపికి నచ్చవని ఆర్‌ఎస్‌ఎస్ బిజెపి ఇతర అనుబంధ సంస్థలకు ఆ సిద్ధాంతాలు నచ్చకపోవచ్చని ఆయన అన్నారు. అందువల్లనే తనను అపనమ్మకస్తునిగా తీర్చిదిద్దేందుకు బిజెపి వేలకోట్లు ఖర్చుచేస్తోందని అన్నారు. తాను నిజాయితీపరుడిని కాదని, చిత్తశుద్ధిలేదని, తప్పుడు విధానాలున్నాయన్న అవాస్తవాలతో తనను చెడు నేతగా తీర్చిదిద్దే బాధ్యతలు బిజెపి చేపట్టిందని ఆయన ఆరోపించారు. ఇదిలాగే కొనసాగుతుందని, ఎందుకంటే తనపై తప్పుడు ప్రచారంచేసేది సంపన్న యంత్రాంగమని, తన నమ్మకాలు, వాస్తవాలు వేరుగా ఉంటాయని, ప్రజలు తానేమి చేసేది, తానెలా వ్యవహరించేదీ గమనిస్తున్నారని రాహుల్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీకి ప్రజలకు మధ్య అంతరం పెరుగుతోందని, పార్టీపరంగా ఈ అంతరంనిర్మూలించి ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకే భారత్ జోడో యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

భారత్‌ను సమిష్టిగా తీర్చిదిద్ది సమైక్యంగా ఉంచేందుకే ఈ జోడో యాత్ర కొనసాగుతున్నదన్నారు. 2024 ఎన్నికల కోసం కాదని, ముందు దేశాన్ని విద్వేషం, విభజన తీరునుంచి పరిరక్షించేందుకు ఈజోడో యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జోడోయాత్ర ముందు హింస, విద్వేషం, మతపరమైన విభజనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దేశంలో ప్రస్తుతం ధరలపెరుగుదల కొనసాగుతోందని, నిరుద్యోగ భూతం మరింత ఆవహిస్తోందని ఆయన ఆరోపించారు. ఇదంతా బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వ అచేతనం వల్లనే ఏర్పడిందని రాహుల్ దుయ్యబట్టారు.

# సిబిఐ తర్వాత ఇప్పుడు ఇడి వస్తుంది!

## తల్లిదండ్రులపై సిబిఐ ఛార్జిషీట్ పట్ల తేజస్వి విమర్శలు



**పాట్నా, అక్టోబరు 8:** ఇప్పటివరకూ సిబిఐ కేసులు నమోదుచేసి దర్యాప్తుచేసిందని, ఇకపై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రావచ్చని బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వియాదవ్‌పేర్కొన్నారు. తన తల్లితండ్రులు రబ్రిదేవి, లాలూప్రసాద్‌యాదవ్‌లపై సిబిఐ తాజా ఛార్జిషీటు దాఖలుచేసిందని రాష్ట్రంలో బిజెపి అధికారంకోల్పోవడంపై ఆర్జేడీయే కారణమన్న కుట్రతో బిజెపి చేస్తున్న దురాగతాలే తన తల్లితండ్రులపై కేసులని ఆర్జెడినేత దుయ్యబట్టారు. తన తల్లి తండ్రులపై ఇప్పటికే అనేక కేంద్ర దర్యాప్తుసంస్థలు విచారణచేపట్టాయని, తన నివాసంలోనే ఈ ఏజెన్సీలు ఆఫీసులు ప్రారంభించాయని పేర్కొన్న తేజస్వి ఇక త్వరలోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కూడా రావచ్చని ఎద్దేవాచేసారు. రాష్ట్రంలో బిజెపి అధికారం కోల్పోవడానికి తమతో ఉన్న సమస్యలేకారణమని అలాగే మహాఘటబంధన్‌కు వ్యతిరేకంగా తామేమీ చేయలేమని బిజెపికి కూడా తెలుసని అన్నారు. అందువల్లనే ఇపుడు దర్యాప్తుసంస్థలను ఉపయోగించి మళ్లీ విజృంభిస్తోందని తేజస్వి అన్నారు. సిబిఐ మాజీ సిఎంలు లాలూప్రసాద్, రబ్రీదేవి, మరో 14 మందిపై ఉపాధికి భూమి అన్న కుంభకోణంపై ఛార్జిషీటును దాఖలుచేసింది. లాలూ రైల్వేమంత్రిగాపనిచేసిన సమయంలో భారీ కుంభకోణాలకు పాల్పడ్డారని సిబిఐ అభియోగాలునమోదుచేసింది. సిబిఐ చర్యలు ఇప్పటివరకూ కొనసాగాయని ఇకముందు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వస్తుందని ఆయనజోస్యంచెప్పారర. ఆర్జెడి ఎమ్మెల్యేపై అనర్హతవేటు, బిజెపి ఎమ్మెల్యే మృతితో ఖాళీ అయిన రెండుస్థానాల్లోను తామే గెలుస్తామని ఆయన ప్రకటించారు. వచ్చేవారంలోనే ఆర్జేడీ జాతీయ కార్యవర్గసమావేశాలు జరుగుతున్నాయని తాను కూడా హాజరవుతానన్నారు. ఈ సమా వేశాల్లోనే ఆర్జెడి అధినేతగా లాలూప్రసాద్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటామని ఆయన తెలిపారు. పార్టీపై అసమ్మతి వ్యాఖ్యలుచేసిన జగన్నాథ్‌సింగ్ ఈ సమావేశానికి హాజరవుతారా అన్న ప్రశ్నలకు అది ఆయన నిర్ణయమని వస్తారా లేదా అన్నది ఆయనే నిర్ధారించుకుంటారన్నారు.

# మంటల్లో బస్సు దగ్ధం, పలువురు దుర్మరణం

**ముంబై, అక్టోబరు 8:** మహారాష్ట్రలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని పోలీసులు సమీప ఆసుపత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండడం వల్ల మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఈ ఘటన పట్ల మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సుమారు 32 మంది ప్రయాణికులతో శుక్రవారం రాత్రి నాసిక్ నుంచి ఔరంగాబాద్‌కు బయలు దేరిన బస్సు, శనివారం తెల్లవారు జామున 5.15 గంటలకు ప్రమాదానికి గురైంది. వేగంగా వెళ్తున్న బస్సు ముందువెళ్తున్న ట్రక్కును ఢీకొట్టింది. ఆ వెంటనే బస్సులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా ఎగసిపడిన మంటల నుంచి తప్పించుకునేందుకు ప్రయాణికులు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. 12 మంది మంటలకు ఆహుతి కాగా, మిగిలిన వారు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం తన ఇంటి సమీపం లోనే జరిగిందని, ఈ ఘటనతో ట్రాఫిక్ జామ్ ఏర్పడిందని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపాడు. ఆ వెంటనే బస్సులో మంటలు అంటుకుని అందు లోని ప్రయాణికులు మరణించారని పేర్కొన్నారు. ప్రమాదాన్ని తాము ప్రత్యక్షంగా చూసినప్పటికీ ఏమీ చేయలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ తర్వాత సమాచారం అందుకుని పోలీ సులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నట్లు చెప్పాడు. ఈ ప్రమాదంపై మహా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తీవ్ర దిగ్భ్రాం తిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు అయ్యే చికిత్స ఖర్చులు భరిస్తా మని మంత్రి దాదా భుసే పేర్కొన్నారు. అలాగే ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా స్పందించారు. మృతుల కుటుంబాలకు పిఎం ఎన్‌ఆర్‌ఎఫ్ కింద రూ.2 లక్షల చొప్పున పరిహారం అందించనున్నట్లు ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు.

# వడోదరలో ఆప్ బ్యానర్లు చించి వేసిన బిజెపి

## ఎన్నికల ర్యాలీ తరుణంలో గుజరాత్‌లో ఉద్రిక్తతలు

**వదోదర, అక్టోబరు 8:** ఎన్నికలకు సిద్ధం అవుతున్న గుజరాత్‌లో ఆమ్ ఆద్మీపార్టీ ఏర్పాటుచేసిన బ్యానర్లను బిజెపి మద్దతుదారులు చించివేసిన సంఘటన ఉద్రిక్తతలకు తావిచ్చింది. ఆప్ మంత్రి ఢిల్లీలో హిందూ వ్యతిరేక సెంటిమెంట్‌ను రెచ్చగొడుతున్నారన్న ఆరోపణలతో బిజెపి మద్దతుదారులు గుజరాత్‌లో తీవ్రనిరసనలు తెలిపారు. వదోదరలో పంజాబ్ సిఎం భగవంత్‌మాన్‌తోపాటు ఆప్ అధినేత కేజ్రీవాల్ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వేలాడదీసిన బ్యానర్లను బిజెపి మద్దతుదారులు చించివేసారు. బిజెపి హిందూ దేవుళ్లను కూడా అవమానిస్తోందని, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ హిందూ మతంలోని కొన్ని ఉదాహరణలతో చెప్పడంతో బిజెపి మద్దతుదారులు ఆగ్రహించారు. తిరంగా ర్యాలీకి మూడుగంటలముందే కేజ్రీవాల్ చేసిన ఈ వ్యాఖ్యలకు అగ్రమం వ్యక్తంచేసిన బిజెపి మద్దతుదారులు బ్యానర్లను చించివేసి దగ్ధంచేసారు. కేజ్రీవాల్ తన వ్యాఖ్యల్లో మన శతృవులందరూ కంసుడు వంటి రాక్షసులేనని, రాక్షసత్వంతో ఉన్న తన కంసమామను కృష్ణుడు సంహరించేందుకు సహకరించాడని, అలాగే తానుసైతంకృష్ణజన్మాష్టమిరోజున పుట్టానని వ్యాఖ్యలుచేసారు. ప్రధానిమోడీ స్వీయరాష్ట్రంలో ఆప్ విస్తృత ప్రచారంచేస్తోంది. డిసెంబరులో ఇక్కడ ఎన్నికలు జరగాల్సి ఉంది.

సీనియర్ ఆప్‌నేత దుర్గేష్ పాథక్ మాట్లాడుతూ ఈ గుండాల చర్య రాష్ట్రంలో బిజెపి ఓటమిపట్ల భయంతో ఉందనే తెలుస్తున్నదన్నారు. ఢిల్లీమంత్రి రాజేంద్రపాల్ గౌతమ్ సామూహిక బౌద్ధమత స్వీకరణ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలపట్ల బిజెపి మద్దతుదారులు తీవ్ర ఆగ్రహంతోఉన్నారు. వేలాదిగా హాజరయిన ఈ కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ 22 ప్రవచనాలను చదివించారు. బ్రాహ్మణసాంప్రదయాలు, హిందూ దేవుళ్లను కూడా వీటిలో తక్కువచేసి ఉన్నవాటిని చదివించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. అయితే కేజ్రీవాల్ తన మంత్రి చేష్టలపై తీవ్ర అసంతృప్తి చెందారని, ఎవరి ఆధ్యాత్మిక భావనలను దెబ్బతీసినా అందుకు క్షంతవ్యుడినని మంత్రి చెప్పినా కేజ్రీవాల్ మాత్రం అసహనంతో ఉన్నారని తేలింది. ఢిల్లీమంత్రి వేలాదిమంది హిందువులను మతమార్పిడికి ప్రోత్సహించారని ఆరోపించారు. సుమారు ఏడువేలమందికిపైగా దళితులు బౌద్ధమతం స్వీకరించారు. అంబేద్కర్ మునిమనుమడు రాజరత్న అంబేద్కర్ ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

ఈకార్యక్రమంపై బిజెపి పోలీస్ ఫిర్యాదులు చేసింది. ఆప్ మంత్రి హిందువులపై విషం చిమ్ముతున్నారని ఆ ఫిర్యాదులో ఆరోపణలు చేసింది.

# 62.62 కోట్లకు పెరిగిన కరోనా బాధితులు

## 65.59 లక్షలకు చేరిన వైరస్ మృతులు

## ప్రపంచదేశాలను కలవరపెడుతున్న కరోనా

**జెనీవా, అక్టోబరు 8:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. తగ్గినట్లే తగ్గినట్లు కనిపించినా క్రమేపీ పెరుగుదల చిన్నదేశాలను కలవరపెడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 62.62 కోట్లమందికికరోనాసోకి 65.59 లక్షలమంది చనిపోయారు. మరో 39,821 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 22.93 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 19.25 లక్షలమంది చనిపోయారు. మరో 9990 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 53.02 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు.ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.68 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 79047 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.75 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో 19.08 లక్షలమందికి కరోనా సోకి వారిలో 14.82 లక్షలమంది చనిపోయారు. మరో 10,565 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.49 కోట్లకుపైగా నమోదుకాగా మరో 43.55 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు.దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.42 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.30 లక్షలమంది చనిపోయారు. మరో 10,209 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.25 కోట్లకుపైగా నమోదుకాగామరో 3.74 లక్షలమందితో మృత్యువు చెలగాటమాడుతోంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 2,57,672 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగానమోదుకాగా మరో 40.06 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.ఇక 19ద్వీపకల్ప దేశాల పరంగాచూస్తే మొత్తం 1.24 కోట్లమం దికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,154 మంది చనిపోయారు.రికవరీలు 1.23కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,27,399మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో చేరి వైరస్‌తో సతమతం అవుతున్నారు.

# బాల్య వివాహాలు జార్ఖండ్‌లోనే ఎక్కువ

**రాంచి, అక్టోబరు 8:** దేశంలో బాల్యవివాహాలు జార్కండ్‌రాష్ట్రంలోనే ఎక్కువ ఉన్నట్లు సర్వేలో తేలింది. అత్యధికశాతం తక్కువ వయసున్న బాలికల పెళ్లిళ్ల ఆరాష్ట్రంలోనే ఎక్కువ జరుగుతున్నట్లు కేంద్ర హోంమంత్రిత్వశాఖ తాజా భౌగోళిక సర్వేలో తేలింది. రాష్ట్రంలో మేజర్లు కాకముందే పెళ్లిచేసుకునే అమ్మాయిల శాతం 5.8గా ఉందని జనాభా విభాగం కమిషనర్, హోంవ్యవహారాల శాఖ నిర్వహించిన సర్వేలో తేలింది. 18 ఏళ్లనిండకముందే దేశంలో 1.9 శాతం ఉంటే కేరళలో అసలు లేనేలేదు. జార్ఖండ్‌లో 5.8శాతం వరకూ ఉందని తేలింది. పట్టణప్రాంతాల్లో మూడుశాతం ఉంటే గ్రామీణప్రాంతాల్లో 7.3శాతంవరకూ జార్ఖండ్‌లో బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తేలింది. 2020లో నిర్వహించిన ఈ సర్వే వివరాలు గత నెలాఖరులోనే విడుదలచేసారు. రెండురాష్ట్రాల్లో సగానికిపైగా మహిళలు 21 ఏళ్ల నిండకుండానే పెళ్లిళ్ల చేసుకుంటున్నారు. అందులో మొదటిది జార్కండ్.రెండోది పశ్చిమబెంగాల్. బెంగాల్‌లో 54.9శాతం బాలికలకు 21 ఏళ్లనిండకముందే వివాహాలు జరుగుతుంటే జాతీయ సగటు 29.5 శాతంగా ఉన్న జర్ఖాండ్‌లో ఈసంఖ్య 54.6శాతంగా ఉందని వెల్లడి అయింది. ఇక జాతీయ నేర రికార్డుల బ్యూరో ప్రకారం జార్కండ్‌లో చేతబడి, క్షుద్రపూజల పేరుతో హత్యలు ఎక్కువగానే జరిగాయి. మంత్ర విద్యలపేరుతో 2015లో 32 మంది, 2016లో 278 మంది, 2017లో 19, 2018లో 18, తర్వాత రెండేళ్లలో 15మందిచొప్పున హత్యకు గురయ్యారు. జార్కండ్‌లో ఇటీవల అమ్మాయిల హత్యలు ఎక్కువ జరుగుతున్నాయి. తన ప్రేమను తిరస్కరించిందని ఒక బాలికను తగులబెట్టాడు. మరో యువతి చెట్టుకు ఉరివేసుకుని అనుమానాస్పదంగా మరణించింది. ఈ తరహా కేసులు జార్ఖండ్‌లోనే ఎక్కువ జరుగుతున్నట్లు కేంద్ర సర్వేలో తేలింది.

## హైదరాబాద్ బుక్‌ఫెయిర్ అధ్యక్షుడుగా జూలూరు గౌరీశంకర్



జూలూరు గౌరీశంకర్

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడుగా జూలూరు గౌరీశంకర్ ఎన్నికయ్యారు. శనివారం ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని హైదరాబాద్ బుక్ ఫెయిర్ కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో బుక్ ఫెయిర్ అధ్యక్షుడుగా ఆయనను తిరిగి ఎన్నుకున్నారు. బుక్ ఫెయిర్ సొసైటీ జనరల్ బాడీ సమావేశంలో 2022-23 సంవత్సరానికి ఎన్నికలు జరిగాయి. నూతన అధ్యక్షుడుగా జూలూరు గౌరీశంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన ఎన్నిక కావడం ఇది నాలుగోసారి. ఉపాధ్యక్షులుగా కోయ చంద్రమోహన్, పి.నారాయణరెడ్డి, కార్యదర్శులుగా శృతికాంత్ భారతి, శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిగా శోభన్‌బాబు, కోశాధికారిగా పి.రాజేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కవి యాకూబ్, ఎన్.మధుకర్, బి.నర్సింగ్‌రావు, ఎ.జనార్ధన్‌గుప్తా, విజయరావు, కె.బాల్‌రెడ్డి, ఆర్.శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. మాటూరి సూర్యనారాయణ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

## జనాన్ని భ్రమింపచేస్తోన్న బిజెపి, టిఆర్ఎస్

### గులాబీ నేతలు కూలీ పేరిట వసూళ్లు : పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణాలో బిజెపి, టిఆర్ఎస్ ఇద్దరి మధ్య వైదరుద్యం ఉన్నట్లు ప్రజలను నమ్మించాలని చూస్తున్నారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ అవినీతిపై విచారణ చేసి ఊచలు లెక్కబెట్టి స్తామని బిజెపి చెబుతుందని, ప్రజలు కూడా వారి మాటలను నమ్మే పరిస్థితి దాపురించిందన్నారు. సిబిఐ, ఈడి తమను వేధిస్తున్నాయంటూ కెటిఆర్ చెప్పార న్నారు. తెలంగాణలో బిజెపి, టిఆర్ఎస్ మధ్య యుద్ధ వాతావరణం ఉన్నట్లు అపోహలు కల్పిస్తున్నారన్నారు. మోడి, అమిత్ షా, కేంద్ర మంత్రులు కెసిఆర్ దోపిడిని ప్రస్తావిస్తున్నారన్నారు. కానీ ఇది వాస్తవం కాదన్నారు. ఢిల్లీ హైకోర్టులో నేను పూర్తి వివరాలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశానన్నారు. 2018లో ఎలక్షన్ కమిషన్‌కు ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందన్నారు. గతంలో గులాబి కూలీ పేరుతో నిధులు వసూతులు చేయాలని కెసిఆర్ గతంలో పిలుపుఇచ్చారన్నారు. రాష్ట్రం నలుమూలలా వందలాది కోట్లు వసూలు చేశారన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు నిధులను వసూలు చేయడం నేరం అన్నారు. అలాంటి వసూళ్లు లంచం తీసుకోవడంతో సమానం అన్నారు. ఈ విషయంపై ఏసిబి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. పార్టీ చందాలు వసూలు చేశారని కేసును మూసేశారన్నారు. కేంద్ర ఎన్నికల సంగం నియమావళి ప్రకారం రూ.20వేల కంటే ఎక్కువ నగదు రూపంలో చందాలు తీసుకోవద్దని, రూ.20వేల కంటే ఎక్కువ ఖర్చు చేయవద్దన్నారు. గులాబి కూలీ పేరుతో వసూలు చేసిన నిధులు వివరాలు ఎన్నికల సంఘానికి అందించలేదన్నారు. ఎన్నికల నియామవళిని సిఎం కెసిఆర్ ఉల్లంఘించారన్నారు. దీనిపై ఎన్నికల సంఘాన్ని కలిసి చర్యలు తీసుకోవాలని కోరానని, విచారణకు సిబ్బంది లేరని ఎన్నికల సంఘం తెలిపిందన్నారు. విచారణకు సిబిటిడి చైర్మన్‌కు లేఖ రాసిందన్నారు. ప్రధానికి ఫిర్యాదు చేస్తే హోంమంత్రికి పంపించారన్నారు. నేను ఎంపిక అయిన తరువాత సిబిడిటికి ఫిర్యాదు చేశారన్నారు. ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలు చేస్తే టిఆర్ఎస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరి అవుతుందన్నారు. వ్యూహాత్మకంగానే కెసిఆర్ పేరు మార్చుకున్నారని, బిజెపి సహకారంతో తప్పించుకుంటున్నారన్నారు. ప్రతిపక్ష హోదాను బిజెపికి ఇప్పించేందుకు టిఆర్ఎస్, బిజెపి డ్రామాలు ఆడుతున్నారన్నారు. టిఆర్ఎస్, బిజెపికి మధ్య అంతర్గత ఒప్పందం ఉందన్నారు. కాంగ్రెస్‌ను ఖతం చేసేందుకు ఈ వీధి నాటకాలు అన్నారు. ప్రగతిభవన్‌లో ఉండి ప్రగతిసాధించిన హ్యాపిరావు నేతృత్వంలో ఇది జరుగుతుందన్నారు.

## మదనాపురం వాగులో ముగ్గురు గల్లంతు

### కాజ్‌వేపైనుంచి బైక్‌సహా పడిన వైనం

**మహబూబ్‌నగర్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా సరళాసాగర్‌లో ఆటోమేటిక్‌గా సైఫన్స్ తెరుచుకున్నాయి. వనపర్తి జిల్లా మదనాపురం మండల పరిధిలో గల రైల్వే బ్రిడ్జి దగ్గర సరళాసాగర్ చిన్నవాగులో ముగ్గురు గల్లంతైన సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. మదనాపురం వైపు నుండి ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై ఇద్దరు మహిళలను వెనక కూర్చోబెట్టుకుని ఆత్మకూర్ వైపు వెళ్తుండగా సరళాసాగర్ చిన్నవాగు దాటే క్రమంలో వరద ఉధృతికి తన ద్విచక్ర వాహనం వరదలో కొట్టుకుపోయి గల్లంతైనట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాగా గల్లంతైన వారి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతూ ఎన్నో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తించడం, కనీసం హెచ్చరిక బోర్డులు కూడా పెట్టపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది. సరళాసాగర్ చిన్నవాగులో గల్లంతైన వారి ఆచూకీ కోసం శనివారం పొద్దుపోయే వరకు ప్రయత్నించగా వివరాలు తెలియకపోవడంతో చుట్టు పక్కల గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు.



పనులు పరిశీలిస్తున్న కలెక్టర్, పిఒ, అదనపు కలెక్టర్, ఎమ్మెల్యే

## భీం వర్ధంతి సభకు మంత్రి కెటిఆర్ రాక

### జోడేఘాట్‌ను సందర్శించి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్, అదనపు కలెక్టర్

**కెరమెరి, ప్రభాతవార్త:** కుమ్రం భీం 82వ వర్ధంతి దర్బార్‌ను ఆదివాసీల సాంప్రదాయబద్ధంగా ఘనంగా జరుపుకోవాలని కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వరుణ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జోడేఘాట్‌లో పర్యటించి జరుగుతున్న భీం వర్ధంతి పనులను ఎమ్మెల్యే ఆత్రం సక్కు, అదనపు కలెక్టర్ చాహత్ వాజ్‌పాయి, ఐటిడిఏ చైర్మన్ కనక లక్కెరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కెటిఆర్ భీం వర్ధంతికి వస్తున్న నేపథ్యంలో ప్రజలు భారీ సంఖ్యలో వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజలకు రవాణా ఇబ్బందులు ఏర్పడకుండా హట్టి నుండి జోడేఘాట్ వరకు ఉచిత బస్సులు ఏర్పాటు చేసినప్పటికి వచ్చిన ప్రజలకు సరిపడ తాగునీరు, భోజనాలు అందించేలా చూడాలని ఆదేశించారు. మంత్రి ఆదివారం ఉదయం 11.15 గంటలకు జోడేఘాట్‌కు చేరుకోగానే ఆయనకు ఘన స్వాగతం పలికి భీం స్మారక చిహ్నాం వద్ద జరిగే పూజా కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం భీం విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళుల ర్పించి ఏర్పాటు చేసిన దర్బార్‌కు వెళ్లనున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రభుత్వ శాఖ స్టాల్‌ను పరిశీలించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని చెప్పారు. ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుంబా బారికేడ్లతో పోలీసు భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెందూర్ మోతిరాం, జడ్పిటిసి సద్మకి దుర్పాబాయి, వైస్ ఎంపిపి అబ్దుల్ కలాంతో అన్నిశాఖల అధికారులు, ఆదివాసి నాయకులు పాల్గొన్నారు

**డాగ్ స్క్వాడ్‌తో పోలీసుల క్షుణంగా తనిఖీలు**

వర్ధంతి సభకు మంత్రి కేటిఆర్ రావడంతో హట్టి గ్రామం నుండి జోడేఘాట్ వరకు డాగ్ స్క్వాడ్‌తో పోలీసు బలగాలు క్షుణంగా తనిఖీలు చేపట్టారు.

## మతిస్థిమితంలేని బాలికపై సర్పంచ్ అత్యాచారయత్నం

**తాండూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** గ్రామంలో బాధ్యత కలిగిన స్థానంలో ఉండి ప్రజల బాగోగులు చూడాల్సి ఓ సర్పంచ్ కీచకంగా వ్యవహరించాడు. తన ఇంటికి టివి చూసేందకు వచ్చిన ఓ మతిస్థిమితం లేని బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలో జరిగింది. బాధితురాలి కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బషీరాబాద్ మండలం నంద్యానాయక్ తండాకు చెందిన సర్పంచ్ శంకర్ ఇంటికి అదే తండాకు చెందిన ఓ బాలిక టీవీ చూసేందుకు వెళ్లింది. దీంతో ఇదే అదునుగా భావించిన సర్పంచ్ బాలికను ఇంటిపైకి తీసుకువెళ్లాడు. బాలికపై లైంగికదాడికి యత్నించాడు. అయితే, సర్పంచ్ ఇంటికి వెళ్లిన తమ కూతురు ఇంటికి రాకపోవడంతో బాలిక కుటుంబసభ్యులు ఆందోళనతో సర్పంచ్ ఇంటికి వెళ్లారు. సర్పంచ్ శంకర్ తన ఇంటిపై భాగంతో బాలికపై లైంగికదాడికి యత్నిస్తున్నట్లు గమనించిన బాలిక కుటుంబసభ్యులు శంకర్‌ను అక్కడే బంధించి దేహశుద్ధి చేశారు. శంకర్ అక్కడి నుంచి తప్పించుకొని పారిపోయాడు. వెంటనే బాధితులు బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సర్పంచ్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తు న్నట్లు పోలీసులు తెలిపారు. అయితే, పారిపోయిన సర్పంచ్ శంకర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

## ఇడితో బిజెపికి ఏం సంబంధం?

### పార్టీ నేత తరుణ్‌చుగ్

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలకు బిజెపి నేత తరుణ్‌చుగ్ స్పందించారు. ఇడిని బిజెపి తన స్వలాభానికి వాడుకుంటుందని మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై తరుణ్‌చుగ్ స్పందించారు. తప్పు చేశారు కాబట్టే ఇడికి భయపడుతున్నారన్నారు. ఇడి తన పని తాను చేస్తుందని, బిజెపికి ఏం సంబంధం అంటూ ప్రశ్నించారు. ఇడి దాడుల వెనుక బిజెపి ఉందన్న కెటిఆర్ వ్యాఖ్యలు సరికాదన్నారు. మునుగోడులో బిజెపి గెలుపు ఖాయం అన్నారు.

## బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి

### ఎపి పునర్వ్యస్థీకరణ చట్టంలోని అంశాన్ని అమలు చేయాలి

### ప్రధాని నరేంద్ర మోడీకి కూనంనేని సాంబశివరావు లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బయ్యారంలో స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం లేఖ రాశారు. ఏపీ పునర్వ్యస్తీకరణ చట్టంలో పేర్కొన్న అంశాన్ని అమలు చేయాలని లేఖలో కోరారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు సాధ్యం కాదని తెలంగాణ నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న మీ క్యాబినేట్ సహచరుడు, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇటీవల ప్రకటన చేశారని లేఖలో గుర్తు చేశారు. ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు ఇనుప ఖనిజం సమృద్ధిగా ఉన్న తెలంగాణలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజలందరినీ ఇది దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. పార్లమెంటు ఉభయ సభల్లో అప్పటి ప్రతిపక్ష పార్టీ అయిన బీజేపీ పూర్తిస్థాయి మద్ధతుతో ఏకగ్రీవంగా ఆమోదించిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యస్థీకరణ చట్టం-2014ను ఉల్లంఘించడమే అవుతుందని లేఖలో గుర్తు చేశారు. విభజన చట్టంలో బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని స్పష్టంగా పేర్కొన్నారని కూనం నేని ప్రధానికి రాసిన లేఖలో గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతోగానీ, సంబంధిత స్టేక్‌హోల్డర్స్‌తోగానీ ఎలాంటి చర్చలు జరపకుండానే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఏకపక్షంగా ప్రకటన చేయడం తెలంగాణ ప్రజలకు ద్రోహం చేయడమే తప్ప మరికటి కాదన్నారు. గతంలో జీఎస్ఐ నివేదిక ప్రకారం బయ్యారం ప్రాంతంలో 300 మిలియన్ టన్నుల ఉక్కు ఖనిజం ఉన్నదని, అది 55 నుంచి 60 శాతం నాణ్యత కలిగి ఉంటుందని గతంలోనే రిపోర్ట్ ఇచ్చారని గుర్తు చేశారు. పాల్వంచ పర్యటలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి బీరందర్ సింగ్ సైతం ఉక్కు ప్లాంట్ ఏర్పాటు చేస్తామని.. లేదంటే పెల్లెటైజేషన్ చేస్తామని హామీ ఇచ్చారని లేఖలో గుర్తు చేశారు. కానీ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇటీవల చేసిన ప్రకటన పూర్తిగా తెలంగాణపై పగబట్టడమే తప్ప మరొకటి కాదన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొని బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు పార్లమెంటు చేసిన హామీని నిలబెట్టేందుకు ప్రధానమంత్రిగా చర్యలు తీసుకోవాలని కూనంనేని సాంబశివరావు నరేంద్రమోడీకి రాసిన లేఖలో కోరారు.

## మహబూబ్‌నగర్‌లో రైలు ఢీకొని 335 గొర్రెలు మృతి

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో ఘోర రైలు ప్రమాదం జరిగింది. రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన ఈ సంఘటనలో 335 గొర్రెలు మృతి చెందాయి. జిల్లాల్లోని దేవరకద్ర మంలం కౌకుంట్ల గ్రామంలోని పెద్ద మాసన్న, దూలన్న, తిరుపతయ్యకు చెందిన దాదాపు 500 గొర్రెలను గ్రామ రైతు వేదిక వద్ద నిలుపుదల చేశారు. అయితే తెల్లవారు జామున 3 గంటల సమయంలో ఊర కుక్కలు గొర్రెల మందపై దాడి చేశాయి. దీంతో భయంతో గొర్రెలు పరుగులు పెట్టాయి. ఈ గొర్రెలను కుక్కలు మరింతగా తరుముకు రావడంతో అవి భయపడ్డి గ్రామ శివార్లలోని రైలు పట్టాలపైకి ఒక్కసారిగా వచ్చాయి. అదే సమయంలో అటుగా వేగంగా వచ్చిన రైలు పట్టాలపై ఉన్న గొర్రెలను ఢీ కొట్టింది. దీంతో మాసన్నకు చెందిన 160 గొర్రెలు, దూలన్న కు చెందిన 100 గొర్రెలు, తిరుపతయ్యవి 75 గ్రొర్రెలు మొత్తం 335 గొర్రెలు అక్కడిక్కడే మృతి చెందాయి. కాగా మృతి చెందిన గొర్రెల విలువ దాదాపు 33.5 లక్షల రూపాయల ఉంటుందని అంచనా. సమాచారం తెలిసిన తాసిల్దార్ జ్యోతి, ఎంపిడివో శ్రీనివాసులు, పశువైద్యులు జీసన్‌అలీ ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు.

## నవంబర్ 1 నుంచి ఎంసెట్ బైపిసి కౌన్సెలింగ్

### బి-ఫార్మసీ, ఫార్మా-డి, బయోటెక్నాలజీలో అడ్మిషన్లు

### సాంకేతిక విద్య శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనిన ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో బీఫార్మసీ, ఫార్మ డీ, బయోటెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నవంబర్ 1 నుంచి ఎంసెట్ బైపీసీ విభాగం కౌన్సె లింగ్‌ను నిర్వహించనున్నారు. నవంబర్ 1 నుంచి 3 వరకు విద్యార్థులు తమ వివరాలను ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు నవీన్ మిత్తల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు నవంబర్ 3, 4 తేదిల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. విద్యార్థులు నవంబర్ 3 నుంచి 6 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. విద్యార్థులకు మొదటి విడత సీట్ల కేటాయింపును నవంబర్ 9న చేపడతారు. సీటు పొందిన విద్యార్థులు నవంబర్ 9 నుంచి 13 వరకు ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఫైనల్ ఫేజ్ కౌన్సె లింగ్‌ను నవంబర్ 17న చేపట్టనున్నారు. నవంబర్ 18న సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపడతారు. నవంబర్ 17 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశ మిచ్చారు. ఫైనల్ ఫేజ్ విద్యార్థులకు నవంబర్ 22న సీట్ల కేటాయింపు చేస్తారు. నవంబర్ 22 నుంచి 24 వరకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

మొదటి విడత, ఫైనల్ ఫేజ్‌ల్లో సీట్లు పొందిన విద్యార్థులు నవంబర్ 22 నుంచి 25 వరకు ఆయా కాలేజీల్లో నేరుగా చేరాల్సి ఉంటుందని నవీన్ మిత్తల్ తెలిపారు. ప్రైవేటు కాలేజీలు స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను నవంబర్ 23న వెబ్‌సైట్‌లో పొందుపర్చనున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు.

## కోల్‌మైన్ బ్లాక్స్ గురించి అవగాహన లేని మంత్రి కెటిఆర్ : వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి కెటిఆర్‌కు కోల్‌మైన్ బ్లాక్ గురించి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని బిజెపి నేత వివేక్‌వెంకటస్వామి ఎద్దేవా చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తాడిచర్ల మైన్స్‌లో జరిగిన అవినీతిపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కమిషన్ల కోసం తాడిచర్ల మైన్స్‌ని ఏఎంఆర్‌కు కెసిఆర్‌కు ప్రభుత్వం అప్పగించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీరుతో రూ.20వేల కోట్ల రూపాయల జెన్‌కో, రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయాయన్నారు. కెసిఆర్ ప్రభుత్వ తీరు వలనే జెన్ కో సంస్థ నష్టాల్లో కూరుకుపోయిందన్నారు. ప్రత్యేకఅధికారి పర్యవేక్షణలో ఉప ఎన్నికను జరపాలని కేంద్రఎన్నికల సంఘాన్ని కోరామన్నారు. మునుగోడులో టిఆర్ఎస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. సుప్రింకోర్టు గైడ్ లైన్స్ ప్రకారమే రాజగోపాల్‌రెడ్డి కాంట్రాక్టు టెండర్లు దక్కించుకున్నారని స్పష్టం చేశారు. మునుగోడు ఓటమి భయంతోనే రాజ గోపాల్‌రెడ్డిపై కెటిఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. సొంత కార్యకర్తలను కొనుకోవాల్సిన దుస్థితిలో టిఆర్ఎస్ ఉందన్నారు. రాజగోపాల్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి భూపేందర్‌యాదవ్‌తోపాటు ముఖ్యనేతలు హాజరు అవుతారన్నారు.

## కల్లుగీత కార్పొరేషన్‌కు రూ.5వేల కోట్లు కేటాయించాలి

- యాదగిరిగుట్టలో 19, 20, 21 తేదీల్లో రాష్ట్ర మహాసభలు



శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 'హాలో గీతన్న.. చలో యాదగిరిగుట్ట' పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వి.రమణ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గీత కార్మికుల సమ స్యల పరిష్కరించాలని కోరుతూ దశలవారీగా ఆందోళనలు చేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వి.రమణ అన్నారు. ఇందులో భాగంగా అక్టోబరు 19, 20,21తేదీల్లో 'హలో గీతన్న.. చలో యాదగిరిగుట్ట' కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామని, అదేరోజు భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని అన్నారు.

మూడు రోజులపాటు రాష్ట్ర మహాసభలు జరుపుతామని అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో ఆహ్వానసంఘం ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు, రాష్ట్ర అధ్యక్షుడు మాటూరి బాలరాజ్‌గౌడ్, గౌరవ సలహాదారు చిలువేరు సమ్మయ్య తదితరులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు.

తెలంగాణ రాష్ట్రంలో గీత కార్మికుల ఉపాధి కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది కుటుంబాల ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్పొరేషన్‌కు రూ.5వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా గీత కార్మికులను సమీకరించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. తరతరాల నుంచి వృత్తి చేస్తూ ప్రభుత్వానికి పన్నులు కడుతూ స్వయం ఉపాధి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కల్లుగీత కార్మికులకు రూ.10లక్షల చొప్పున 'గీతన్న బంధు' ఇచ్చి ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన లిక్కర్ పాలసీ వల్ల రోజురోజుకు వృత్తి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లిక్కర్, బెల్టు షాపుల ద్వారా మద్యం ఏరులై పారిస్తూ గీత కార్మికులకు పూర్వవైభవం తీసుకువస్తామని అనడం విడ్డూరంగా ఉందన్నారు. 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు గత నాలుగు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో పెట్టిన పెన్షన్ వెంటనే ఇవ్వాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గీత కార్మికులందరికి ద్విచక్రవాహనాలు ఇవ్వాలని, ప్రతి సొసైటీకి చెట్ల పెంపకానికి ఐదెకరాల భూమికొని ఇవ్వాలని, ప్రతి జిల్లాలో నీరా, తాటి ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. యాదాద్రిలో జరిగే మహాసభల్లో రాష్ట్రంలో అన్ని జిల్లాల నుంచి సంఘం నాయకులు, ప్రతినిధులు పెద్దసంఖ్యలో హాజరవుతారని అన్నారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర సంఘం ప్రతినిధులు యూ.వెంకటనర్సయ్య, బబి.వెంకటమల్లయ్య, గైని వెంకన్న, చౌగాని సీతారాములు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఎస్.రమేశ్‌గౌడ్, ఎ.గోవింద్, గాలి అంజయ్య, కృష్ణస్వామి, రాష్ట్ర సోషల్‌మీడియా కన్వీనర్ సురుగు రాజేష్, నెమిలే మహేందర్, పాండువల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాసింగ్‌ను తక్షణమే విడుదల చేయాలి

- అక్రమ కేసులు, పిడి యాక్ట్ రద్దు చేయాలి
- యుగతులసి ఫౌండేషన్, హైందవ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహానిరసన దీక్ష

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 8, ప్రభాతవార్త:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై పెట్టిన పీడీ యాక్ట్‌ను తక్షణమే తొలగించి, ఆయనను బేషరతుగా విడుదల చేయాలని వివిధ హిందూ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో యుగతులసి ఫౌండేషన్, హైందవ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాజాసింగ్ కోసం మేము సైతం అనే నినాదంతో మహానిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షనుద్దేసించి యుగ తులసి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కే.శివకుమార్ మాట్లాడుతూ తనకు పార్టీ కన్నా హిందూ ధర్మ రక్షణే ముఖ్యమంటూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడుతున్న రజాసింగ్ పై అక్రమకేసులు, పీడీ యాక్ట్ పెట్టవలసిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. టీఆర్ఎస్ కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉందని, ఎంఐఎం ఇచ్చిన డైరెక్షన్ తోనే రాజాసింగ్‌ను అరెస్ట్ చేసి జైలులో పెట్టారని ఆరోపించారు. ఒక రాజా సింగ్‌ను అరెస్ట్ చేస్తే వేలాది మంది రాజాసింగ్‌లు తయారవుతారని, తక్షణమే రాజాసింగ్ పై పెట్టిన అక్రమకేసులు ఎత్తివేసి, ఆయనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వారం రోజులలోగా రాజాసింగ్‌ను విడుదల చేయాలని, లేనిపక్షం పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇకపై భవిష్యత్తులో ఒక్క హిందువుపై కూడా దాడి జరగకుండా కాపాడుకుంటామని అన్నారు. రాజాసింగ్ కోసం వేలాది మంది హిందువులు చేస్తున్న ధర్మ పోరాటానికి టీటీడీ వారే వేదిక ఏర్పాటుచేశారంటే, వెంకటేశ్వరుని ఆశీస్సులు కూడా మనకి ఉన్నాయని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా హిందువులందరూ ఒక్కటవ్వాలని పిలుపునిచ్చారు. హిందూ దేవి దేవతలను అవమానించిన మునావర్ ఫరూః కార్యక్రమంకోసం రెండు వందల మంది పోలీస్‌లతో రక్షణ కల్పించి, శిల్పకళా వేదికలో ఏర్పాటుచేశారని గుర్తు చేశారు. హిందూ మనోభావాలు దెబ్బ తీసే చర్యలకు పాల్పడవద్దు అని విజ్ఞప్తి చేసినా పట్టించుకోకుండా, హిందూ దేవతలను కించ పరిచిన వారికి పెద్ద పీట వేస్తూ, వారి కోసం ఒక ప్రజా ప్రతినిధిపై పీడీ యాక్ట్ పెట్టి, జైలుకి పంపించటం అన్యాయమని ధ్వజమెత్తారు. రాజా సింగ్ కోసం హిందువులంతా జాగృతమై ధర్మ పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందని, హిందువులతో పెట్టుకుంటే ప్రభుత్వాలు కూలిపోతాయనే విషయం కేసీఆర్ కు తెలియచేద్దామని అన్నారు. ఈ నిరసన దీక్షలో హిందూ జన జాగృతి సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ చేతన్ గాడ్, హిందూ జేఏసీ నాయకులు లలిత్ కుమార్, రాష్ట్రీయ శివాజీ సేన నాయకులు శ్రీనివాస్‌చారి, మంత్రాలయం నుండి మాతా అనంతానందగిరి, జాంబాగ్ కార్పోరేటర్ రాకేష్ జైస్వాల్, రాంనగర్ కార్పోరేటర్ రవిచారి, హిందూ వాహిని, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ, రాష్ట్ర హిందూ పరిషద్ నాయకులు మరియు వివిధ జిల్లాలు, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన వేలాది మంది రజాసింగ్ అభిమానులు పాల్గొన్నారు.



మహా నిరసనదీక్షలో పాల్గొన్న హైందవ నేతలు

## బిఎస్‌పి అధినేత కాన్షీరామ్ ఆశయాలను నాశనం చేసిన మాయవతి

### మాజీ ఎంపి ప్రమోద్‌కురీల్

**హైదరాబాద్(సైఫాబాద్), అక్టోబరు 8, ప్రభాతవార్త:** బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి) వ్యవస్థాపక అధ్యక్షుడు కాన్షిరామ్ అశయాలను ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి మాయవతి నాశనం చేసిందని రాజ్యసభ మాజీ సభ్యుడు ప్రమోద్ కురీల్ ఆరోపించారు. దీంతో కాన్షిరాం మద్దతుదారులు, అభిమానులు, దళిత బహుజనులు, బహుజన ఉద్యమ కారులు అయోమంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌జెపి, ఎఐఎంఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్‌లోని విక్టరీ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కాన్షిరామ్ 16వ వర్ధంతి సభలో ఆయన ప్రసంగించారు. ఈ తరుణంలో బిఎస్‌పికి ప్రత్యామ్నాయంగా కాన్షిరాం అభిమానులు, మద్దతుదారులు, దళిత ఉద్యమ కారులు ఐక్యమై సరికొత్త పార్టీ పెట్టాలనే ఆలోచనలో ఉన్నారని చెప్పారు. కాన్షిరామ్ ఏ అశయాలతో అయితే బిఎస్‌పిని ఏర్పాటు చేశారో ఆ అశయాలను మాయవతి తుంగలో తొక్కారని ఆయన ధ్వజమెత్తారు.





సమావేశంలో మాట్లాడుతున్న ప్రమోద్‌కురీల్

కాన్షీరామ్ దళితులు రాజ్యాధికారంలోకి రావాలే గొప్ప అశయంతో బిఎస్‌పిని ఏర్పాటుచేసి దేశంలో గొప్ప మార్పు తీసుకువచ్చారని, దళితులకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చారని ఆయన సేవలు మరువ లేనివని కొనియాడారు. ఈ సమావేశానికి తెలంగాణ బిసి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు నాగులూరి శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షత వహించగా హైకోర్టు న్యాయవాది, ఆర్‌జెపి జాతీయ కన్వీనర్ ఎంఎ ముజీబ్, పద్మారావు, లచ్చన్న, ప్రొఫెసర్ రామనర్సయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంఘాలకు పనీపాటా లేదా?

● గిరిజనులను విమర్శించిన సింగరేణి డైరెక్టర్ ● సమస్యలు విన్నవించడానికి వెళ్లిన వారిని అవమానించిన ఉన్నతాధికారి ● వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితులు ● సింగరేణి డైరెక్టర్‌పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** ఎవ రైనా తమ సమస్యలు విన్నవించడానికి వెళ్తే ఓపికగా విని ఆ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వ డమో... లేక తమ పరిధిలో లేదు... కానీ ఖచ్చి తంగా న్యాయం జరిగేలా చూస్తామని చెప్ప డమే... మరేదో చెప్పాల్సిన ఉన్నతాధికారి అసలు మీరు ఎందుకు వచ్చారు.. మీకు పనిపాటా లేదా మీది చెత్త సంఘం అంటూ అవమానించడంతో అందరూ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. సింగరేణి సంస్థలో డైరెక్టర్ స్థాయి అధికారి ఇలా ప్రవర్తిస్తారని ఎవరూ అనుకోని ఉండరు... కానీ ఇక్కడ మాత్రం అలానే జరిగింది. గిరిజనులు తమ సమస్యలను విన్నవించడానికి వెళ్తే సహనం కోల్పోయి వారిపై విరుచుకు పడ్డ సంఘటన కొత్త గూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో జరి గింది. దీంతో మనోవేదనకు గురైన గిరిజన సం ఘం నాయకులు కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసు లను ఆశ్రయించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి.

గిరిజన లంబాడ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ధరావత్ రాజ్‌కుమార్ జాదవ్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 7వ తేదీన కొత్తగూడెంలోని సింగరేణి హెడా ఫీస్‌కు వెళ్లి సింగరేణిలో ఇటీవల కాలంలో భర్తీ చేపట్టిన 665 గిరిజన బ్యాక్‌లాగ్ పోస్టులకు సంబంధించి సమస్యలున్న కొంతమంది గిరిజన అభ్యర్థుల గురించి రిప్రజెంట్ చేయడానికి సిం గరేణి డైరెక్టర్ (పా)చంద్రశేఖర్ ఆయన ఛాంబర్‌లో కలిశారు. డైరెక్టర్ ఛాంబర్‌లోకి నాతో పాటు గిరిజన అభ్యర్థులు అదే విధంగా అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ సీనియర్ ఉపాధ్యక్షుడు, సింగరేణి మెటీరియల్ ప్రొక్యూ రమెంట్ డిపార్ట్‌మెంట్‌లో సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న గోళ్ల రమేష్ కూడా వచ్చారు. వీరు మా సంఘం అనగా లంబాడా ఐక్యవేదికలో జీవితకాల సభ్యుడు కూడా. అదే విధంగా గోళ్ల రమేష్ అభ్యర్థన మేరకు మణుగూరు నుంచి వచ్చిన గిరిజన నిర్వాసితులు బానోత్ మాధవి కూడా తన ఉద్యోగ నిమిత్తమై డైరెక్టర్‌ను కలవడానికి మాతోపాటు డైరెక్టర్ ఛాంబర్‌లోకి వచ్చారు. సింగరేణి ఉద్యోగిగా గిరిజన సమస్యల పట్ల అవగాహన ఉన్న గోళ్ల రమేష్‌ని అభ్యర్థుల సమస్యలను డైరెక్టర్‌కు వివరించామని చెప్పాను.



డైరెక్టర్ పై ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వచ్చిన గిరిజన సంఘాల నాయకులు

గోళ్ల రమేష్ డైరెక్టర్ (పా)కు సమస్యలను వివరించడం మొదలుపెట్టారు. మొదటి సమస్యగా మణుగూరు నుంచి వచ్చిన గిరిజన నిర్వాసితు రాలు బానోత్ మాధవి, ఆమె తమ్ముడు హెచ్ఐవీ పాజిటీవ్‌గా తేలడం వల్ల మెడికల్‌లో అన్‌ఫిట్ అయి జీవో 34 ప్రకారం రావాల్సిన ఉద్యోగాన్ని కోల్పోయాడు. అందుకు ప్రతిగా అతని అక్క అయిన బానోత్ మాధవి తనని కుటుంబ సభ్యు రాలిగా గుర్తిస్తూ తహసీల్దార్ సర్టిఫికెట్ జారీ చేసినప్పటికీ ఉద్యోగం ఇవ్వకుండా సింగరేణి రెండు సంవత్సరాలుగా పదే పదే తిప్పుకుంటున్న విషయాన్ని డైరెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆ తరువాత జాండీస్ వ్యాధి ఉందని పేరుమీద సింగరేణి కంపెనీ అజ్మీరా విజయ్‌కుమార్ ఒక గిరిజన అభ్యర్థిని నిమ్స్ ఆస్పత్రికి రెఫర్ చేయగా వారు పరీక్ష చేసి ఫిట్ ఫర్ డ్యూటీ అని నిర్ధా రించిన తరువాత కూడా అతన్ని బదిలీ వర్కర్ ఉద్యోగానికి అనర్హుడని పేర్కొంటూ మెడికల్ అన్‌ఫిట్ చేసిన విషయాన్ని గోళ్ల రమేష్ డైరెక్టర్‌కు వివరించి అతనిని రీమెడికల్‌కు అనుమతించాలని కోరారు. ఈ రెండు మూడు నిమిషాల వ్యవధిలో ఈ రెండు విషయాలను ప్రస్తావించినప్పుడు గోళ్ల రమేష్ ఆరు శాతం అంగవైకల్యం ఉందనే పేరు మీద బర్మావత్ రవిని మెడికల్ అన్‌ఫిట్ చేసి ఉద్యోగానికి అన్‌ఫిట్ చేశారని చెప్పబోతుండగా... డైరెక్టర్ చంద్రశేఖర్ చాలా అసహనంతో చిరాకుగా, గట్టి స్వరంతో నువ్వేదో ఒక్కడ ఆఫీసర్ అని ఎంటర్టైన్ చేశాను... నువ్వు వీళ్ల సమస్యలు రిప్ర జెంట్ చేయడానికి కుదరదు... ఏదో ఒకసారి అంటే పోనీలే అని ఊరుకున్నా... కానీ నువ్వు ఎక్కువ చేస్తున్నావ్.. బయటికి వెళ్లిపో.. అని కసిరారు. దీంతో గోళ్ల రమేష్ అదేంటి సార్.. నేను మిమ్మల్ని ఈ మధ్యలో ఎప్పుడు కలవ లేదు..నేను కాకపోతే ఈ అమాయక గిరిజ నులకు ఇంకెవరు సహాయం చేస్తారు.. అయినా మొత్తం 665 గిరిజన బ్యాక్‌లాగ్ పోస్టుల గురించి కానీ 350 గిరిజన నిర్వాసితుల ఉద్యోగాల గురించి కానీ 12 సంవత్సరాలుగా నేనే కదా సార్ పోరా టం చేసి సాధించింది... నువ్వే నన్ను రిప్రజెంట్ చేయకూడదు.. బయటికి వెళ్లు అంటే అది అన్యాయం సార్.. అని గోళ్ల రమేష్ డైరెక్టర్‌తో అన్నారు. దానికి డైరెక్టర్ నువ్వు 665 పోస్టులను, నిర్వాసితులను భుజాలకు ఎత్తుకున్నావ్... మో సావ్... తలమీద పెట్టుకున్నావ్... నాకు తెలుసు కానీ నిన్నెంతే ఎంటర్టైన్ చేసేది లేదు.. నువ్వు బయటికి వెళ్లిపో.. అర్జెంట్‌గా అన్నారు. అంతేకాకుండా నువ్వు 15 నిమిషాలు చదివి నాకు చెప్తావు... నేను దాన్ని రెండు నిమిషాలే చదువు తాను.. కాబట్టి కొన్ని గ్యాప్స్ ఉండొచ్చు.. అంత మాత్రాన నిన్ను ఎంటర్టైన్ చేయడం అనేది కు దరవు... ఇక్కడి నుంచి వెంటనే వెళ్లు బయటికి... అని చాలా అవమానకరంగా మాట్లాడారు. దానికి గోళ్ల రమేష్ సార్.. నేను అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘానికి జాతీయ సీనియర్ ఉపాధ్యక్షుడిని... అదే విధంగా సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘానికి గౌరవ అధ్యక్షుడిని నన్ను రిప్రజెంట్ చేయడానికి లేదు... బయటికి వెళ్లు అని అందరి ముందు గదమాయిస్తూ అవమా నించడం కరెక్టు కాదు సార్... అని అన్నారు. వెంటనే డైరెక్టర్ చంద్రశేఖరో నీలాంటి పనికిమాలిన సంఘాలు ఎన్నో వస్తుంటాయి... ఎక్స్ సర్వీస మెన్ సంఘమని..ఇంకేదో సంఘమని మీలాంటి వాళ్లు ఏవో చెత్త గిరిజన సంఘాల పేరు మీద నా దగ్గరకు వచ్చినంత మాత్రాన వాటన్నిటిని ఎంటర్టైన్ చేస్తానా ఏంటీ. ముందు బయటికి నడు.. అని అనేకమంది మధ్యలో అవమానంగా మాట్లాడారు. దీంతో మానసికంగా కృంగిపోయి అవమాన భారంతో గోళ్ల రమేష్ డైరెక్టర్ ఛాంబర్ నుంచి బయటికి వెళ్లిపోయారు. ఆ తరువాత బాదావత్ రాంబాబు అలియాస్ బాదావత్ రాంజాదవ్ అను నేను లోపలికి వెళ్లాను... గిరిజన అభ్యర్థి గెజిట్‌లో పేరు మార్చుకున్నప్పటికీ ఉద్యోగం ఇవ్వకుండా ఆపిన సమస్య గురించి వివరించబోగా డైరెక్టర్ నువ్వు కూడా బయటికి పో... వాళ్ల సమస్యలు వాళ్లు చెప్పుకుంటారు. మీ లంబాడీ సంఘాలకు పనిపాట లేదు... లంబాడీలంతా వచ్చి చెప్తుంటే నేను వినాలా.? గిరిజనుల కోసమేనా నేను ఇక్కడ కూర్చున్నది.. మాకేం పనిపాట లేదా... నీకు సంబంధం లేదు నువ్వు బయటకు నడ్డు అని హెచ్చరించారు. అంతేకాకుండా అక్కడికి సమస్యలతో వచ్చిన మిగతా గిరిజనులను ఉద్దేశించి ఏమయ్యా... మీ ప్రాబ్లం గురించి చెప్పుకోవడం రాదా.. ఆ మాత్రం తెలివితేటలు లేవా.. ఇంకొకరు చెప్తే తప్ప మనకు నడవదా అని అరిచారు. ఒక డాక్టర్‌గా ఎంఎన్‌జే క్యానర్సర్ ఆస్పత్రిలో పనిచేస్తూ జాతి బిడ్డల కోసం హైదరాబాద్ నుంచి ఇక్కడికి వచ్చిన నాకు అందరిమధ్యలో జరిగిన ఈ అవమానంతో భారం గా బయటకు వచ్చేశాను. ఆ విధంగా డైరెక్టర్ గిరి జనుడినైన నన్ను కులం పేరుతో, మా సంఘం జీవితకాలం సభ్యుడైన గోళ్ల రమేష్‌పై పబ్లిక్‌గా అందరిముందు అవమానించడం అనేది ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంప్రకారం నేరం. అదే విధంగా మి మ్ములను ఎంటర్టైన్‌చేయను బయటికి వెళ్లండి అని డైరెక్టర్‌మమ్మల్ని అనడంసమంజసం కాదని, తమ నుఅవమానించిన డైరెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో డైరెక్టర్(పా)పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, వరప్రసాద్ యాదవ్ తదితరులు

## ఎస్సీ,ఎస్టీల లాగే చట్టసభల్లో బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు పెట్టాలి

### బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు 8,ప్రభాతవార్త:** దేశంలోని బిసిలందరూ భారతమాత బిడ్డలేనని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తమపైఎందుకు వివక్ష చూపుతుందో అర్థం కావడం లేదని, ఎస్సీ,ఎస్టీల లాగానే బిసిలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి.అర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు శనివారం బిసి భవన్‌లో జాతీయ ఉపాధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బిసి బిల్లు పెట్టాలని, బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం తిరుపతిలో జరగనున్న బిసిల బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్వతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బిసిలకు ఇప్పటివరకు ఏప్రభుత్వం కూడా చేసిందేమీ లేదన్నారు. ప్రజా స్వామ్యంలో అన్ని కులాలకు ఫలాలు దక్కాలని కేవలం అంబానీ ఆదానీలకు అప్పజెప్పితే సరిపో దన్నారు. బిసిబిడ్డల భవిష్యత్ కోసం బిసి సంక్షేమసంఘం చేస్తున్న ఉద్యమాలల్లో అన్నికులాల కుటుం బాలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఏపి ప్రభుత్వం బిసిలకు పెద్దపీట వేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం విస్మరిస్తుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు జిల్లపల్లి అంజి,పగిళ్ల సతీష్, ఓర్సు ప్రేమరాజు,సున్నం మల్లికార్జున్, బి.ఆర్.కృష్ణ, గోపిగౌడ్‌లు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల మీదుగా మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశా ఖపట్నం నుంచి బెంగళూరు కంటోన్‌మెంట్ వెళ్లే నెంబర్ 08543 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 30వరకు ప్రతి ఆదివారాల్లో మధ్యాహ్నం 3:55 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి, సోమవారం ఉదయం 9:15 గంటలకు బెంగళూరు కంటోన్‌మెంట్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగ ళూరు కంటోన్‌మెంట్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08544 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 31వరకు ప్రతి సోమవారం మధ్యాహ్నం 3:50 గంటలకు బెంగళూరు కంటోన్‌మెంట్ నుంచి బయల్దేరి మంగళవారం ఉదయం 11:00 గంటలకు విశాఖ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి,ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, కుప్పం, బంగారు పేట, కృష్ణరాజపురం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 08583 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 31 వరకు ప్రతి సోమవారాల్లో రాత్రి 7:10 గంటలకు విశాఖ నుంచి బయలుదేరి, మంగళవారం ఉదయం 9:15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08584 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు నెంబర్ 01 వరకు ప్రతి మంగళవారం రాత్రి 9:55 గంటలకు తిరుపతి నుంచి బయ ల్దేరి, బుధవారంఉదయం 10:15 గంటలకు విశాఖ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

## వాగులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు గల్లంతు

### ఆత్మకూరు నుండి కొత్తకోటకు బైక్‌పై వస్తుండగా ప్రమాదం

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 8 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా మదనాపురం మండల పరిధిలోని ఊక చెట్టు వాగులో పడి ఒకే కుటుంబానికి చెందిన తల్లీ, కూతురు, తమ్ముడు గల్లంతైన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సరళసాగర్ ప్రాజెక్టు నుండి పెద్దఎత్తున వరద నీరు ప్రవహిస్తుంది. మదనాపురం నుండి ఆత్మకూరుకు వెళ్లే మార్గ మధ్యలో రామన్‌పాడు కు వరద నీరు వెళ్లే బ్రిడ్జి పై ఆత్మకూరు వైపు నుండి టీఎస్ 32 బీ 1326 బైక్ పై వచ్చిన తల్లీ, కూతురు, తమ్ముడు మహ బూబ్‌నగర్ జిల్లా కౌకుంట్లకు వెళ్లేందుకు బ్రిడ్జి దాటుతుండగా వరద ఉధృతికి ముగ్గురు కూడా వాగులో గల్లంతయ్యారు. పోలీసులు సాయంత్రం వరకు ఎలాంటి ఆచూకీ కనుక్కోలేదు. కౌకుంట్ల గ్రామానికి చెందిన వారిగా గుర్తిస్తూ ముగ్గురు వ్యక్తుల ఫోటోలను గ్రామస్తులు విడుదల చేశారు. రాత్రి 8గంటల తరువాత కౌకుంట్ల గ్రామానికి చెందిన బొల్లి సాయికుమార్ (19),చెన్నమ్మ అలియాస్ సంతోష (30) భర్త జయరాజ్, పరిమళ (16) తండ్రి జయరాజ్ గా గుర్తించినట్లు తెలిసింది. గత 3రోజులుగా వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నప్పటికి వాగు దగ్గర పోలీసులు ఎలాంటి ముందుజాగ్రత్త చర్యలు చేపట్టక పోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని చెప్పవచ్చు.



వాగులో గల్లంతైన ముగ్గురు వ్యక్తులు(ఫైల్)

## భూఖండాలన్నీ భవిష్యత్తులో అమేషియాగా ఒకే ఖండం

**కాన్‌బెర్రా, అక్టోబరు 8:** భూమిమీద ఎన్ని ఖండాలు ఉన్నా అవన్నీ కలిసి ఒకే ఖండంగా మారిపోతాయని శాస్త్రవేత్తలు చెపు తున్నారు. భూమి మీద ఈ భూభాగాలన్నీ ఒకప్పుడు పాంజియా పేరుతో ఒకే ఖండంగా ఉండేవని భవి ష్యత్తులో మళ్లీ అమేషియాగా ఒకే ఖండంటా మార తాయని అన్నారు.ఆస్ట్రేలియాకు చెందిన న్యూ కర్టిన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఈ అంశంపై పరిశోధ నలు చేసారు.సాధారణంగా భూమి ఉపరితల పొరలోని టెక్టానిక్‌ప్లేట్లు తరచూ కదులుతూనే ఉంటాయి. ఈ క్రమం లోనే ఖండాలు, ఇతర భూభాగాలు ఉండేచోటు, వాటి ఆకారం ఉటాయి. భవిష్యత్తులోనూ ఇది కొన సాగే క్రమంలో శాస్త్రవేత్తలు ఒకసూపర్ కంటప్యూటర్‌సాయంతో పరిస్థితిని పరిశీలించారు. భూమి ఏర్పడి 200 కోట్ల ఏళ్లకుపైనే అవుతోంది. అప్పటినుంచి భూమ్మీద ఉపరితలం పొరకదు లుతూనే ఉంది.అయితే అది ఒకేభాగంలా కాకుండా భూమి అంతర్భాగంలోని లావాసముద్రంపై తేలియా డుతున్న ప్లేట్లతరహాలో ఉంటుంది. దీనినే టెక్టానిక్‌ప్లేట్లు అంటారనిశాస్త్రవేత్తలే నిర్ధా రిం చారు. భూమి పరిభ్రమణం, భ్రమణం ఆధారంగా ప్రతి యాభై, అరవై కోట్ల ఏళ్లకు ఒకసారి ఈ కదలికలు ఎక్కువగా ఉంటాయని శాస్త్రవేత్తలు అంచనావేస్తున్నారు. ఈ క్రమంలోనే కొత్త ఖండాలు ఏర్పడటం, ఉన్నవి విడిపోవడం వంటివిజరుగుతాయని అంటున్నారు.ఈ లెక్కన మరో 20 కోట్ల ఏళ్లలో పసిఫిక్ మహాసముద్రం మూసుకుని పోతుందని, ఖండాలన్నీ కలిసి ఒకే అతిపెద్ద ఖండం ఏర్పడుతుందని చెపుతున్నారు. భవిష్యత్తులో ఉత్తరదక్షిణ అమెరికా ఖండాలు ఆసియాకు దగ్గరగా వచ్చి కలిసిపో తాయని,ఇప్పటికే దగ్గరగా ఉన్న ఆఫ్రికా ఆస్ట్రేలియాలు కూడా జతకలుస్తాయని మొత్తంగా భారీ ఖం డం ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు చెపుతున్నారు. ఈ క్రమంలోనే అమెరికా, ఆసియా పేర్లుకలిసేలా అమేషియా అని కొత్త ఖండానికి పేరుపెట్టినట్లు న్యూకర్టిన్‌వర్సిటీ శాస్త్రవేత్తలు తెలిపారు.




## ఇంట్లో గ్యాస్‌సిలిండర్ల పేలుడు: నలుగురు మృతి,16 మందికి తీవ్రగాయాలు



**జోధ్‌పూర్, అక్టోబరు 8:** ఇంట్లో తెచ్చిపెట్టుకున్న గ్యాస్ సిలిండర్లు కుటుంబీకుల ఉసురుతీసాయి. ఒకే ఇంట్లో గ్యాస్‌సిలిండర్లుపేలి నలుగురు చనిపోయారు. ఇరుగుపొరుగు వారు 16 మందికి తీవ్ర గాయాల య్యాయి. రాజస్థాన్‌లోని జోద్‌పూర్‌లో జరిగిన ఈసంఘటనలో గాయపడినవారు ఎంజిహెచ్ ఆసు పత్రిలో చికిత్సపొందుతున్నారు. జిల్లా కలెక్టర్ ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు. బాధ్యులు ఎవరయినాసరే చట్టపరంగా శిక్షిస్తామని తెలిపారు. ఒకేసారి ఆరు సిలిండర్లు పేలినట్లు ప్రత్యక్షసాక్షులు చెపుతున్నారు. సరఫరాదారు భోమరామ్ లోహర్ ఇంట్లో ఉంచారని ఎసిపి రాజేంద్రప్రసాద్ దివాకర్ తెలిపారు. సిలిండర్లను రీఫిల్‌చేస్తున్న సమయంలో పేలుడు సంభవించిందని అన్నారు. ఈ పేలుడు ఘటనలో ముగ్గురుపిల్లలు ఒక వృద్ధుడు అక్కడికక్కడే చనిపోయారు. మరో 16 మందిని ఆసుపత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని దివాకర్‌చెప్పారు. పేలుడుధాటికి భోమరామ్ ఇల్లుకూడా ధ్వంసం అయింది. పేలుడు తీవ్రతకు రెండు బైక్‌లు సిలిండర్లను తరలించే వాహనం కూడా నాశనం అయినట్లు తెలిపారు. స్థానిక అధికారులు, అగ్నిపమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని క్షత గాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టంకోసం ఆసుపత్రికి తర లించారు. ఇంట్లోనుంచి మరోనాలుగు డజన్ల సిలిండర్లను కూడా స్వాధీనంచేసుకున్నారు. ఈ పేలుడుతో పరిసరాల వాసులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు సంఘటనా స్థలానికిచేరుకుని పరిశీలించారు. అనంతరం ఆసుపత్రికివెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.



శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి హరీష్‌రావు, కపిల్‌దేవ్

## బీహార్‌లో పులిని కాల్చి చంపిన పోలీసులు

### ఐదు నెలల్లో 9మందిని బలితీసుకున్న పులి

**పాట్నా:** బీహార్‌లో 9మందిని చంపిన పులి చివరికి పోలీసుల తుపాకీ గుం డ్లకు బలైంది. నేషనల్ టైగర్ కన్సర్వేషన్ అథార్టీ అనుమతితో బీహార్ పోలీసులు ఆ పులిని కాల్చి చంపారు. వెస్ట్ చంపారన్ జిల్లా బాఘాలో పులిని చంపేశారు. 400మందితో పులిని దొరకబట్టేందుకు వలలతో వేటాడారు. వలలో చిక్కితే మత్తుమందు ఇవ్వాలనుకున్నారు. అయితే, పులి కనిపిం చినప్పటికీ బంధించేందుకు వీలు కాలేదు. ఆ క్రమంలో పులిని తుపాకీతో కాల్చి చంపారు. ఈ ఏడాది మే నెల నుంచి ఇప్పటివరకు 9మందిని పులి పొట్టనపెట్టుకుంది. దాంతో, వెస్ట్ చంపారన్ జిల్లాలోని స్థానికుల్లో ప్రభుత్వం పట్ల ఆగ్రహం వ్యక్తమైంది. వన్యప్రాణుల సంరక్షణ పేరిట మనుషులను చంపే జంతువులకు రక్షణ కల్పించడమేమిటన్న విమర్శలొచ్చాయి. ఇప్పుడు హాత మైన పులి వాల్మీకి టైగర్ రిజర్వ్‌లోనిది. ఈ పులి వల్ల మరణించినవారంతా ఆ ప్రాంతంలోని గ్రామీణ ప్రజలన్నది గమనార్హం.

## ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన సిఎం కెసిఆర్, గవర్నర్ తమిళిసై

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్8:** మహ్మద్ ప్రవక్త జన్మ దినోత్సవమైనో మిలాద్ ఉన్ నబీ'ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుభాకాంక్షలు తెలిపారు. సర్వ మానవ సమానత్వం,శాంతి స్థాపనే లక్ష్యంగా సాగిన మహ్మద్ ప్రవక్త బోధ నలతో స్ఫూర్తి పొందాలన్నారు. దేశంలో శాంతి,సామరస్యాలను పెంపొం దించేందుకు మరింతగా కృషి జరగాలని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భమైన మిలాద్ ఉన్ నబీని పురస్క రించుకుని గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మహద్ ప్రవక్త బోధనలు చేసిన మేరకు ముస్లిం సోదరులు సహనాన్ని, సోదర భావాన్ని,సామరస్యాన్ని, ఐక్యతను కొన సాగించాలని ఆమె పిలుపునిచ్చారు.

## రావులపాలెం కాల్పుల ఘటనలో ఏడుగురు అరెస్టు

### జువైనల్ కోర్టుకు మైనర్

**అమలాపురం,అక్టోబరు 8, ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం కాల్పుల ఘటనలో ఏడుగుర్ని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ సీహెచ్.సుధీర్ కుమార్‌రెడ్డి తెలిపారు.ఇదే కేసులో గతంలో ఒకరిని అరెస్ట్ చేసామని, శనివారం మరో ఆరుగురిని అరెస్ట్ చేసామని, అందులో ఒకమైనర్ ఉన్నాడని అమ లాపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్పీ తెలి పారు. రావులపాలెంకు చెందిన గుడిమెట్ల ఆదిత్యారెడ్డిపై సెప్టెంబర్ 27న కాల్పులు జరిగిన ఘటనపై సాగిరాజు అప్పల త్రినాథవర్మ, పొలుమాటి సుధీర్‌కుమార్, పితాని భగత్ నాగ దుర్గాప్రసాద్, కడలి సుధీర్‌కుమార్, యర్రంశెట్టి మురళీకృష్ణ, ఎస్.కె.రబ్బానీతో పాటు బాల నేరస్తుడును అరెస్ట్ చేసామని తెలిపారు. వ్యసనాలకు బానిసలై, సులువుగా డబ్బు సంపాదించాలనే దురభిప్రాయంతో అందరూ ఏకస్తులై ధని కులు, వడ్డీలకు అప్పులిచ్చేవారి మీద నిఘా పెట్టుకుని వారింట్లో అనుకూలమైన సమయాల్లో నేరాలకు పాల్పడాలనుకున్నారని తెలిపారు. ఎంచుకున్నవారిని బంధించి వారింట్లో ఉన్న నగలు,నగదును దోచు కుని,వారిని కిడ్నాప్ చేసి,అధిక మొత్తంలో ఇంకా డబ్బులు డిమాండ్ చేసి తీసు కోవాలని వారి నిర్ణయం అని తెలిపారు. ఆ నేరం చేసే సమయంలో ఎవరైనా అడ్డువచ్చినా, పట్టుకోవాలని ప్రయత్నించినాఅవసరమైతే కాల్పులు జరిపిచంపాలని,వారిని బంధించే సమ యంలో యాసిడ్‌కూడా వారిపై చల్లాలని,మత్తు ఇంజక్షన్ కూడా చేయాలని, ఒక వేళ ఇంటిలోపల ఉన్నవారు తలుపులు తీయ కపోతే బాంబులు వేసి తలుపులు బద్దలు కొట్టి లోనికి వెళ్లాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నారని తెలిపారు.

# నవంబరు 14 నుంచి ప్లాట్లు, స్థలాల అమ్మకానికి రంగం సిద్ధం

### ఆస్తుల విక్రయాలపై పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ సమీక్ష

**హైదరాబాద్, అక్టోబరు 8 ప్రభాతవార్త:**రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి ప్రభుత్వ స్థలాలను అమ్మకాలు చేయాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. రాష్ట్రంలోని 10 జిల్లాలో 19 ఆస్తుల విక్రయాలకు సం బంధించి ఈనెల 11వ తేదిన నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమ్మకం కోసం నవంబరు 14నుంచి వేలం నిర్వహించనున్నారు. మొత్తం 2774 ఖాళీ ప్లాట్లు, 485 ఇళ్లు, 25 ఎకరాల స్థలాన్ని విక్రయించనున్నారు. ఆదాయ సమీ కరణలో భాగంగా ప్రభుత్వం మరికొన్ని ఆస్తులను విక్రయిం చనుంది. ఇప్పటికే ఖాళీ స్థలాలు, రాజీవ్ స్వగృహ ప్లాట్లను విక్ర యించగా, తాజాగా రాజీవ్ స్వగృహ సహా ఇతర ఆస్తులను విక్ర యించనుంది. అందులో భాగంగానే ఖాళీ పాట్లు, ఇళ్లు, స్థలాలును విక్రయించాలని, దీనికి సంబంధించి పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునిల్ శర్మ, ఆదిలాబాద్, కరీంనగర్, మహ బూబ్‌నగర్, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్‌లు, ఖమ్మం కమిషనర్, హెచ్‌ఎండిఎ, రాజీవవ్ స్వగృహ, టిఎస్‌ఐఐసి అధికారులు పాల్గొన్నారు. 10 జిల్లాలో 19 ఆస్తులకు సంబంధించి ఈనెల 11నోటిఫికేషన్ జారీ చేయ నున్నారు. మొత్తం 2174ఖాళీ ప్లాట్లు, 485 ఇళ్లు, 25 ఎకరాల స్థలాన్ని విక్రయించనున్నారు. ఆదిలాబాద్, మహబూ బ్‌నగర్, నిజామాబాద్, కామారెడ్డి, నల్గొండ, కరీంనగర్, మేడ్చేల్, మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో ప్లాట్లు అమ్మకానికి పెట్టను న్నారు. కామారెడ్డి, నల్గొండ, జిల్లాల్లో ఇళ్లను, వికరాబాద్, ఖమ్మం జిల్లాల్లో భూములను విక్రయించనున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో భూములను హెచ్‌ఎండిఎ, టిఎస్‌ఐఐసి ఆధ్వర్యంలో ఒఈ వేలం ద్వారా విక్రయిస్తారు. జిల్లాల్లో మాత్రం ఈ వేలతో పాటు ప్రత్యక్ష వేలం కూడా నిర్వ హించనున్నారు. ఈనెల11వ తేదిన నోటిఫికేష్ జారీ చేసేం దుకు సిద్ధంగా ఉండాలని అధికారులను అరవింద్‌కుమార్ ఆదే శించారు. పెం డింగ్‌లో ఉన్న అనుమతులు, అభివృద్దిన్ద పను లను వేగవంతం చేయాలన్నారు. ప్లాట్లు, లేవుట్‌లకు సం బంధించి అన్నివివ రాలను వెబ్‌సైట్ పొందుపరచాలని, స్థానికంగా ప్రకటనలు ఇవ్వాలని అరవింద్‌కుమార్ అధికారులకు సూచించారు.

## డిసెంబర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్

≫ నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తూ,వారికి ఉపాధి అవకాశాలు పెంచడమే టిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని కెటిఆర్ ప్రకటించారు. 547 ఎకరాల్లో విస్తరించి,589 ఎంఎస్ఎంఈ యూనిట్ల స్థాపనకు వీలుగా ఏర్పాటు చేసిన దండుమ ల్కాపురం ఎంఎస్ఎంఈ-గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ ద్వారా ప్రత్యక్షంగా 20వేల మందిక,పరోక్షంగా 16వేల మందికి ఉపాధి లభిస్తుందని కెటిఆర్ పేర్కొన్నారు.

## తాంత్రికుడు చెప్పాడని కేబినెట్‌లో మహిళలకు చోటులేదు!

≫ దక్కలేదని, ప్రతిపక్షాలు మీడియా ప్రశ్నించడంతో మహిళలకు మంత్రివర్గం లో చోటు దక్కిందన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని, టిఆర్ఎస్ హయాంలో తెలంగాణకు రూ.3లక్షల కోట్లకు పైగా అప్పు చేసి ప్రజలపై భారం మోపారని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారన, కానీ చుక్కనీరు రాలేదన్నారు. నియమకాలన్న కెసిఆర్ రాష్ట్రంలో ఎందుకు ఉద్యోగాలు భర్తీ చేయట్లేదన్నారు. టిఆర్ఎస్ సర్కార్ నీళ్లు,నిధులు, నియామకాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మహిళలను మంత్రివర్గంలో పెట్టుకుంటే మంచిది కాదని తాంత్రికుడు చెప్పడంతో మహిళలకు అవకాశం కల్పించలేదన్నారు. రాష్ట్ర ప్రజలు కష్టాల్లో ఉన్నారు. మంత్రాలు, తంత్రాలు నెపంతో కెసిఆర్ సచివాలయానికి వెళ్లలేదన్నారు. తెలుగు,తెలంగాణను మర్చిపోతున్న టిఆర్ఎస్ దేశానికి ఏంచేస్తుందని నిర్మలా సీతారామన్ విమర్శిం చారు. టిఆర్ఎస్ హయాంలో తెలంగాణకు రూ.3లక్షల కోట్లకు పైగా అప్పు చేసి ప్రజలపై భారం మోపారని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఆరోపించారు.

## మునుగోడులో.. తేలేదెవరో!

≫ తెలిసిందే. గత ఉప ఎన్నికలకు భిన్నంగా మునుగోడు ఉప ఎన్నికల్లో పాల్వాయి స్రవంతిని అభ్యర్థిగా ముందే ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ,ఇప్పటికే క్షేత్ర స్థాయి ప్రచారాలను నిర్వహిస్తోంది. స్థానిక నేతల అభిప్రాయాలు,సర్వేల ఆధారంగా అభ్యర్థిని నిర్ణయించిన నేపథ్యంలో ఈ విషయంలో సానుకూలత కూడా ఉంది. కేంద్ర,రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బిజెపి,టిఆర్ఎస్ పార్టీలతో ఆర్థిక పరంగా పోటీ పడలేక పోతున్నామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. పోలింగ్‌కు వారం ముందు తెలంగాణలో ప్రారంభం కానున్న రాహుల్ గాంధీ మునుగోడు ఉప ఎన్నికకు ఉపకరిస్తుందా? లేక సమస్యలు సృష్టిస్తుందా? అనే చర్చ కాంగ్రెస్‌లో సాగుతోంది. రాహుల్‌కు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తే ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు గెలుపునకు సహకారం కావచ్చునని కూడా అంచనా వేస్తున్నారు. తెలంగాణలో టిడిపిని బలోపేతం చేసేందుకు ఆ పార్టీ సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు పార్టీ సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. అయితే మునుగోడు ఉప ఎన్నిక బరిలో ఉండాలా?లేదా? అన్న దానిపై అధి ష్ఠానం నిర్ణయం కోసం స్థానిక నేతలు వేచి చూస్తున్నారు. ఈ మేరకు పార్టీ ముఖ్యనేతలతో సమావేశాన్ని నిర్వహించి, తాజా పరిస్థితులపై చర్చించారు. గతంలో మునుగోడు నియోజకవర్గంలో టిడిపికి దాదాపు 5వేల సభ్యత్వం ఉంది. మరోసారి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే మునుగో డులో అభ్యర్థిని నిలబెట్టి తమ సత్తా ఏమిటో తేల్చుకుందామని పలువురు నేతలు అధిష్ఠానంతో చర్చలు జరిపారు.

## 23 నుంచే రాష్ట్రంలో రాహుల్ యాత్ర

≫ భవిష్యత్తుకు కీలకమైన రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ఒకేసారి వచ్చాయి. ఈనెల 17న నామినేషన్ల ఉపసంహారణ గడువు పూర్తవుతుంది. ఆ రోజు నుంచి ప్రధాన పార్టీల పోటా పోటీ ప్రచారం ముమ్మరం కానుంది. నవంబర్ 3న పోలింగ్ ఉంటుంది. మరోవైపున భారత్ జోడో యాత్రలో భాగంగా నిర్ధేశిత సమయం ప్రకారం ఈనెల 24న రాహుల్ పాదయాత్ర తెలంగాణలోకి ప్రవేశించాల్సి ఉంటుంది. తాజా సమాచారం ప్రకారం ఒక రోజు ముందే ఈనెల 23న రాహుల్ పాదయాత్ర తెలంగాణలో ప్రవేశించనుంది.దీపావళి సందర్భంగా 24,25తేదీల్లో రాహుల్ పాదయా త్రకు బ్రేక్ పడింది. తిరిగి 26 నుంచి పాదయాత్ర కొనసాగిస్తారు. తెలంగాణలో 15రోజుల పాటు రాహుల్ యాత్రకొనసాగనుంది, మునుగోడు పోలిం గ్‌కు వారం ముందు తెలంగాణలోకి ప్రవేశించనున్న రాహుల్ పాదయాత్ర, పోలింగ్ పూర్తయి ఫలితాలు వెలువడిన తర్వాత కూడా కొనసాగనుంది. ఇటు రాహుల్‌గాంధీ పాద యాత్ర, ఇటు మునుగోడు ఉప ఎన్నిక అత్యంత కీలకమైనవి కావడంతో రెంటినీ సమన్వయం చేసుకోవడ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు సవాల్‌గా మారింది.

## రెండో రోజున 12 గంటలు పైగా జెసి

≫ 4గా మార్చి విక్రయించారని ఈడీ చెబుతోంది. ఇలాచేయడం నేరంగా ఈడీ అధికారులు వాదిస్తు న్నారు. ఈ కేసులకు సంబంధించిన విచార ణ నిమిత్తం శుక్రవారం నాడు ప్రభాకర్ రెడ్డి తో పాటు ఆయన కుమారుడు అస్మిత్ రెడ్డి కూడా విచారణకు హాజరవడం తెలిసిందే. శుక్రవారం నాడు వీరిని తొమ్మిది గం టల పాటు విచారించారు. కాగా శనివారం నాడు జెసి ప్రభాకర్ రెడ్డిని నాలుగు గంటలకు పైగా విచారించారని సమాచారం.

## ఇద్దరం ఉన్నాం

≫తెలంగాణ కేబినెట్‌లో ఉన్నారన్న కనీస సమా చారం మీకు తెలియకపోవడం బాధాకరమని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.ఈ మేరకు నిర్మలా సీతా రామన్ చేసినవ్యాఖ్యలవీడియోను కూడా పంచుకున్నారు.


# కొత్త ప్రాజెక్టుపై సర్వత్రా ఆసక్తి



యంగ్‌హీరో ఎన్టీఆర్ తర్వాతి ప్రాజెక్టు ఎపుడెపులా అని ఆయన అభిమానులు వెయిట్ చేస్తున్నారు.. కాగా తారక్ కెరీర్‌లో30వ ప్రాజెక్టుపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ ఈచిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఎన్టీఆర్ కొరటాల కాంబినేషన్‌కావటంతో సర్వత్రా ఆసక్తి ఏర్పడింది.. అయితే ఈచిత్రం టీంనుంచి చిన్న అప్‌డేట్ వస్తుందని భావిస్తున్నారు.. తాజాగా ఓ ఆసక్తికరమైన టాక్ విన్పిస్తోంది.. ఈ నెల 10న ఈచిత్రానికి సంబందించి ఒక అప్‌డేట్ వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది.. ఈ భారీ ప్రాజెక్టుకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంయుక్తంగా ఈచిత్రాన్ని తెరకెక్కించబోతున్నాయి. పూర్తి వివరాలు తెలియాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయాల్సిందే మరి.

# వన్ ఆఫ్‌ది బెస్ట్ మూవీ అవుతుంది: నిర్మాత ప్రసాద వి.పొట్లూరి

యంగ్ హీరో విశ్వక్ సేన్ , మిథిలా పాల్కర్ , ఆశాభట్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం ఓరిదేవుడా.. ఈసినిమాను అనౌన్స్ చేసిన రోజు నుంచి అందరి దృష్టిని ఆకర్షించింది.. ప్రసాద్ వి.పొట్లూరి నిర్మాతగా, అశ్వత్ మారి ముత్తు ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.. స్టార్ హీరో వెంకటేష్ ఇందులో దేవుడు పాత్రలో కన్పించబోతున్నారు.. ఈసినిమానుదీపావళి సందర్భంగా అక్టోబర్ 21న



విడుదల చేస్తున్నారు.. తాజాగా ఈచిత్రం ట్రైలర్ ను విడుదల చేశారు. డైరెక్టర్ మాట్లాడుతూ, నన్ను తెలుగు సినిమాకు పరిచయం చేస్తున్న పివిపిగారికి ముందుగా ధన్యవాదాలు అని అన్నారు. తెలుగులో సినిమా చేయాలనేది నా డ్రీమ్ అని అన్నారు. ఓరి దేవుడాతో పూర్తయిందన్నారు. తెలుగు ఆడియెన్స్ అందరికీ ఈసినిమాను డేడికేట్ చేస్తున్నానని అన్నారు.. అందరికీ ట్రైలర్ నచ్చిఉంటుందని అనుకుంటున్నానని అన్నారు.. నిర్మాత ప్రసాద్ వి. పొట్లూరి మాట్లాడుతూ, మా బ్యానర్‌లోవచ్చిన ఊపిరి, ఎవరు, క్షణం, ఘాజీ, బలుపు, మహర్షి అన్నింటినీ ఆదరించారన్నారు.. ప్రతి సినిమాకు డిఫరెంట్‌కాన్సెప్ట్‌తో చేసుకుంటూ వచ్చామన్నారు.. అయితే ఓ యూత్‌ఫుల్ సినిమా చేయలేదే అని అనుకునేవాడినని అన్నారు. మంచి క్వాలిటీ ఉన్న సినిమా అన్నారు. అక్టోబర్ 21న విడుదల చేస్తున్నామని తెలిపారు.. కార్యక్రమంలో ఆశాభట్, మిథిలా పాల్కర్, హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ, ఈచిత్రంలో కాన్ఫిడెంట్‌తో ఉన్నామన్నారు. ట్రైలర్ అందరికీ నచ్చి ఉంటుందని, సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే నమ్మకం ఉందన్నారు.

# నిన్నే పెళ్లాడతా...రిలీజ్ డేట్ ఫిక్స్


ఈశ్వరీ ఆర్ట్స్, అంబికా ఆర్ట్స్ పతాకాలపై స్టార్ హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్ సోదరుడు అమన్‌హీరోగా నటిస్తున్న చిత్రం నిన్నే పెళ్లాడతా... సిద్ధికా శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది.. వైకుంఠ బోను దర్శకత్వం వహిస్తున్నారు. వెలుగోడు శ్రీధర్‌బాబు, బొల్లినేనిరాజశేఖర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం నుంచి విడుదలైన ట్రైలర్‌కు, పాటలకు మంచి స్పందన వచ్చింది. అన్ని



కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈచిత్రం ఈనెల 14న విడుదల కాబోతోంది.. ఈసందర్భగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. హీరో విశ్వక్‌సేన్, సిద్దు జొన్నలగడ్డ, డైలాగ్ కింగ్ సాయి కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. సాయికుమార్ మాట్లాడుతూ, దర్శకుడు ఈచిత్రా న్ని చాలా బాగా తీశారన్నారు.. ఇందులోమంచి డైలాగులు ఉన్నాయన్నారు. నిర్మాతలు మంచి కథను, మంచి టైటిల్‌ను , మంచి క్యాస్టింగ్‌ను సెలక్ట్‌చేసకుని తీసిన సినిమా అన్నారు. సాంగ్స్ అద్భుతంగా ఉంటాయన్నారు.. ఈనెల 14న వస్తున్న ఈచిత్రం బిగ్ హిట్ అవ్వాలని కోరుకుంటు న్నట్టు తెలిపారు. కార్యక్రమంలో హీరో విశ్వక్‌సేన్, హీరో సిద్దు జొన్నలగడ్డ, చిత్ర నిర్మాతలు బొల్లినేని రాజశేఖర్ చౌదరి, వెలుగోడు శ్రీధర్‌బాబు, చిత్ర దర్శకుడు వైకుంఠ బోను, చిత్ర హీరో అమన్, కోప్రొడ్యూసర్ సాయి కిరణ్ కోనేరి, నటుడు గగన్ విహారి,సంగీత దర్శకుడు నవనీత్ మాట్లాడారు.

# 'శరపంజరం' నుంచి పాట విడుదల

గంగిరెద్దుల అబ్బాయి జోగిని అమ్మాయిప్రేమలో పడితే ఏం జరిగింది.. ఆ ఊరి దొర , గ్రామప్రజలు వీరిపై ఎలాంటి వ్యతిరేకత కనపరిచారు.. అనే పల్లెటూరు నేపథ్యంలో సాగే కథాంశంతోవస్తున్న జీనో బడ్జెట్ చిత్రం శరపంజరం.. దోస్తాన్‌ఫిలిమ్స్ పతాకంపై టి.గణపతిరెడ్డి, మామిడి హరికృష్ణ సహకారంతో నవీన్‌కుమార్ గట్టు, లయ జంటగా నవీన్‌కుమార్ గట్టు దర్శకత్వంలోవస్తున్న ఈచిత్రం



లోని రావయ్యానందనా రాజానందన.. రెండవ పాటను ప్రముఖ జానపద కళాకారుడు గిద్దె రాంనర్సయ్యరాసి పాడిన ఈ పాటను ఇటీవల లేడీ సూపర్‌స్టార్ విజయశాంతి విడుదల చేశారు. ఈసందర్భంగా విజయశాంతిమాట్లాడారు. పల్లెదనం కళ్లకు కట్టినట్టు కనబడుతుంది అన్నారు. ఆనాడు దొరలు తమ స్వార్థం కోసం ఆడవాళ్లను ఎలా వాడుకుంటున్నారో అందరికీ తెలిసిన విషయమే.. ఈనాటి దొర కూడ ఎలా చేస్తున్నారో తెలియని విషయంకాదన్నారు.. ఈ సినిమా ఒక నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఈ జీరో బడ్జెట్ సినిమా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు.. కార్యక్రమం లో గణపతిరెడ్డి, సంగీత దర్శకుడు మల్లిక్, దర్శకుడు నవీన్‌కుమార్ గట్టు మాట్లాడారు.

# 'నా వెంటపడుతున్న చిన్నాడెవడమ్మా'

జివిఆర్‌ఫిల్మ్ మేకర్స్ సమర్పణలో రాజధాని ఆర్ట్ మూవీస్ బ్యానర్‌పై హుషారు లాంటి సూపర్‌హిట్ చిత్రంలో నటించిన తేజ్ కూరపాటి , అఖిల ఆకర్షణ జంటగా వెంకట్ పందెల దర్శకత్వంలో ముల్లేటి నాగేశ్వరరావు నిర్మాణ సారధ్యలోముల్లేటి కమలాక్షి, గుబ్బల వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'నా వెంట పడుతున్న చిన్నాడెవడమ్మా' ఈచిత్రం నుంచివిడుదలైన పాటలకుమంచి స్పందన వచ్చింది.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని అక్టోబర్ 14న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తెలుగు




నిర్మాతల మండలి కార్యదర్శి మోహన్ వడ్లపట్ల మాట్లాడుతూ, టీజర్ చాలా బాగుందన్నారు. ఈ చిత్రం తప్పకుండా హిట్ అవ్వా లని కోరుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌సి వడ్లపట్ల చౌదరి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ముల్లేటి నాగేశ్వరరావు, చిత్ర నిర్మాతలు ముల్లేటి కమలాక్షి, గుబ్బల వెంకటేశ్వరావు, చిత్ర దర్శకుడు వెంకట్ వందెల, చిత్ర హీరో తేజ్ కూరపాటి, హీరోయిన్ అఖిల తదితరులు మాట్లాడారు.



న్యూ ఫొటోలుక్ పూజాహెగ్డే

## అందరికీ నచ్చుతుంది: మాళవిక సతీషన్

విశ్వంత్ దుడ్డుంపూడి, మాళవిక సతీషన్ ప్రధానపాత్రల్లో సంతోష్ కంభంపాటి దర్శకత్వంలోతెరకెక్కిన రోమ్ కామ్ బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్..స్వస్తిక సినిమా , ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై వేణుమాధవ్ పెద్ది, కె.నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్నారు.. ఈనెల 14న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో హీరోయిన్ మాళవిక సతీషన్ మీడియాతో మాట్లాడారు..



**బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్ కథలోమీకు నచ్చిన అంశాలు?**

సినిమా టైటిల్ చూసి ఇది బోల్డ్ ఫిలిం అనుకుంటారు.. కానీ ఇది చాలా క్లీన్ మూవీ యుబైఎ మూవీ.. నటనకు చాలా ఆస్కారం ఉండే సినిమా ఇది.. ఎమోషన్, కామెడీ ఇలా అన్ని కోణాలు , 

### తెలుగు గొప్పతనం అదే

చూపించే అవకాశం దొరికింది.. చాలా వైవిధ్యమైన కాన్సెప్ట్ ఉంటుంది..

**ఇందులోమీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో దివ్య అనే పాత్రలో కన్పిస్తా.. నా రియల్ లైఫ్‌కి దగ్గరగా ఉండే పాత్ర ఇది.. చాలా బబ్లీగా ఉంటుంది.. బేసిగ్గా సినిమాల్లో అమ్మాయి వెనుక అబ్బాయి తిరుగుతాడు.. కానీ ఇందులో అమ్మాయే అబ్బాయి వెనుక తిరుగుతుంది.. కథలోమంచి ఎమోషనల్ జర్నీ ఉంటుంది.. కాన్సెప్ట్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది.. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉంది.. థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఉన్న సినిమా ఇది... కోవిడ్ కారణంగా ఆలస్యమైనప్పటికీ ముందు అనుకున్నట్టే థియేటర్లలోనే విడుదల చేస్తున్నాం..

**హీరోవిశ్వంత్ గురించి?**

తను ఇంట్రోవర్ట్.. నేను ఎక్స్ ట్రోవర్ట్... ఇద్దరిమధ్య టామ్ అండ్‌జెర్రీ గేమ్‌లా ఉంటుంది.. నేను జర్రీ(నవ్వుతూ)

**ఈ కథలో మిమ్మల్ని తీసుకోవటానికి కారణం?**

నా కవర్ వీడియో సాంగ్ చూసి డైరెక్టర్ సంతోష్‌గారు ఆడిషన్స్‌కు పిలిచారు.. ఆడిషన్స్ ఇచ్చాను..ఆ పాత్రకు నేను సరిపోతానని ఫైనల్ చేశారు.. ఆయనతోనే మరో సినిమాకూడ చేస్తున్నాం..

**నిర్మాతల గురించి?**

వేణుగారు, నిరంజన్‌రెడ్డిగారు ఈచిత్రానికి బ్యాక్‌బోన్స్.. వేణుగారు ఈసినిమా కోసంచాలా కష్ట పడ్డారు. ఎక్కడా రాజీపడకుండా సినిమానునిర్మించారు.

**మీ జర్నీలో ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారు?**

నా జర్నీచాలా హాయిగా జరుగుతోంది.. తెలుగు సినిమా పరిశ్రమ ఎవరికైనా స్వాగతిస్తుంది.. తెలుగులో ఉన్నగొప్పతనం అది..

**ఎలాంటి పాత్రలు చేయాలని అనుకుంటున్నారు?**

పాత్రల విషయంలో నాకు ఒక విష్‌లిస్టు ఉంది.. డిఫెన్స్ ఆఫీసర్‌గా చేయాలని ఉంది.. అలాగేమంచి స్పోర్ట్స్ సినిమా, బయోపిక్ చేయాలని ఉంది.. అలాగే రాజమౌళిగారిసినిమాలో చేయాలని ఉంది.. అడివిశేష్, నటన నచ్చుతుంది.. అలాగే నాగశౌర్య, అఖిల్ అంటే ఇష్టం.

# తెలుగు రాష్ట్రాల్లో అద్భుతమైన స్పందన

ప్రభాస్ శ్రీరాముడు పాత్రలో నటిస్తున్న ఇతిహాసిక చిత్రం ఆదిపురుష్... ఈ సినిమా త్రీడీ వెర్షన్ టీజర్‌ను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో 60థియేటర్లలో విడుదల చేశారు. ఈటీజర్‌ను త్రీడీ ఫార్మాట్‌లో చూసిన ప్రేక్షకులు అద్భుతంగా ఉందంటూ ప్రశంసిస్తున్నారు. టీజర్ గూస్ బంప్స్, త్రీడీలో టీజర్‌ను బాగా ఎంజాయ్ చేశారు.. టీజర్ చూస్తుంటే సినిమా ఎంత అద్భుతంగా ఉండబోతుందో అర్థమవుతోంది.. అంటూ వాళ్లు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.. ఇటీవల టీజర్‌ను అయోధ్య నగరంలో విడుదల చేసిన టీం త్రీడీ వెర్షన్ టీజర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ



కార్యక్రమంలో ప్రభాస్ అండ్ టీం మాట్లాడుతూ ప్రేక్షకులనుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఈచిత్రాన్ని పౌరాణిక గాథ రామాయణం నేపథ్యంతో దర్శకుడు ఓం రౌత్ తెరకెక్కిస్తున్నారు.. టిసిరీస్, రెట్రోఫైల్స్ ప్రొడక్షన్స్ పతాకంపై వంశీ ప్రమోద్, నిర్మాతంలో భాగమయ్యారు.. కృతిసనోన్ సీతగా , సైఫ్ ఆలీఖాన్‌రావణాసుడు పాత్రల్లోనటిస్తున్నారు. ఐమాక్స్ ,త్రీడీ ఫార్మాట్‌లో వచ్చే సంక్రాంతి పండక్కి జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోందన్నారు.

# శ్రీ సింహా కొత్త చిత్రం 'బాగ్ సాలే'

నేటి తరం ప్రేక్షకులను అలరించే సరికొత్త కథతో యువ హీరోశ్రీ సింహా కొత్తచిత్రం బాగ్ సాలే ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ప్రణీత్ సాయి దర్శకత్వంలో క్రైమ్ కామెడీగా తెరకెక్కుతున్న ఈచిత్రానిన వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్, బిగ్‌బెన్, సినీ వ్యాలీ మూవీస్ సినిమా బ్యానర్లపై అరుజన్ దాస్యన్, యష్ గంగినేని , కళ్యాణ్ సింగనమల నిర్మిస్తున్నారు. టైటిల్ , ఫస్ట్‌లుక్ విడుదల సందర్భంగా నిర్మాత అరుజన్ దాస్యన్ మాట్లాడారు.. ఈతరం ప్రేక్షకులను అలరించే కథతో థ్రిల్లింగ్ క్రైమ్ కామెడీగా తెరకెక్కుతున్న మా చిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేస్తున్నామన్నారు.. ప్రణీత్‌సాయి దర్శకత్వంలో యువ హీరో శ్రీసింహా, అర్జున్ పాత్రలో నటిస్తున్నాడని తెలిపారు. ఏం చేసైనా సరే అనుకున్నది సాధించాలనుకునే ఒక యువకుడి పాత్రచుట్టూ తిరిగే కథే ఈచిత్రమన్నారు.. ఇందులో రాజీవ్‌కనకాల, వైవా హర్ష, సత్య సుదర్శన్, వర్షిణి తదితరులు నటిస్తున్నారని తెలిపారు. కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటూ విడుదలకుసిద్ధంగా ఉందని తెలిపారు.



# ధార్వి క్రియేషన్ తొలి చిత్రం

తెలుగులో మరో సస్పెన్స్ థ్రిల్లర్ తెరకెక్కుతోంది.. ధార్వి క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం1 చిత్రం స్క్రిప్టు పూజా కార్యక్రమం ఇటీవల లాంఛనంగా జరిగింది.. ఉత్తేజ్, బ్రహ్మాజీ, ప్రభాస్ శీను, ప్రొఫెసర్ దేవన్న, బేబి ధార్వి కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రాన్ని లెక్కల మహేంద్రారెడ్డి నిర్మిస్తున్నారు.



వూర శ్రీను దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమాపూజా కార్యక్రమంలో డైరెక్టర్ వి.సముద్ర, నిరా మ్రత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, మన్నెపల్లి అప్పారావు, శ్రీలక్ష్మి, పి.జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.. ముఖ్యఅతిథుల చేతులమీదుగా స్క్రిప్టును డైరెక్టర్‌కు అందజేశారు. ఈనెల 25నుంచి ఈసినిమా రెగ్యులర్‌షూటింగ్ ప్రారంభించనున్నారు. హీరోహీరోయిన్లు కొత్తవారు నటిస్తున్నారు.

# వరుస చిత్రాలతో బోలెడు ఆశలు

యంగ్ బ్యూటీ శ్రీలీల.. పెళ్లి సందడి సినిమాతో తెలుగుతెరకు పరిచయమైన సంగతి తెలిసిందే.. ప్రస్తుతం ఈ భామ మంచి అవకాశాలను సొంతం చేసుకుంటోంది.. మాస్‌మహారాజా రవితేజతోకలిసి ధమాకా చిత్రంలో నటిస్తోంది.. ఈచిత్రా నికి సంబంధించి ఆమె ఫొటోలు వైరల్ అయి కూర్చున్నాయి కూడ.. అంతేకా కుండా వారాహి చలనచిత్రం బ్యానర్‌లో ఓ ప్రాజెక్టుకు కమిట్ అయ్యింది.. ఈచిత్రం తెలుగు, కన్నడ, భాషల్లో రూపుదిద్దుకోనుంది.. కాగా ఈచిత్రంఅమ్మడికి కన్నడలో ఐదో సినిమాగా రాబోతోంది.. వీటితోపాటు రామ్, బోయపాటి కాంబో ఓ ప్రాజెక్టులో ఆఫర్ దక్కించుకుంది.. ఏదెలా ఉన్నా ఆమెచేస్తున్న చిత్రాలు కెరీర్ విజయపథంలో నడిపిస్తాయని భావిస్తున్నారు.



# వర్షాకాలంలో ఫేస్ ప్యాక్స్

వర్షాలు కురుస్తున్నాయి దాని ప్రభావం చర్మ సౌందర్యంపైన పడుతుంది. చర్మ సంబంధిత సమస్యలు రాకుండా ఫేస్‌ప్యాక్ వేసుకోవడం ద్వారా సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. వర్షాకాలంలో చర్మ సంరక్షకు ఉపయెగపడే ఫేస్‌ప్యాక్‌లు.. మీరు కూడా వీటిని ప్రయత్నించి చర్మాన్ని సంరక్షించుకుంటారు కదూ..!



**రోజ్‌వాటర్‌తో..** పావు కప్పు రోజ్‌వాటర్‌ని తీసుకొని దానికి టేబుల్‌స్పూన్ చందనం పొడి, పావు చెంచి పసుపుని జత చేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని అరగంట తర్వాత చల్లటి నీటితో శుశ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల ట్యాన్, పొక్కుల వంటివి తొలగిపోయి ముఖ చర్మం నిగారింపును సంతరించు కుంటుంది. పసుపు, చందనంలో ఉన్న ఔషధ గుణాలు చర్మ సంబంధిత అలర్జీలు రాకుండా చేస్తాయి.



**గ్రీన్‌టీతో..** రెండు టేబుల్‌స్పూన్ల గ్రీన్ టీపొడి తీసుకోవాలి. దీనికి ఒక టేబుల్ స్పూన్ పెరుగు, రెండు చుక్కల బాదం నూనె జత చేసి బ్లెండర్‌తో బాగా మెత్తగా అయ్యే వరకు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మెడకు పట్టించాలి. ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఈ మిశ్రమంలో బాదం నూనెకు బదులు మీ చర్మతత్వానికి సరిపడే ఇతర అత్యవసర నూనెల్ని సైతం ఉపయో గించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ వేసు కోడం వల్ల దురద, ఇతర చర్మ సంబంధిత సమస్యలు దరి చేరవు.



**ముల్లంగితో..** ముల్లంగిలో సగభాగం తీసుకొని దాన్ని మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి దీనికి కొద్ది నిమ్మరసం జత చేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని పది నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. అనంతరం గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. దీనివల్ల ముఖ చర్మానికి రక్తప్రసరణ బాగా జరుగుతుంది. నిమ్మలో ఉన్న విటమిన్ 'సి' చర్మానికి పోషణ నివ్వడంతో పాటు అలర్జీలు రాకుండా చూస్తుంది.



**కోడిగుడ్డు తెల్ల సొనతో..** గుడ్డులోని తెల్లసొనకు చెంచా తేనె జతచేసి బ్లెండర్‌తో బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి దట్టంగా పట్టించాలి. ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం క్లెన్సర్‌గా పని చేసి ముఖాన్ని శుభ్రం చేస్తుంది. అలాగే మేను జిడ్డుగా మారకుండా కాపాడుతుంది.

**పుదీనాతో .....** గుప్పెడు పుదీనా ఆకు లను తీసుకొని మెత్తగా చేసుకోవాలి. అరటిపండులో సగభాగాన్ని తీసుకొని దాన్ని కూడా మెత్తగా చేసుకోవాలి. ఈ రెండిటినీ బ్లెండర్‌తో బాగా కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. ఫేస్‌ప్యాక్ బాగా ఆరిన తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. అరటి చర్మానికి పోషణనిచ్చి తేమను కోల్పోకుండా చేస్తుంది. అలాగే బ్యాక్టీరియా నుంచి చర్మాన్ని రక్షించే గుణాలు పుదీనాలో ఉన్నాయి. ❑



# లక్షల జీతం వద్దని.. షూ లాండ్రీ తెరిచింది..

**యూనిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ.. ఇలంటి అంతర్జాతీయ సంస్థల్లో ఉద్యోగం, లక్షల్లో జీతం.. ఎవరైనా వదులుకుంటారా? కానీ బిహార్‌కు చెందిన షాజియా ఖైజర్ బంగారం లాంటి ఈ ఉద్యోగాన్ని వదులుకుంది. కారణం.. వ్యాపారం చేయాలన్న తపనే! ఈ పట్టుదలతోనే విదేశాల నుంచి స్వదేశానికి చేరుకున్న ఆమె.. చెప్పులు శుభ్రం చేసే లాండ్రీని ప్రారంభించాలనుకుంది. అప్పుడందరూ 'ఇంత చదువు చదివి చెప్పులు కుట్టే పని చేస్తావా? కుటుంబం పరువు తీస్తావా?' అని నానా మాటలూ అన్నారు. అయినా వెనకడుగు వేయని ఆమె.. 'కాలమే సమాధానం చెబుతుంద'ని నిర్ణయించుకుంది. ఈ ధైర్యమే ఇప్పుడు షాజియాను నలుగురిలో ఒక్కరిగా నిలబెట్టింది. వేల వ్యాపారం కాస్తా లక్షలకు పడగెత్తింది. ప్రస్తుతం సామాన్యులకే కాదు.. ప్రముఖులకూ పాదరక్షల సేవలు అందిస్తోన్న షాజయా కథ..**



ఎంతో మంది ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలకు స్ఫూర్తిదాయకం. షాజియాది బిహార్‌లోని భగల్‌పూర్. ఆమె తండ్రి ప్రభుత్వ అధికారి. ఉన్నత విద్యావంతుల కుటుంబమే అయినా సంప్రదాయ ముస్లిం నేపథ్యం కావడంతో చిన్ని వయసులోనే పెళ్లి చేసి ఆమెను అత్తారింటికి పంపాలనుకున్నారు ఆమె తల్లిదండ్రులు. కానీ అది ఆమెకు ఇష్టం లేదు. ఉన్నత చదువులు చదవాలని, ఆర్థిక స్వాతంత్రం పొందాలనేది ఇషాజియా కోరిక. అందుకే ఇక్కడుంటే మళ్లీ పెళ్లి ప్రస్తావన తీసుకొస్తారన్న ఉద్దేశంతో ఉన్నత చదువులు కోసం విదేశాలకు పయనమైందామె. ముస్లిం యువతిగా, ఆడపిల్లగా అక్కడా ఆమెకు కొంత వివక్ష ఎదురైంది. వాటన్నింటినీ ఎదుర్కొని చదువు కొనసాగించింది. ఫిజియోథెరపీలో డిగ్రీ పూర్తిచేశాక పెళ్లి చేసుకుంది షాజియా.

**అందుకే ఉద్యోగం వదిలేసింది!...** పెళ్లైనా తన భర్తపై ఆధారపడకూడదని నిర్ణయించుకున్న ఆమె.. రెండేళ్లపాటు స్థానిక పాఠశాలలో టీచర్‌గా పనిచేసింది. ఆపై యూనిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థల్లో పనిచేసే అవకాశం చేజిక్కించుకుంది. కానీ ఇవేవీ ఆమెకు సంతృప్తి నివ్వలేకపోయాయి. ఎందుకంటే ఆమె మనసంతా వ్యాపారం ప్రారంభించాలన్న ఆలోచన పైనే ఉంది. ఇందుకు భర్త ప్రోత్సాహం కూడా ఉండడంతో విదేశాల్లో ఉద్యోగం వదిలేసి స్వదేశానికి చేరుకుందామె. బిజినెస్ అయితే చేయాలనుకుంది. కానీ అందులోనూ అందరికంటే భిన్నంగా, అందరికీ ఉపయోగపడేలా ఉండలనుకుంది. ఈ క్రమంలోనే ఓ చిన్న పాటి పరిశోధన చేసింది షాజియా. అప్పుడే ఓ పత్రికలో షూ క్లీనింగ్ గురించి తెలుసుకుంది. వెంటనే నచ్చేయడంతో అదే తన వ్యాపార అంశంగా నిర్ణయించుకుందామె.



**'చెప్పులు కుడతావా?' అన్నారంతా !** వ్యాపార ప్రారంభానికి ముందు దీని గురించి మరికొంత పరిశోధన చేసింది షాజియా. ఈ క్రమంలో చెన్నైలోని 'సెంట్రల్ ఫుట్‌వేర్ ట్రెనింగ్ ఇన్‌స్టిట్యూట్‌'న సందర్శించి ఫుట్‌వేర్ డిజైనింగ్ టెక్నాలజీ గురించి తెలుసుకుంది. మరోవైపు నోయిడాలోని 'ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్'లో లెదర్ షూస్, దీనికి సంబంధించిన ముడి సామగ్రి గురించి మరిన్ని విషయాల్లో అవగాహన పెంచుకండుది. ఇలా సంపూర్ణ అవగాహన పెంచుకున్న ఆమె. 2016లో పాట్నాలో 'రివైవల్' పేరుతో తొలి షూ లాండ్రీ షాపు తెరిచింది.

సాధారణంగా చెప్పుల వ్యాపారమంటే అందరూ చులకనగా చూస్తారు. షాజియాకూ ఇలాంటి చెడు అనుభవాలే ఎదురయ్యాయి. బంధువులు, ఇరుగుపొరుగు వాళ్లు.. 'ఫిజియోథెరపిస్ట్‌గా హాయిగా ఏదైనా ఆసుపత్రిలో ఉద్యోగం ఏసుకోక.. ఇంత చదువు చదివి.. చెప్పుల వ్యాపారం చేస్తావా? అయినా పేరేదైతేనేం.. అదీ చెప్పులు కుట్టే వ్యాపారమేగా?' అంటూ దెప్పిపొడిచేవారు. 'ఇవన్నీ విని నా మనసు చివుక్కుమన్నా. కలమే వారి మాటలకు సమాధానం చెబుతుంది అనుకునేదాన్ని' అంటుంది షాజియా. సామాన్యుల దగ్గర్నుంచి సిఎం దాకా! కేవలం ఇద్దరే ఇద్దరు ఉద్యోగులతో తన స్టార్టప్‌ని ప్రారంభించిన షాజియా.. వేలల్లో ఉన్న వ్యాపారాన్ని ఇప్పుడు లక్షల్లో లాభాలొచ్చేలా అభివృద్ధి చేసింది. ఇదంతా తన తపనతోనే సాధ్యమైందంటోందామె. 'రివైవల్.. ఆ పేరులోనే ఉంది. తిరిగి పూర్వ కళ తీసుకురావడం అని' చెప్పులు, షూస్‌కు అవసరమైన రిపేర్లు చేసి.. శుభ్రం చేసి కొత్త వాటిలా మెరిపించమే మా లాండ్రీ సంస్థ ముఖ్యోద్ధేశంజ క్రమంగా ఈ వ్యాపారాన్ని ఇతర లెదర్ ఉత్పత్తులకే విస్తరించా. ప్రస్తుతం మా వద్ద చెప్పులు/ షూస్‌తో పాటు లెదర్ జాకెట్స్, బ్యాగ్స్, సోఫా, కార్పెట్, కుర్చీలు.. వంటివి కొత్త రూపు సంతరించుకుంటున్నాయి. కేవలం సామాన్యుల నుంచే కాదు. ప్రముఖుల నుంచీ మాకు ఆర్డర్లు అందుతున్నాయి. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్, ఇతర ప్రభుత్వ అధికారుల షూస్ కూడా సర్వీసింగ్ కోసం మా వద్దకొస్తుం టాయి. ఆన్‌లైన్‌లో ఒక్క రిక్వెస్ట్ పెడితే చాలు. వస్తువులు సేకరించడం, కొత్త వాటిలా చేసి తిరిగి వినియోగదారుల వద్దకు చేర్చడం మాదే బాధ్యత! అంతేకాదు. కస్టమర్ల ఆసక్తిని బట్టి ప్రత్యేకంగా షూస్/ ఫుట్‌వేర్‌ని తయరు చేసే సదుపాయం కూడా మా వద్ద అందు బాటు లో ఉంది. అంటూ తన సంస్థ కార్యకలాపాల గురించి చెప్పుకొచ్చింది లాండ్రీ లేడీ.

**ఉపాధి కల్పిస్తూ...** తనతో పాటు నలుగురూ అభివృద్ధి చెందాలనుకునే నైజం షాజియాది. అందుకే ఫుట్ సర్వీసింగ్ నైపుణ్యాల్ని మరింతమంది మహిళలకు పంచుతోంది. ఈ క్రమంలో వివిధ రాష్ట్రాల్లో అవగాహన సదస్సులు, వర్క్‌షాప్స్ ఏర్పాటు చేస్తూ దీనికి సంబంధించిన మెలకువలు నేర్పిస్తోందామె. ఈ క్రమంలో కొందరు మహిళలు స్థానికంగా షూ లాండ్రీ షాపులు పెట్టుకొని ఉపాధి పొందుతున్నారు. మరోవైపు.. పేదలకు ఉచితంగా పాదరక్షలు అందించేందుకు త్వరలోనే 'ఫుట్‌వేర్ డొనేషన్ క్యాంప్' కూడా ఏర్పాటు చేయనుననట్లు చెబుతోంది షాజియా. ఇలా తన వ్యాపార దక్షతకు, సేవలకు గుర్తింపు 'బిహార్ ఇంస్ట్రీస్ అసోసియేషన్' నుంచి బెస్ట్ స్టార్టప్ అవార్డు కూడా అందుకుందామె ( ఒకవేళ నేను షూ లాండ్రీ ప్రారంభించకుండా ఉద్యోగంలోనే కొనసాగితే ఇప్పుడు ఇంతమందికి నా పేరు తెలిసేదే కాదు. కాబట్టి ఎలాంటి అవాంతరాలు ఎదురైన సానకూల దృక్పథంతో ముందుకు సాగినప్పుడు అనుకున్నది సాధించగలం..' అంటూ తన మాటలతోనూ స్ఫూర్తి నింపుతోంది సక్సెస్‌ఫుల్ షాజియా. .❑

## చెలి చిట్కా

పచ్చి కొబ్బరి చిప్పల లోపల కొద్దిగా నిమ్మరసం రాస్తే వారం తాజాగా ఉంటాయి.

# మనసు తేలికపరచుకోండి !

పంచుకోండి.. ఆలోచనైనా, బాధైనా మనలో చాలా మందికి లోపలే దాచుకోవడం అలవాటు. చెబితే ఏమనుకుంటారో, హేళన చేస్తారేమోననే భయం. కానీ మాట్లాడండి. చిన్నచూపు చూస్తారనిపిస్తే జనరల్ అంశంగా అయినా చర్చించండి.

2. పెయింటింగ్ .. అయ్యో నాకు రాదే! అనుకోకండి. పోటీలకేం వెళ్లడం లేదు. సరదాకి ప్రయత్నిస్తున్నారంతే తోచిందల్లా గీయండి ఇది మనసును అనవసర విషయాలవైపు వెళ్లకుండా ఆపుతుంది. మనసునూ ప్రశాంతంగా ఉంచడం మీరే గమనిస్తారు.



**ధ్యానం, సంగీతం..** వీటి గొప్పదనం ప్రయత్నిస్తేనే తెలుస్తుంది. తరచూ చేస్తోంటే మనసు తేలికవుతుంది. నచ్చిన సంగీతం వినొచ్చు. శాస్త్రీయమే కావాల్సిన పని లేదు. అయితే విషాద గీతా లను మాత్రం వినొద్దు. హుషారైన, మనసును తేలికపరిచే సాహిత్యాలను ఎంచుకోవచ్చు. కాలూ కదిపితే ఇంకా మంచిది.

**స్వీయ శ్రద్ధ...** అందంగా కనిపించడమూ ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. ఇక్కడ ఉద్దేశం మేకప్ వేసుకోమని కాదు. స్కిన్ కేర్, డ్రెసింగ్ మీద దృష్టి పెట్టండి చిన్న చిన్న వ్యాయామాలు చేయండి. నడక, చిన్నచిన్న స్ట్రెచెస్ సరిపోతాయి.

**గార్డెనింగ్.. మానసికమే కాదు..** శారీరక సమస్యలకూ ఇది మంచి పరిష్కారం. తేలిగ్గా పెంచగలిగే మొక్కల్ని తెచ్చిపెట్టుకోండి. వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోండి. తేడా మీకే తెలుస్తుంది.

# అనారోగ్యాలను నివారించే..



దానిమ్మ రసానికి ప్రధానమైన తొమ్మిది రకాల అనారోగ్యాలను నివారించే గుణం ఉంది. ప్రతిరోజూ ఒక గ్లాసు దానిమ్మరసం తాగినట్లయితే..

- ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీరాడికల్స్‌ను నియంత్రించి ఆరోగ్యాన్ని కాపాడడనికి సహకరిస్తాయి. క్యాన్సర్ వంటి రోగాలను నివారిస్తాయి.
- రక్తనాళాలు, గుండె గదులు పటిష్టమవు తాయి. గుండె సంబంధిత రోగుల మీద చేసిన పరిశోధనలో ఈ విషయం స్పష్టమైంది. కరోనరీ హార్ట్ డిసీజ్ పేషెంటు మూడు నెలలపాటు రోజుకు 250 మి.లీ. దానిమ్మ రసం ఇచ్చినప్పుడు వారిలో రక్తనాళాల పనితీరు, రక్తప్రసరణ 17 శాతం వృద్ధి చెందినట్లు ఇటలీలోని హెల్త్ యూనివర్సిటీ నిర్ధారించింది.
- కీళ్ల మధ్య ఉండే జిగురు వయసు పై బడేకొద్దీ తగ్గుతుంటుంది. దాంతో ఆస్టియె ఆర్థరైటిస్ వంటి వ్యాధులు వస్తుంటాయి. దానిమ్మ రసం తీసుకుంటే జిగురు తగ్గకుండా ఉంటుంది.
- ప్రొస్టేట్ క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. ఇందులో ఉండే శరీరానికి అవసరమైన రసాయనాలు క్యాన్సర్ నివారిణిగా పనిచేస్తాయి.❑

# దీంతో పళ్లకు మెరుపు



**ముత్యాల్లాంటి తెల్లని పలువరుస మీ అందానికి అదనపు ఆభరణం అవుతుంది. అయితే పచ్చటి దంతాలు ఆ అందాన్ని పోగొడతాయి. అలా కాకుండా ఉండాలంటే..**

**కారణాలివీ...**
- టీ, కాఫీ, శీతలపానీయాలు ఎక్కువగా తాగడం, అనారోగ్య కరమైన ఆహారపుటలవాట్లు.
- జన్యులోపాలు -యాంటీబయాటిక్స్, యాంటీ హిస్టమైన్స్, రక్తపోటు మందులు, మానసిక అనారోగ్యానికి వాడే మందులు
- తీపి ఎక్కువగా తినడం వంటివి దంతాల అందాన్ని తగ్గిస్తాయి.

గుర్తుంచుకోండి ....
- కూల్‌డ్రింక్స్‌ను స్ట్రాతోనే తాగాలి.

**జింక్‌ఫుడ్‌కు** బదులు తాజా పండ్లు, కూరగాయలను ఆహారంలో చేర్చుకోవాలి. పాలు, పెరుగు, మజ్జిగ, క్యారెట్, స్ట్రాబెర్రీ, కొత్తిమీర లాంటి వాటిని బాగా తీసుకోవాలి.

**వేప ..** వేప పుల్లలను టూత్ బ్రష్‌గా వాడండి. టూత్‌పేస్ట్‌లో కొన్ని చుక్కల వేప నూనె వేసుకుని తోమినా ప్రయోజనం ఉంటుంది.


**యాపిల్ సిడార్ వెనిగర్...** దీనికి సమాన పరిమాణంలో నీటిని కలిపి ఆ ద్రావణంతో కాసేపు పుక్కిలించాలి. ఇలా చేస్తే దంతాల పసుపుదనం పోతుంది.

**అరటిపండు తొక్కలు..** వీటితో దంతాలపై క్రమం తప్పకుండా మృదువుగా రుద్దితే పసుపు రంగు పోతుంది. చిగుళ్ల గట్టిపడతాయి.

- పదిహేను, ఇరవై తులసి ఆకులను మెత్తగా నూరి బొగ్గుతో కలిపి పళ్ల తోము కోవాలి. ఇలా క్రమం తప్పక చేస్తే తెల్లటి పలువరుస మీ సొంతమవు తుంది.
- చెంచా చొప్పున ఆలివ్ నూనె, నిమ్మరసాన్ని కలిపి అయిదు నిమిషాలు దంతాలను తోమాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేయాలి. రోజూ పడుకోబోయే ముందు ఇలా చేస్తే మార్పు కనిపిస్తుంది. ❑

# వారి అవసరాల్లో మనవంతు సాయంగా..

'తెల్లవారినప్పుడు యోసేపు వారి యొద్దకు వచ్చి వారిని చూడగా వారు చింతాక్రాంతులై యుండిరి. అతడు–ఎందుచేత నేడు మీ ముఖములు చిన్నబోయి యున్నవని తన యజమానుని యింట తనతో కావలియందున్న ఫరో ఉద్యోగస్థులనడిగెను'. (ఆది 40:6,7). ఈ వాక్యభాగాలు మనలో చాలామందికి తెలుసు. యోసేపు చెరసాలలో ఖైదీగా ఉన్నాడు. తాను ఉన్న పరిస్థితి ఎంతో నిరాశ, నిర్వేదంతో కూడిన సన్నివేశం. అయినా యోసేపు తన తోటి ఖైదీల మంచిచెడ్డలను విచారించే మనసు ఉన్నవాడు. తన కష్టాలను, అన్యాయంగా ఏ నేరం చేయకపోయినా చెరసాలలో వేయబడ్డాననే చింతా, బాధ ఒకవైపు ఉండిఉండవచ్చు. అయినా ఎదుటివారి బాధల్ని పంచుకోవా లనే గొప్ప మనసు యోసేపుకు ఉంది. ఈ మనసే అతడిని గొప్పవ్యక్తిగా చేసింది. 'మీ ముఖాలెందుకు చిన్నబోయాయి, మీకు ఏమైంది, మీరెందుచేత బాధగా ఉన్నారు?' అని వారిని అడిగాడు. తద్వారా ఈ ఇద్దరు (పానదాయకుడును, భక్ష్యకారుడును) తమకు వచ్చిన కలల గురించి చెప్పారు. యోసేపు ఆ కలల భావాన్ని వారికి వివరించి చెప్పాడు. పానదాయకుల అధిపతి తన ఉద్యోగాన్ని తిరిగి పొందాడు, భక్ష్యకారుల అధిపతిని ఉరితీశారు. తర్వాత రాజుకు కల వచ్చినప్పుడు యోసేపు గురించి పానదాయకుల అధిపతి రాజుకు వివరించి చెప్పాడు. తద్వారా ఒక్కరోజులోనే యోసేపు జీవితం మారిపోయింది. ఐగుప్తు దేశంలోనే రాజు తర్వాత రాజంతటి వ్యక్తిగా మారాడు. యోసేపును దేశంలో ఉన్నతమైన స్థానంలో ఉండేందుకు దేవుడు సహాయం చేశాడు. ఇదంతా యోసేపు ఆ ఇద్దరు అధికారులు బాధలో, విచారంగా ఉన్నప్పుడు వారివద్దకు వెళ్లి మీరెందుకు విచారంగా ఉన్నారని అడిగాడు. నేడు సంఘంలో, సమాజంలో మనచుట్టూ ఉండే విశ్వాసులు, క్రైస్తవులు కష్టాల్లో, బాధల్లో ఉన్నప్పుడు వారిగురించి మనకెంతమాత్రం పట్టింపులేనివారంగా ఉంటున్నాం. ఎంతసేపు నేను, నా కుటుంబం, నా బిడ్డలు ఇదే ప్రవాహంలో కొట్టుకునిపోతున్నామే తప్ప బాధల్లో ఉన్నవారి చెంతకు వెళ్లి, వారి అవసరాలు, ఇబ్బందులు ఏమిటో తెలుసుకునే ప్రయత్నం చాలా కొద్దిమందే చేస్తున్నారు. మనం ఇతరుల సమస్యల్ని ఎప్పుడైతే పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామో, దేవుడు మన సమస్యల్ని పరిష్కరిస్తాడు. అబ్రాహాము ఎప్పుడైతే తనకు సంతానం లేకపోయినా అబీమెలెకు సంతానం కావాలని ప్రార్థించినప్పుడు దేవుడు అబ్రాహాముకు ఇస్సాకు అనే కుమారుడిని ఇచ్చాడు. అవును మనం ఇతరుల సమస్యలు, ఇబ్బందుల్లో మనవంతుగా మాటసాయం, ఇతర అవసరాల్ని తీరిస్తే, దేవుడు కూడా మన సమస్యల్ని ఇట్టే పరిష్కరిస్తాడు. వారి గురించి తప్పనిసరిగా ప్రార్థన చేయాలి, అదేసమయంలో వారి అవసరాల్ని కూడా తీర్చాలి.



అంతర్వాణి

-పి.వాణిపుష్ప

# వంటగ్యాస్‌తో జాగ్రత్తలు




- గ్యాస్ స్టవ్ వద్ద కిరోసిన్, కట్టెలపొయ్యి కిరోసిన్ స్టౌ పెట్రోలు వగైరా ఇంధనాలు పెట్టకూడదు.
- స్టౌవ్ రెండున్నర అడుగుల ఎత్తయిన బల్లపైకాని, రాతితో కట్టిన అరుగుపైగాని పెట్టాలి. స్టౌవ్ పెట్టుకొనే స్టాండుతో సహా ఉపయోగించడం మంచిది. సిలిండర్‌ని స్టౌ వున్న బల్లకింద కాకుండా పక్కగా రెండు అడుగుల దూరంలో ఉంచడం మంచిది. అగ్గిపుల్ల కాల్చి పారేసేటప్పుడు మంట ఏర్పడే ప్రమాదం ఉంది కాబట్టి సిలిండర్ని ఎప్పుడూ నిలబెట్టి ఉంచాలి పడుకోబెట్టడం పక్కకు వొరిగించటం చేయరాదు.
- చాలామంది రెగ్యురేటర్ స్విచ్ వదిలి స్టౌవ్‌నే, కట్టేస్తారు ఇది తప్పు ఎంచేతనంటే కట్టివేసినంత మాత్రాన గ్యాస్ ఆగదు రెగ్యులేటర్ కూడా కట్టివేయాలి. కొంతమంది స్టౌను అలాగే విడిచి రెగ్యులేటర్ నాబ్ మాత్రం కట్టేస్తారు. ఈ పద్ధతి ప్రమాదకరం.
- ఒకవేళ రబ్బరు ట్యూబ్ ఎలుకలు కొరికినా, మెత్తబడినా, లీక్ అయినా మనకు తెలియ కుండా గ్యాసు బయటకు వచ్చినప్పుడు అగ్గిపుల్ల గీస్తే గదిలోనున్న గ్యాస్ అంటుకొని మండే ప్రమాదం ఉన్నది.
- సిలిండర్ని ఎప్పుడూ మీరే ఊడదీయకూడదు. ఊడదీసినా దొర్లించకూడదు. ఏదైనా లోపం ఉన్నట్లు అనిపిస్తే డీలర్‌కి తెలియ చేయాలి. వారు మెకానిక్‌ను పంపుతారు.
- ప్రతి మహిళ తప్పకుండా వంటగది దగ్గర ఒక బకెట్‌గాని, ఒక కెజీ నిప్పునార్పే యంత్రంగాని ఉంచుకోవాలి.
- స్టౌవ్ వెలిగించేటప్పుడు అగ్గిపుల్లకన్నా లైటర్ వాడకం శ్రేయస్సు. వంటగదిలోకి వెళ్లగానే గ్యాసు వాసన వచ్చినట్లయితే ఎక్కడ లీక్ అవుతున్నదో చూద్దాం అని అగ్గిపుల్ల, లైటర్ వెలిగించకూడదు. లైట్ వేయకూడదు. అలా చేస్తే గ్యాస్ మండే ప్రమాదం ఉంది అందువల్ల వెంటనే డీలరుకు కబురు చేయడం మంచిది. ❑

# స్వీట్ కార్న్ కేక్

**కావల్సినవి :** స్వీట్‌కార్న్ గింజలు– రెండున్నర కప్పులు, చిక్కటిపాలు– కప్పు కొబ్బరిపాలు–కప్పు, మొక్కజొన్న రవ్వ– రెండు కప్పులు, పంచదార–కప్పున్నర, నూనె–ముప్పావుకప్పు, గుడ్లు–నాలుగు, కొబ్బరికోరు– కప్పు, ఉప్పు– తగినంత, బేకింగ్‌సోడా– అరచెంచా

**తయారీ :** ముందుగా అవెన్‌ని 350 డిగ్రీల ఫారిన్‌హీట్ దగ్గరవేడిచేసి ఉంచుకోవాలి. బేక్ చేయాలనుకుంటున్న పాన్‌కి బటర్ రాసి సిద్ధం చేసి పెట్టుకోవలి. మిక్సీ జార్‌లో మొక్కజొన్న గింజలు, పాలు వేసి మెత్తగా పేస్ట్‌లా అయ్యేలా మిక్సీ పట్టాలి. ఇందులోనే కొబ్బరిపాలు, మొక్కజొన్న రవ్వ, పంచదార, నూనె, గుడ్లు, ఉప్పు వేసి అన్నీ దానితో ఒకటి కలిసేటట్టుగా బాగా కలుపుకోవాలి. చివరిగా బేకింగ్ సోడా వేసి కలిపి ఈ మిశ్ర మాన్ని బేకింగ్‌పాన్‌లో వేసి 50 నిమిషాలపాటు బేక్ చేసుకోవాలి. చివరిగా టూత్‌పిక్‌ఓ గుచ్చి చూస్తే పిండి టూత్‌పిక్‌కి అంటు కోకుండా ఉండాలి. అవెన్ నుంచి తీసి.. అంచుల నుంచి కేక్‌ని తవేరుచేసి చల్లార్చుకోవాలి. ❑



# సిరీస్‌ను నిర్ణయించే రెండో వన్డే నేడే



## రాంచిలో దక్షిణాఫ్రికా వర్సెస్ భారత్

**రాంచి:** రెండురోజుల విరామం తర్వాత యంగ్ ఇండియా మరోమ్యాచ్ అంటే రెండో వన్డేకు సిద్ధం అవుతోంది. వన్డేసిరీస్‌లో తప్పక గెలవాల్సి న పరిస్థితుల్లో టీమిండియా ఉంది. రాంచీ వేదికగా జరిగే రెండో వన్డేలోభారత్ తప్పకుండా గెలిచేపరిస్థితిలో ఉంది. ఓడిపోతే మాత్రం సిరీస్ ఇక్కడితోనే చేజారిపోతుంది. దాంతో తొలి వన్డేలో చేసిన పొరపాట్లను ఇక్కడచేయకుండా రెండో వన్డేలో విజయం సాధించి సిరీస్‌ను సమంచేయాలనే పట్టుదలగా శిఖర్‌ధావన్ కెప్టెన్సీలో టీమ్ ఉంది. అదేసమయంలో తొలి వన్డేలో నెగ్గిన సౌతాఫ్రికా ఈ మ్యాచ్‌లోనూ నెగ్గి సిరీస్‌ను సొంతంచేసుకోవాలనే పట్టుదలతో ఉంది. కెప్టెన్ బవుమా ఫామ్ కంగారుపెడుతున్నా మిల్లర్‌సూపర్‌ఫామ్‌తోపాటు క్లాసెన్ క్లాసీటచ్ డీకాక్ నిలకడ జట్టుకు ప్రధాన బలంగా ఉన్నాయి. ఇక బౌలింగ్‌కూడా భారత్‌కంటే మెరుగ్గా కనిపిస్తుంది.

ఈ క్రమంలో రెండో వన్డేలో హోరాహోరీపోరు తప్పకపోవచ్చు. తొలి వన్డేలో భారత్ ఓటమికి ముఖ్యకారణం టాపార్డర్. ఓపెనర్లు శిఖర్‌ధావన్, శుభమన్‌గిల్‌లతోపాటు రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్‌లు విఫలం అయ్యారు. రుతురాజ్, ఇషాన్ కిషన్‌లు టెస్టుతరహా బ్యాటింగ్‌తో భారత్‌కు ఇబ్బం దులు తెచ్చిపెట్టారు. ఈక్రమంలో వీరిద్దరికి రెండో వన్డేలో తుదిజట్టులో చోటు ఉండేదికూడా కష్టమే. ముఖ్యంగా అరంగేట్రం మ్యాచ్‌ల్లో విఫలం అయిన రుతురాజ్ రవిబిష్ణోయ్‌లను పక్కకు తప్పించి వారిస్థానాల్లో వేరేవారికి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉంది. అదేజరిగితే రజత్‌పటీదార్, రాహుల్ త్రిపాఠిల్లో ఒకరు అరంగేట్రం చేస్తారు. వెన్ను గాయంతో దీపక్‌చాహర్ రెండు వన్డేలకు దూరం అయ్యాడు. ఆతడిస్థానంలో వాషింగ్టన్‌సుందర్‌జట్టులోకి వస్తున్నాడు. తొలివన్డేలో భారత్‌తరపున సంజుశాంసన్, శ్రేయస్ అయ్యర్, శార్దూల్ ఠాకూర్‌లు అద్భుతంగాఆడారు. వీరు రెండో వన్డేలోకూడా తనఫామ్ కొనసాగించేపట్టుదలతో ఉన్నారు. ఇక తుదిజట్టుపరంగా రెండోవన్డేకు శిఖర్ ధావన్, శుభ్‌మన్‌గిల్, రుతురాజ్‌గైక్వాడ్/ రాహుల్‌త్రిపాఠి/ రజత్‌పటీదార్, ఇషాన్‌కిషన్, శ్రేయస్ అయ్యర్, సంజూశాంసన్; శార్దూల్‌ఠాకూర్, రవిబిష్ణోయ్/వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, సిరాజ్ ఆవేశ్‌ఖాన్‌లు ఉంటారు.




## బంగ్లాపై భారత్ విక్టరీ

### 59 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ ఓటమి

### పాయింట్ల పట్టికలో టీమిండియా అగ్రస్థానం

**సిల్‌హైటి:** బంగ్లాదేశ్‌లోజరుగుతున్న మహిళల ఆసియాకప్‌లో భారత మహిళలజట్టు గాడిలోపడింది. వరుసగా మూడు విజయాల తర్వాత పాక్‌చేతిలో ఓడిన టీమిండియా కీలకపోరులో బంగ్లాదేశ్‌పై విక్టరీనమోదుచేసింది. సెమీస్ అవకాశాలు మరింత మెరుగుపరుచుకుంది.పాక్ మ్యాచ్‌లో విఫలం అయిన టాపార్డర్ ఈసారి చెలరేగింది. ఓపెనర్లు షెఫాలీవర్మ 55 అర్ధశతకం సాధించగా కెప్టెన్ స్మృతి మంధాన 47 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడారు. హర్మన్‌ప్రీత్‌స్థానంలో స్మృతి నాయకత్వ బాధ్యతలుచేపట్టింది. ఓపెనర్లు తొలి వికెట్‌కు 96 పరుగులుజోడించారు. తర్వాత రోడ్రిగ్స్ 35పరుగులుతోరాణించింది. రిచాఘోష్‌నాలుగు, కిరణ్ నవ్‌గిరే పరుగులులేకుండానే క్రీజును వీడారు. దీప్తిశర్మ పదిపరుగులుచేసింది. బంగ్లా బౌలర్లలో రుమానా అహ్మద్‌మూడు, సల్మాఖాతున్ ఒకవికెట్ తీసారు. అయితే టోర్నీలో ప్రస్తుతం భారత్ ఎనిమిది పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. గ్రూప్‌స్టేజిలో టీమిండియా నాలుగో విజయం నమోదుచేసింది. బంగ్లాదేశ్‌పై 59 పరుగులతేడాతో ఘనవిజయం సాధించి పాయింట్లపట్టికలో మొదటిస్థానం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 159 పరుగులుచేసింది. లక్ష్యఛేదనలో భారత బౌలర్ల దెబ్బకు బంగ్లాదేశ్ 20 ఓవర్లలో ఆరువికెట్లను నష్టపోయి 100 పరుగులు మాత్రమేచేసింది. నిగర్‌సుల్తానా 36, ఫర్గానా హక్ 30, ముర్షిదా ఖాతున్ 21 పరుగులతో పర్వాలేదనిపించారు. టీమిండియా బౌలర్లు కట్టుదిట్టంగా బంతులను సంధించడంతో బంగ్లా ఏదశలోనూ విజయం వైపు రాలేదు. షెఫాలీవర్మ రెండు,దీప్తిశర్మ రెండు, రేణుకాసింగ్, స్నేహరాణాలు చెరొక వికెట్‌తీసారు. లీగ్‌దశలో భారతక్ష్ తన చివరిమ్యాచ్‌ను ఈనెల 10న థాయిలాండ్‌తో ఆడుతుంది.

## బిసిసిఐ అధ్యక్షపదవికి రోజర్ బిన్నీ!



రోజర్‌బిన్నీ



రాజీవ్‌శుక్లా



జైషా

**న్యూఢిల్లీ:** బిసిసిఐ అధ్యక్షపదవిలోనికి భారత మాజీ ఆల్‌రౌండర్ రోజర్‌బిన్నీ వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మాజీ క్రికెటర్ గంగూలీ తర్వాత బిసిసిఐ అధ్యక్షుడు కాబోతున్నాడు. ఆతని ఎంపిక కూడా లాంఛనమేనని తెలుస్తోంది. కర్ణాటక రాష్ట్ర క్రికెట్‌సంఘం అధ్యక్షుడిగా ఉన్న బిన్నీ ఇటీవలే బిసిసిఐ ఎజిఎంలో కెఎస్‌సిఎ ప్రతినిధిగా వచ్చాడు. దీనితో ఆయన బిసిసిఐ చీఫ్‌కి పోటీచేసే అర్హత కూడా పొందాడు. ఇకపోతే భారత్ తరపున రోజర్‌బిన్నీ 27 టెస్టులు, 72 వన్డేలు ఆడాడు. 1983 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో రోజర్‌బిన్నీ కీలకప్లేయర్‌గా ఉన్నాడు. ఆయన కుమారుడు స్టువర్ట్‌బిన్నీ కూడా భారత్ తరపున ఆడాడు. ఇక బిసిసిఐ చీఫ్‌కోసం రాజీవ్ శుక్లా పేరుకూడా వినిపిస్తోంది. ఒకరు బిసిసిఐ ఛీఫ్ అయితే మరొకరు ఐపిఎల్ ఛైర్మన్‌గా ఎంపికవుతారని సమాచారం. ప్రస్తుతం బిసిసిఐ కార్యదర్శిగా ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కుమారుడు జైషా కోశాధికారి అరుణ్‌ధుమాల్ తమపదవులను కొనసాగించే అవకాశం ఉంది. ఇటీవలే ఆఫీసు బేరర్ల పదవీకాలానికిమధ్య తప్పనిసరి కూలింగ్ ఆఫ్ పీరియడ్‌లో సవరణలను సుప్రీంకోర్టు అనుమతించడంతో జైషాపోస్టుకు ఎలాంటి సమస్యలేకుండాపోయింది. జైషా తన పదవిని మరోమూడేళ్లు పొడిగించుకునే వీలుంది. ఈనెల 18న ముంబయిలో బిసిసిఐ ఎన్నికలు జరగనున్నాయి. క్రికెట్‌సంఘం ఈనెల 15న వివిధపోస్టులకు అభ్యర్థుల జాబితాలను విడుదలచేస్తుంది. బిసిసిఐ ఉన్నతాధికారులు గంగూలీ, ధుమాల్, జైషా, రాజీవ్‌శుక్లా, ఎన్‌శ్రీనివాసన్ సమావేశమయి ఎన్నికల పరంగా చర్చలుజరిపారు. ఇక ప్రస్తుత అధ్యక్షుడు గంగూలీ ఐసిసి ఛైర్మన్ పదవికి వెళతారని అంచనా.

## కోహ్లీ, రోహిత్ రికార్డులు

# సమంచేసిన పాక్ కెప్టెన్



**కరాచి:** క్రికెట్‌లో తిరుగులేని ఫామ్‌తో ఉన్న పాక్ కెప్టెన్ బాబర్ అజామ్ మరో మైలు రాయిని అందుకున్నాడు. న్యూజిలాండ్‌పై రెండో టి20లో అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్న ఈ బ్యాట్స్‌మాన్ ఏకకాలంలో భారత స్టార్ బ్యాట్స్‌మన్లు కోహ్లీ, రోహిత్ శర్మ రికార్డులను సమంచేసాడు. న్యూజిలాండ్ వేదికగాజరుగుతున్న న్యూజిలాండ్, పాకిస్థాన్ బంగ్లాదేశ్‌ట్రైసిరీస్‌లో తన జట్టుకు వరుసగా రెండో విజయం అందించాడు. ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో బాబర్ ఆజమ్ ప్రధాన ఆకర్షణగా నిలిచాడు. 148 పరుగుల లక్ష్యంతోబరిలోకి దిగిన పాకిస్థాన్ 10 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యం పూర్తిచేసింది. బాబర్ అజమ్ 53 బంతుల్లో 79 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. క్రిస్ట్‌చర్చ్ వేదికగాజరిగిన ఈమ్యాచ్‌లో బాబర్ ఆజమ్ 28వ అర్ధసెంచరీ పూర్తిచేసుకున్నాడు. ఈ క్రమంలో టి20ల్లో వేగంగా ఈ ఘనత సాధించిన ఆటగాడిగా కోహ్లీపేరుతో ఉన్న రికార్డును సమంచేసాడు. ఈ ఇరువురు ఆటగాళ్లు విరాట్, బాబర్ 84 ఇన్నింగ్స్‌లో ఈ ఫీట్‌సాధించారు. ఇదేమ్యాచ్‌లో బాబర్ మరో రికార్డుసాధించాడు. రోహిత్‌శర్మ రికార్డునుసమంచేసాడు. టి20ల్లో ఛేదనలో 12 అర్ధసెంచరీల ఆటగాడిగా రోహిత్‌తో కలిసి సమంగా రికార్డుసాధించాడు. ఛేదనలో అత్యధిక అర్ధసెంచరీలుచేసిన ఆటగాడిగా కోహ్లీ 19 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నాడు. తర్వాతస్థానంలో ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్‌వార్నర్ ఉన్నాడు. ఇంగ్లండ్‌తో ఇటీవల జరిగిన టి20 సిరీస్‌లోనూ బాబర్ ఆజమ్‌మం చి ఫామ్‌చూపించాడు. తాజా మ్యాచ్‌లో ఆతడి ప్రదర్శనచూస్తే మరిన్ని రికార్డులుబ్రేక్‌చేసే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు.

## సిఎస్కే కెప్టెన్ చెన్నైలో ప్రత్యక్షం!



**చెన్నై:** భారత మాజీ కెప్టెన్ మహీంద్ర సింగ్ ధోనీ హఠాత్తుగా చెన్నైలో కనిపించాడు. 2020లో అంతర్జాతీయ క్రికెట్‌కి గుడ్‌బై చెప్పిన ధోనీ తర్వాత కేవలం ఐపిఎల్‌లో మాత్రమే ఆడుతున్నాడు. గత ఏడాది సీజన్ ఆరంభంలో చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్సీ బాధ్యతలనుంచి తప్పుకున్న ధోనీ టీమ్‌పేలవ ప్రదర్శనకారణంగా మళ్లీమధ్యలో కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకున్నాడు. కానీ అప్పటికి జరగాల్సి న నష్టం జరిగిపోగా చెన్నైటీమ్ కనీసం ప్లేఆఫ్స్‌కి కూడా చేరుకోలేకపోయింది. ఐపిఎల్ 2023 సీజన్‌మ్యాచ్‌లు భారత్‌లోనే జరుగుతాయని బిసిసిఐ చీఫ్ గంగూలీ వెల్లడించాడు. టోర్నీలోని ప్రతి జట్టు సొంతగడ్డపై సగం మ్యాచ్‌లు ఆడుతుందని దాదా అన్నాడు. దాంతో 2019 తర్వాత మళ్లీచెన్నైలోని చేపాక్ స్టేడియంలో సీఎస్కే టీమ్ వచ్చే ఏడాదిమ్యాచ్‌లు ఆడుతుంది. ఐపిఎల్ 20202, 2021 సీజన్లను యుఎఇ వేదికగా నిర్వహిస్తే 2022 సీజన్‌ని కేవలం నాలుగు వేదికల్లో నిర్వహించారు. ఇక ఐపిఎల్ 2023 సీజన్‌వచ్చే ఏడాది మార్చిలోప్రారంభం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈసీజన్‌కి సంబంధించిన ఆటగాళ్ల మినివేలం మాత్రం ఈ ఏడాది చివరిలో జనవరిలో జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

వాణిజ్యం

## తగ్గనున్న సబ్బులు, డిటర్జెంట్ల ధరలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** ప్రముఖ ఎఫ్‌ఎంసిజి కంపెనీ హిందుస్థాన్ యూని లీవర్ సబ్బులు, డిటర్జెంట్ ధరలు తగ్గించింది. ప్రొడక్ట్ బట్టి 2 నుంచి 19శాతం మేర ధరలు తగ్గించినట్లు తెలిసింది. ముడిసరకు ధరలు పెరుగుదల నేపథ్యంలో హిందుస్థాన్ యూని లీవర్ సహా ఇతర కంపెనీలు గత కొన్ని నెలలుగా విడతల వారీగా ధరల ను పెంచిన సంగతి విదితమే. ముడిసరకు ధరలు కాస్త అదుపులోకి రావడంతో తగ్గింపు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సవరించిన ధరలు కలిగిన స్టాక్ నెలాఖరుకు మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉంది. హిందుస్థాన్ యూని లీవర్ విక్రయించే సర్ప ఎక్సెల్ లిక్విడ్ 500 ఎంఎల్ ధర ప్రస్తుతం రూ.115 ఉండగా, రూ.112కి తగ్గనుంది. రిన్ డిటర్జెంట్ కేజీ పౌడర్ ధర రూ. 103 నుంచి రూ.99కి తగ్గనుంది. లైఫ్‌బాయ్ 125 గ్రాముల 4 సోప్‌లు ఉండే ప్యాక్ ధర రూ.140 నుంచి రూ.132కి తగ్గనుంది. 50గ్రాముల డవ్ సబ్బు ధర రూ.27నుంచి రూ.22కి చేరనుంది. తగ్గించిన ధరల సమాచారం ఆ కంపెనీ ఇప్పటికే డిస్ట్రిబ్యూటర్లకు చేరవేసింది. తగ్గించిన ధరలు కలిగిన ఉత్పత్తులు 15 రోజుల తర్వాతే మార్కెట్లోకి వస్తాయని ఒకరు తెలిపారు. సబ్బులు తయారు చేసే మరో కంపెనీ గోద్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ తొలుత ఈ ధరలు తగ్గింపు నిర్ణయం తీసుకుంది. గత నెలలో ఆ కంపెనీ కొన్నింటికి ధరలు తగ్గించగా, మరికొన్ని ఉత్పత్తుల పరిమాణం పెంచింది. రూ.10కు లభించే నం.1 బస్సు బరువును 41 గ్రాముల నుంచి 50 గ్రాములకు పెంచింది.

## 5జికి మారాలంటూ వస్తున్న లింకులపై జాగ్రత్త

**ముంబై, అక్టోబరు 8:** భారత్‌లోని పలు నగరాల్లో 5జి సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ 5జి సేవలను అక్టోబర్ 1న నరేంద్ర మోడీ ప్రారంభించారు. ప్రస్తుతం ఢిల్లీ, ముంబై, హైదరాబాద్ సహా 13 మెట్రో నగరాల్లో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అయితే దీన్ని అనువుగా మార్చుకోవాలని సైబర్ నేరగాళ్లు భావిస్తున్నారు. 4జి నుంచి 5జికి మారాలని మెసేజ్‌ల ద్వారా లింకులు పంపుతున్నారు. ఇది నిజమే అనుకుని చాలా మంది లింక్‌లు క్లిక్‌చేస్తే అంతే సంగతని సైబర్ క్రైమ్ పోలీసులు చెబుతున్నారు. దేశంలో ప్రధానంగా ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, జియో, బిఎస్‌ఎన్‌ఎల్ టెలికం సంస్థలు ఉన్నాయి. విడియోలో ప్రస్తుతం ఎయిర్‌టెల్, జియో మాత్రమే పలు నగరాల్లో 5జి సేవలు అందిస్తోన్నాయి. ఎయిర్‌టెల్, జియో సిమ్ వినియోగదారులను లక్ష్యంగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు ఎపికే ఫైల్స్ ను లింకుల ద్వారా గంపగుత్తగా పంపిస్తున్నారని సైబర్ నిపుణులు చెబుతున్నారు. అవి మాల్‌వేర్ ఫైల్స్ కావడంతో రహస్యంగా సెల్‌ఫోన్‌లోకి చొరబడతాయని హెచ్చరిస్తున్నారు. ఒక్కసారి చొరబడితే వినియోగదారుడి ఫోన్‌లోని సమాచారం మొత్తం




సైబర్ నేరగాళ్లకు చిక్కుతుందని చెప్పారు. అందులో వ్యక్తిగత చిత్రాలు, ఇతర రహస్యాలున్న పక్షంలో వాటిని ఉపయోగించుకుని వాళ్లు బెదిరింపు లకు దిగే అవకాశం ఉందని హెచ్చరించారు. గతంలో 3జి నుంచి 4జికి మారినప్పుడు సిమ్ మార్చాల్సి వచ్చేదని, ఇప్పుడా అవ సరం లేదని నిపు ణులు చెబు తున్నారు. 4జి సిమ్‌పైనే 5జి సేవలు పొందే సాంకేతికతను టెలికం కంపెనీలు అందుబాటులోకి తెచ్చాయని వివరించారు. సూచనలకు అను గుణంగా సెల్‌ఫోన్ సెట్టింగుల్లో మార్పులు చేసుకుంటే 5జి సేవలు అందు బాటులోకి వస్తాయని తెలిపారు.

### వెన్‌కాబ్ ధరలు


Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 129 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 151 |
| విత్ స్కిన్ | (with skin) | 291 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 249 |

## కెనరా బ్యాంకులో కొత్త ఎఫ్‌డి స్కీమ్




**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** ప్రభుత్వ రంగ కెనరా బ్యాంకు డిపాజిట్లను పెంచేందుకు తాజాగా ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాన్ని ప్రకటించింది. 666 రోజుల కాలవ్యవధి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డి) పథకంపై అత్యధికంగా సాధారణ ఖాతాదారులకు 7శాతం వరకు, సీనియర్ సిటిజన్లకు 7.50శాతం వడ్డీ ఇవ్వనున్నట్లు బ్యాంకు తెలి పింది. రూ. 2కోట్ల కంటే తక్కువ మొత్తం ఎఫ్‌డిలకు ఈ ప్రత్యేక ఎఫ్‌డి పథకం వర్తిస్తుందని పేర్కొంది. అలాగే సాధారణ ఎఫ్‌డిల్లో 7రోజుల నుంచి 10 యేళ్ల మధ్య ఎంపిక చేసిన వివిధ కాలవ్యవధు లపై వడ్డీరేట్లను 135 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. ఈ ఎఫ్‌డిలపై వడ్డీ 2.90 శాతం నుంచి 5.75 శాతం మధ్య ఉంది. సీనియర్ సిటిజన్లకు అదనంగా 50 బేసిస్ పాయిట్ల వడ్డీ లభిస్తుంది. అదేవిధంగా గృహ రుణాలతో పాటు వివిధ లోన్‌లపై కెనరా బ్యాంకు వడ్డీరేట్లను సవరించింది. ఇందులో బ్యాంకు రెపో లింక్డ్ లెండింగ్ రేటు, మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటులను పెంచింది. బ్యాంకు వివరాల ప్రకారం, ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్ 50 బేసిస్ పాయింట్లు పెరిగి 8.80శాతానికి చేరుకుంది. ఎంసిఎల్‌ఆర్ విషయానికి వస్తే, అన్ని కాలవ్యవధులపై 15 బేసిస్ పాయింట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా ఓవర్‌నైట్, నెల రోజుల కాలపరిమితిపై ఎంసిఎల్‌ఆర్ రేటు 7.05శాతానికి, మూడు నెలల ఎంసిఎల్‌ఆర్ 7.40శాతానికి, ఆరు నెలల ఎంసిఎల్‌ఆర్ 7.80శాతానికి, యేడాది కాలవ్యవధి ఎంసిఎల్‌ఆర్ 7.90 శాతానికి పెంచింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.